ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM


30-11-2022 బుధవారం సంపుటి : 28 సంచిక : 300, పేజీలు : 12 వెల : 6.50

ఉజ్జయిని బయలు దేరిన రాహుల్ జోడోయాత్ర

కులాల కుమ్ములాటలో ఆప్ సిఎం అభ్యర్థి గాద్వి ఎదురీత

9లో

## కరోనా వాక్సిన్‌తో మరణిస్తే మా బాధ్యత కాదు




'సుప్రీం'లో కేంద్రం అఫిడవిట్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** కరోనా రక్షణ టీకా తీసుకున్న తర్వాత ఏవైనా తీవ్ర దుష్ప్రభావాలు ఎదురైతే అందుకు తమ బాధ్యత ఉండబోదని సుప్రీం కోర్టుకు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కరోనా టీకా తీసుకున్న వ్యక్తి ≫2

## రేపటి నుంచి రిటైల్ డిజిటల్ రూపాయి



పైలట్ ప్రాజెక్టుగా 4 బ్యాంకుల్లో షురూ

**ముంబయి:** దేశంలో డిజిటల్ రూపాయిని వాడుకలోకి తెచ్చేందుకు ఆర్‌బిఐ మరో అడుగు ముందుకు వేయనున్నది. డిసెంబర్ 1 నుంచి రిటైల్ డిజిటల్‌రూపాయిని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించనున్నట్లు ఆర్‌బిఐ ≫2

# 'పోలవరం' నిధులకు కేంద్రం ఓకే

### 15 రోజుల్లో నివేదికను ఇవ్వాలని కేంద్ర జలసంఘం ఆదేశం

### భూసేకరణ, నిర్వాసితుల పునరావాసం, పనులకు రూ.7,300కోట్లు విడుదల చేయాలి: సిఎం జగన్

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం ప్రాజెక్ట్ పనులను సత్వరమే పూర్తి చేయ దానికి కేంద్రం సానుకూలరీతిలో స్పందించిందని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ప్రాజెక్టు పనులను వేగంగా పూర్తి చేయడానికి వీలు అడ్‌హక్(ముందస్తు) నిధులు ఇవ్వడానికి కేంద్రం చర్యలు చేపట్టిందని తెలిపారు.పోలవరం ప్రాజెక్టు సంబంధించిన పనుల్లో ఎదరవుతున్న అంశాలను ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి సీఎం జగన్ వివిధ సందర్భాల్లో కలుసుకున్నప్పుడు,ఇటీవల విశాఖ పర్యటన సందర్భంలోను నేరుగా వివరించారు. సవరించిన అంచనాలకు అనుగుణంగా ప్రాజెక్టుకు నిధులు కేటాయింపు చేయాలని కోరారు.అడ్‌హక్ నిధులివ్వాలని కోరుతూ సీఎం జగన్ చేసిన ప్రతి పాదనలకు కేంద్రం నుంచి స్పందన లబించింది. తొలి,మలి దశ పనులను పూర్తి చేయడానికి ఏ మేరకు నిధులు అవసరమో గుర్తించి 15 రోజుల్లోగా నివేదికను ఇవ్వాలని కేంద్ర జలసంఘం(సీడబ్ల్యుసీ),పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ(పీపీఏ)లను ఉన్నత స్థాయి కమిటీ ఆదేశించింది.ఈ నివేదికను అను సరించి నిధులు విడుదల చేయాలని కేంద్రమంత్రి మండలికి కేంద్ర జలశక్తి, ఆర్థిక శాఖలు ప్రతిపాదనలు పంపనున్నాయి.ఇప్పటి వరకు ప్రభుత్వం ఖర్చు చేసిన నిధులను రీఎం బర్స్‌మెంట్ చేయడం, మార్చి వరకు భూసే కరణ,నిర్వాసితులు,పునరావాసం,పనులు చేయ దానికి రూ.7,300కోట్లు విడుదల చేయాలని గతంలో జలవనరుల శాఖ కేంద్రానికి ప్రతిపాదనలు పంపించింది.దీనిపై కేంద్ర జల్‌శక్తి శాఖ కార్యదర్శి పంకజ్‌కుమార్ అధ్యక్షతన ఏర్పాటైన ఉన్నతస్థాయి కమిటీ ఢిల్లీలో సమావేశమై కీలక నిర్ణయాలు తీసు కుంది.పోలవరాన్ని పూర్తి చేయాల్సిన బాధ్యత కేం ద్రంపై ఉందన్నారు.తక్షణం ప్రభుత్వానికి నిధులు విడుదల చేయాలనే ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిశీలించి, తొలి,మలి దశ పూర్తికి ఏ మేరకు నిధులు అవసరమో నివేదిక ఇవ్వాలని సీడబ్ల్యుసీ,పీపీఏలను ఆదేశించింది.ఈ అంశాన్ని అధికారులు సీఎం జగన్‌కు వివరించిన సందర్భంలో ఈ విషయంలో అన్ని కోణాల్లో సమగ్ర అధ్యయనం చేయాలని



ముఖ్యమంత్రి ఆదేశించారు.కేంద్రమంత్రి మండలి ఆమోదముద్ర వేస్తే అడ్‌హక్ పోలవరానికి నిధుల విడుదలకు మార్గం తెలికవుతుంది. రూ.10 వేల కోట్లును అడ్‌హక్‌గా విడుదల చేసి, నిధుల కొరత లేకుండా చేయాలన్నారు.డిజైన్లను త్వరితగతిన ఆమోదిస్తే పోలవరాన్ని సత్వరమే పూర్తి చేయవచ్చునని ప్రధాని నరేంద్రమోడీకి సీఎం వైఎస్ జగన్ విజ్ఞప్తి చేసారు.అడ్‌హక్ నిధుల విడుదలతో పాటు సీఎం జగన్ లేవనెత్తిన అంశాలపై చర్చించడానికి ప్రధాని మోడ ఆదేశాల మేరకు కేంద్రం కమిటీని ఏర్పాటు చేసింది.ఈ కమిటీలో రెండు సార్లు రాష్ట్ర కమిటీ సమావేశమైన విషయాన్ని అధికారులు సీఎం జగన్ దృష్టిలో పెట్టారు.,ఈ సమావేశాలలో అడ్‌హక్‌గా పోలవరానికి నిధులిచ్చేందుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాధనలను పంపాలని కేంద్ర జల్‌శక్తి కేంద్ర కమిటీ ఆదేశించింది.ప్రధాని నరేంద్రమోడీకి సీఎం జగన్ పోలవరం గురించి వివరించిన సందర్భంలో 2013 నాటి భూసేకరణ చట్టం వల్ల పోలవరం ప్రాజెక్టు ఖర్చు గణనీయంగా పెరిగింది. ఏప్రిల్ 1, 2014 అంచనాల మేరకే పోలవరం ప్రాజెక్టుకు నిధులు ఇస్తామని కేంద్ర ఆర్థికశాఖ 2016లో తెలియచేసింది. 2014 తర్వా త పెరిగిన ప్రాజెక్టు వ్యయాన్ని ఇక్కడ పరిగణలోకి తీసుకోలేదు. అంతేకాకుండా అప్పటి వరకు ఇరిగే షన్ కాంపొనెంట్ రూపంలో చేసిన ఖర్చులను మిన హాయించారు. దీని వల్ల పెరిగిన ప్రాజెక్టు అంచనాల భారం అంతా రాష్ట్ర ప్రభుత్వం మీదే పడుతోంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో సెక్షన్-90లో పేర్కొన్న స్ఫూర్తికి ఇది పూర్తిగా విరుద్ధం. ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమై ఏళ్లు గడుస్తున్న నేపథ్యంలో వ్యయం కూడా పెరుగుతుంది. ప్రాజెక్టు ఖర్చులో అధిక భాగం 2013 నాటి భూసేకరణ చట్టం అమలుకే వ్యయం చేయాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం ముంపు ప్రాంతాల నుంచి తరలించాల్సిన కుటుంబాలకు ప్యాకేజీలను కూడా విస్తరించాల్సి ఉంది. ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రభుత్వానికి తీవ్ర భారం. భూ సేకరణ, ఆర్ అండ్ ఆర్ రూపేణా సవరించిన అంచనాలకు కేంద్ర ప్రభుత్వ సంస్థలే ఆమోదం తెలిపిన నేపథ్యంలో ఆ మేరకు నిధులు ఇచ్చేందుకు తిరస్కరించడం ప్రాజెక్టుకు తీవ్ర విఘాతం కలిగిస్తుంది. అంతేకాకుండా పోలవరం ప్రాజెక్టులో కేవలం ఇరిగేషన్ భాగానికి మాత్రమే నిధులు ఇస్తామని కేంద్రం చెబుతోంది. ఏ నీటి ప్రాజెక్టులోనైనా రెండు రకాల భాగాలు ఉంటాయి. ఒకటి ఇరిగేషన్ కాగా, రెండోది విద్యుత్ ఉత్పత్తి. తాగునీరు అనేది ఇరిగేషన్‌లోనే ఒక అంతర్భాగం. దేశంలో ఏ జాతీయ ప్రాజెక్టు నిర్మాణంలోనైనా ఇప్పటి వరకు దీన్నే పాటిస్తున్నారు. ఈ విషయాల్లో మీరు జోక్యం చేసుకుని తగిన ఆదేశాలు ఇవ్వాలి. ప్రాజెక్టు పూర్తి ఆలస్యం అయితే ఖర్చు విపరీతంగా పెరిగిపోయే ప్రమాదం ఉంది. 2017-18 ధరల సూచీ ప్రకారం పోలవరం అంచనా వ్యయాన్ని రూ.55,657 కోట్లుగా నిర్ణయించాలి. అంతేకా కుండా పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబం ధించిన దాదాపుగా రూ.3000 కోట్ల పెండింగ్ బిల్లులను మంజూరు చేసేలా ఆర్థిక శాఖకు ఆదే శాలు ఇవ్వాలని కోరుతున్నాను.ఈ నేపథ్యంలో తొలి,మలి దశ పనులను పూర్తి చేయడానికి ఏ మేరకు నిధులు అవసరమో గుర్తించి 15 రోజుల్లోగా నివేదికను ఇవ్వాలని కేంద్ర జలసంఘం(సీడబ్ల్యుసీ),పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ(పీపీఏ)లను ఉన్నత స్థాయి కమిటీ ఆదేశించింది.ఈ నివేదికను అను సరించి నిధులు విడుదల చేయాలని కేంద్రమంత్రి మండలికి కేంద్ర జలశక్తి, ఆర్థిక శాఖలు ప్రతిపా దనలు పంపనున్నాయి. దీంతో ≫2




## ఇవ్వాళ్టికి రాజధాని అమరావతే

### ప్రభుత్వ సలహాదారు సజ్జల


### న్యాయపరమైన అంశాలకు అనుగుణంగా మూడు రాజధానుల బిల్లు తెస్తాం

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వానికి ఇప్పటికి అమరావతే రాజ ధానిగా కొనసాగుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.రాజధానిపై అమరావతిపై సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని ఆయన వ్యాఖ్యా నించారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజధానిపై అసెంబ్లీలో ప్రభు త్వం బిల్లులు ఉపసంహరించుకున్న నేప థ్యంలో ఏపీ హైకోర్టు తీర్పుపై ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించిందన్నారు.మూడు రాజధానులపై గతంలో తెస్తామని చెప్పిన బిల్లులను వెనక్కి తీసుకున్నట్లు చెప్పారు.లేని చట్టంపై గతంలో హైకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. శాసన రాజధాని ≫2



## ఎక్స్ అఫీషియో ప్రధాన కార్యదర్శిగా సమీర్‌శర్మ

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వ ఎక్స్ ఆఫీషియో ప్రధాన కార్య దర్శిగా సమీర్ శర్మ నియమితులయ్యారు. ఆయన బుధవారంతో సీఎస్‌గా నిర్వహిస్తున్న అధికార పదవి నుంచి పదవి విరమణ చేస్తు న్నారు.ఆయన సేవలను వినియోగించుకు నేందుకు ఏపీ ప్రభుత్వం ఆయన కోసం ఏపీ ప్రభుత్వం రాష్ట్ర ఎక్స్ ఆఫీషియో ప్రధాన కార్య దర్శి పదవిని ఏర్పాటుచేసింది.సమీర్‌శర్మ సీఎం కార్యాలయంలో కొత్తపోస్టు బాధ్యతలను నిర్వ హిస్తారు. ఇదే సందర్భంలో నేటితో పదవి విర మణ చేయనున్న ప్రణాళికా సంఘం ఎక్ అఫి షియో కార్యదర్శి విజయకుమార్‌కు మరో అవ కాశం కల్పించింది.ఆయనను స్టేట్‌డెవలప్ మెంట్ ప్లానింగ్‌సొసైటీ సీఇవోగా నియమించింది.



## దేశ ప్రజలందరూ హిందువులే!

### ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్

**దర్భంగ(బీహార్), నవంబరు 29:** భారత్‌లో నివసించే ప్రజలందరూ కూడా హిందువులేనని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్ వెల్లడిం చారు. దేవభూమిలో నెలకొన్న విభిన్న సం స్కృతులతో దేశంపరిఢ విల్లుతున్నదని అన్నా రు. సంస్కృతంలో పాడే ప్రవచనాలన్నీ కూడా భరతమాతనుప్రస్తుతిస్తూనే ఉంటాయని, హిందూ సంస్కృతిని ప్రతిబింబించేవిగా ఉం టుందని అందువల్లనే దేశం మొత్తం హిందూ సంస్కృతితో ఉన్నదేనని సర్‌సంఘ్ చాలక్ మోహన్‌భగవత్ అన్నారు. ≫2

## వివేకా హత్య కేసు తెలంగాణకు బదలీ

### 'సుప్రీం' ఆదేశం



**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణ తెలంగాణకు బదిలీ అయింది.ఈ కేసులో మంగళవారం సుప్రీం కోర్టు తీర్పు వెలువరించింది. కేసును హైదరాబాద్‌లోని సీబీఐ కోర్టుకు బదిలీ చేస్తున్నట్లు సర్వోన్నత న్యాయస్థానం వెల్లడించింది. ఈ విచారణపై హతుడైన వివేకానందరెడ్డి కుమార్తె,భార్య అసంతృప్తిగా ఉన్నందున ప్రాథమిక హక్కులను పరిగణనలోకి తీసుకుని కేసును కడప న్యాయస్థానం నుంచి హైదరాబాద్ బదిలీ చేస్తు న్నట్లు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంఆర్‌షా వెల్లడించారు.ఈ తీర్పు సందర్భంగా సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మరణించిన వ్యక్తిత కుమార్తె.భార్యత సుప్రీం కోర్టు వరకు రావడమంటే ఈ కేసులో ఎన్ని కుట్ర కోణాలు దాగి ఉన్నాయో అర్థమవుతాయని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. దీనిపై విచారణ జరిపిన సుప్రీం కోర్టు తీర్పులో పేర్కొంది.విచారణపై హతుడి భార్య,కుమార్తెలు అసంతృప్తిగా ఉన్నందున ప్రాథమిక హక్కులను పరిగణనలోకి తీసుకుని కేసును బదిలీ చేస్తున్నా మన్నారు.హత్య కేసులో సాక్ష్యాధారాలను ధ్వంసం చేసిన ఆధారాలున్నాయని కోర్టు వ్యాఖ్యానించింది. ఇలాంటి పరిస్థితి రావడం దురదృష్టకరమని వ్యాఖ్యానించింది.ఈ కేసులో దురాలోచనతో కూడిన కీలక కుట్ర ఉందని కోర్టు అభిప్రాయ పడింది. అదే సమయంలో కేసును తారుమారు చేయడంతోపాటు అన్ని రకాల సాక్ష్యాలను ధ్వంసం చేసారన్నది.ఈ పరిణాయాలన్నింటిలో ఉన్న కుట్ర కోణం బయటకు రావాలంటే తదుపరి విచారణ కొనసాగాలన్నారు. కడపలో స్థానికంగా ఉన్న పరిస్థి తుల్లో విచారణ జరగడం కంటే బయట రాష్ట్రంలో కొనసాగమే సముచితంగా భావిస్తున్నామని కోర్టు వ్యాఖ్యానించింది.అందుకే కేసును హైద రాబాద్‌కు బదిలీ చేస్తున్నాయని తీర్పులో ≫2



మంగళవారం హైదరాబాద్‌లో షర్మిలను అరెస్టు చేస్తున్న పోలీసులు



షర్మిల కారులో ఉండగానే టోయింగ్ వెహికిల్‌తో తరలిస్తున్న దృశ్యం

# షర్మిల అరెస్టు, బెయిల్

### ప్రగతిభవన్ ముట్టడి ఉద్రిక్తం

### మధ్యాహ్నం నుంచి హైదరాబాద్‌లో హైటెన్షన్

### షర్మిల కారులో ఉండగానే టోయింగ్ వెహికిల్‌తో పిఎస్‌కు తరలింపు

### పంజాగుట్ట పిఎస్‌లో షర్మిల సహా ఆరుగురిపై కేసు

### పాదయాత్రకు హైకోర్టు అనుమతి, తెలంగాణ సిఎం కెసిఆర్‌పై వ్యాఖ్యలు చేయొద్దని సూచన

### న్యాయం గెలిచింది: విజయమ్మ దీక్ష విరమణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్29:** నాంపల్లి కోర్టులో వైయస్సార్ టిపి అధ్యక్షురాలు వైయస్ షర్మిలకు ఊరట దక్కింది. మంగళవారం రాత్రి కోర్టు ఆమెకు బెయిల్ మంజూరు చేసింది. షర్మిలతో పాటు మరో ఐదుగురికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. సిఎం క్యాంప్ ఆఫీస్ ముందు న్యూసెన్స్ క్రియేట్ చేయడంతో పాటు డ్యూటీలో ఉన్న పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఎస్ఆర్ నగర్ పోలీసులు కేసులు పెట్టారు. షర్మిలతో పాటు వైఎస్ఆర్‌టీపీకి చెందిన మరో ఐదుగురిపై కేసులు నమోదు చేశారు. షర్మిలకు బెయిల్ మంజూరు కావడంతో విజయ మ్మ దీక్షను విరమించారు. న్యాయం గెలిచిందని చెప్పారు. దీంతో లోటస్‌పాండ్‌లో వైఎస్సార్టీపీ కార్యకర్తలు సం తోషంతో కేరింతలు, నినాదాలు చేశారు. షర్మిల అరెస్ట్‌తో ≫2

# 'లడ్డూ' తయారీ కష్టాలు తీరేనా!?





### పోటు కార్మికులు యాదాద్రివైపు చూపు?

### 300మంది తొలగింపుపై సర్వత్రా నిరసన

**తిరుమల,నవంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత భక్తులు అంతే ప్రియంగా, పవిత్రంగా స్వీకరించే లడ్డూతయారీకి కష్టాలు కలగనున్నాయా!?, ఇం దుకు యేళ్ళ తరబడి పోటులో పనిచేస్తున్న 300 మంది కాంట్రాక్టు కార్మికులను నిలిపివేయడమే కార ణమా!!అనే ప్రశ్నలు తిరమలకొండపై చర్చనీ యాం శంగా మారాయి. ఉన్నఫళంగా టిటిడిలో యేళ్ళ తరబడి అనుభవం ఉన్న పోటు కార్మికుల అవ సరాన్ని గుర్తించి, వారిని కొనసాగించాల్సిన విష యాన్ని పక్కనపెట్టేశారనే విమర్శలు లేకపో లేదు. ఈ నేపథ్యంలో తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయం తరువాత తెలంగాణలో యా దాద్రి ఆల యాన్ని ఆ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా తీసు కుని అభివృద్ధిచేసి నిర్వహిస్తుండటంతో రానున్న రోజుల్లో పోటు విస్తరణ జరిగి దేవాదాయశాఖ పరి ధిలో లడ్డూప్రసాదాలకు డిమాండ్ పెరుగుతుం దనేది చర్చ జరుగుతోంది. తొలగించిన పోటు కార్మికుల్లో సుమారు 30మంది వరకు యాదాద్రి ఆలయానికి వెళ్ళే ప్రయత్నాలు మొదలుపెట్టారనే సమాచారం వినిపిస్తోంది. ధార్మికసంస్థ టిటిడిలో ఏ విభాగంలో అయినా ఔట్‌సోర్సింగ్ విధానంలో ఏజె న్సీక్రింద తీసుకున్నా సమర్థవంతంగా సేవలం దిస్తారు కానీ లడ్డూ తయారీ పోటులో బయటి వ్య క్తులు, అనుభవం లేనివారిని తీసుకోవడం కుద రదు. ఇప్పుడు పనిచేస్తున్నా పోటు కార్మికులకు అనుభవం, ప్రాధాన్యత ఉంది. లడ్డూ తయారీలో నిపుణులుగా మారారు. ఈ సమ యంలో పోటు కార్మికులను తొలగించడం టిటిడి తప్పిదంగా భావి స్తున్నారు. లడ్డూకౌంటర్లలో లడ్డూల విక్రయాలకు అవాంతరం కలగడంతో తాజాగా సోమవారం సాయంత్రం, రాత్రి భక్తులు గంట సమయం నిరీక్షిం చడం, ఏకంగా కొందరు భక్తులు సహనం కోల్పో యి డిప్యూటేషన్‌పై వచ్చిన ఉద్యోగులపై మాటల పర్వం మొదలుపెట్టారు. దీంతో లడ్డూకౌంటర్ల వద్ద రగడ మొదలైంది. లడ్డూకౌంటర్లలో ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి చేదోడువాదోడుగా శ్రీవారి సేవకులు సహా యం ఉన్నా అనుభవం ఉండటంతో భక్తుల సంఖ్య పెరిగినానిమిషాల్లోభక్తులకులడ్డూలు అందించేవారు. ఇప్పుడు డిప్యూటేషన్ ఉద్యోగులు సకాలంలో భక్తు లకు లడ్డూలు అందించడంలో సమస్యలు ఎదు ర్కొంటున్నారు. అయితే ఇదే పరిస్థితి కొనసాగితే లడ్డూల డిమాండ్ కొరత ఏర్పడే అవకాశం లేకపో లేదనేది టిటిడి వర్గాల సమాచారం. ఓ వైపు వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమ ≫2



ఉపాధ్యాయుడు పరంధామయ్య

# గురువే కీచకుడు!

### బాలికలపై వేధింపులు, పైశాచికత్వం

### అడ్డుకున్న గ్రామస్థులు

### ఉపాధ్యాయుడిపై కేసు

**దొరవారిసత్రం, నవంబరు 29 ప్రభాతవార్త:** తల్లితండ్రి గురువు అంటారు పెద్దలు. అయితే గురువే కీచ కుడిగా మారి బాలికలను వేధింపు లకు గురిచేస్తున్నాడు. గురువు అంటే పిల్లల ఎదుగుదలకు పునాది. క్రమశిక్షణకు మారుపేరు. విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేయాల్సిన వారు. అలాంటి గురువు మద్యానికి బానిసగా మారి బాలికల భవిష్యత్‌ను నాశనం కావడానికి కారణమవుతున్నాడు. పాఠశాలలో ఉన్న మహిళా ఉపాధ్యాయులు, బాలికలు అతన్ని చూస్తేనే భయభ్రాంతులకు గురవుతున్నారు. వివరాలిలా ఉన్నాయి. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మం డలం ఆనేపూడి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు పసల పరంధామయ్య చేష్టలతో ఎంతోమంది ఇబ్బందులకు గురవుతు న్నారు. ఈ క్రమంలో పాఠశాలలో చదువుతున్న బాలికల పట్ల కిరాతకంగా వ్యవహరిస్తున్నాడు. దానికితోడు మద్యం మత్తులో ఉంటూ బాలికల బుగ్గలపై కొరకడం, పిల్లలను లాగడంతో పాటు పైశాచికంగా వ్యవహరిస్తున్నాడు. ఒకరిద్దరు కాదు..సుమారు పాఠశాల మొత్తం ఒక్కసారిగా తిరగబడటంతో ఆ కీచక ఉపాధ్యాయుడి నిజస్వ రూపం బయటపడింది. పిల్లల తల్లిదండ్రులు, స్థానికులు ఉపాధ్యాయుడిపై తిరగబడ్డారు. అతన్ని బంధించి స్థానిక పోలీసులకు, విద్యాశాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలాన్ని ఎంఇఓ దారా మస్తానయ్య పరిశీలించి అక్కడ పిల్లల పట్ల ఉపాధ్యాయుడు వ్యవహ రిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎం ఇఓను'ప్రభాతవార్త' వివరణకోరగా ఉపాధ్యా యు డు పరంధామయ్య పిల్లల పట్ల వ్యవ హరిస్తున్న తీరువాస్తవమని తెలిపారు. ≫2




న్యూఢిల్లీలో జరిగిన 59వ ఆసియా పసిఫిక్ బ్రాడ్‌కాస్టింగ్ యూనియన్ సమావేశంలో కేంద్రమంత్రి అనురాగ్‌సింగ్

# షర్మిల అరెస్టు, బెయిల్

≫ రోజంతా హైదరాబాద్‌లో హై టెన్షన్ క్రియేట్ అయ్యింది. సోమవారం వరంగల్ జిల్లా నర్సంపేట టోల్ టీఆర్ఎస్ దాడి ఘటన నేపథ్యంలో ఆమె ప్రగతిభవన్ ముట్టడికి యత్నించగా ఉద్రిక్తత చోటు చేసుకుంది. నర్సంపేట దాడిలో ధ్వంసమైన కారును సెల్ఫ్‌డ్రైవింగ్ చేస్తూ ప్రగతిభవన్ వెళ్తున్న షర్మిలను సోమాజిగూడ చౌరస్తాలో పోలీసులు అడ్డుకున్నారు. ఈక్రమంలో వాహనం దిగాలని పోలీసులు కోరినా ఆమె వినలేదు. డోర్‌లాక్ చేసుకుని కారులోనే ఉండిపోయారు. అయితే పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా ఆమె వినిపించుకోలేదు. దీంతో పోలీసులు షర్మిల డ్రైవింగ్ సీట్‌లో కూర్చుని ఉండగానే టోయింగ్ వెహికల్ సాయంతో కారును మధ్యాహ్నం 2 గంటలకు ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. షర్మిలను ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించడంతో అక్కడ కూడా హైటెన్షన్ ఏర్పడింది. స్టేషన్ దగ్గరకు వైఎస్సార్టీపీ కార్యకర్తలు,అభిమానులు తరలివచ్చారు. అక్కడికి చేరుకున్న తర్వాత కూడా కారు డోరు తీయడానికి షర్మిల నిరాకరించడంతో అద్దాలు ధ్వంసంచేసి కారు తలుపులు తీసి ఆమెను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోపలికి తరలించారు. ఇంతలో వైఎస్సార్టీపీ కార్యకర్తలు, షర్మిల అభిమానులు పోలీసులు తీరుకు నిరసనగా ఆందోళనకు దిగారు. ఆమెను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దీంతో వైఎస్సార్‌టీపీ కార్యకర్తలపై లాఠీఛార్జ్ చేశారు. దీంతో ఒక్కసారిగా అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. పోలీసులు కార్యకర్తల మధ్య వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న బిల్డింగ్‌పై ఇద్దరు యువకులు షర్మిలను విడిచిపెట్టాలంటూ, వదలకపోతే బిల్డింగ్‌పై నుండి కిందకు దూకేస్తామంటూ నినాదాలు చేశారు. దీంతో పోలీసులు నానా తంటాలు పడి వారిని కిందకు దించారు. ఇలా మధ్యాహ్నం 12.30 గంటల నుండి సాయంత్రం 7:30 వరకు ఎస్ఆర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిసరప్రాంతాల్లో ఉత్కంఠ వాతావరణం నెలకొంది. మరోవైపు రోడ్డుపై షర్మిల ట్రాఫిక్ అంతరాయం కలిగించారంటూ 3 సెక్షన్ల (ఐపిసి 353,333, 321) కింద ఆమెపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. షర్మిలతో పాటు మరో ఆరుగురిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

**షర్మిలను చూసేందుకు వచ్చిన అనిల్**

షర్మిల అరెస్ట్ విషయం తెలుసుకున్న ఆమె భర్త అనిల్ కుమార్ షర్మిలను చూడటానికి ఎస్ఆర్‌నగర్ పిఎస్‌కు వచ్చారు. పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్లి దాదాపుగా రెండు గంటలపైనే ఉండి వచ్చారు. ఆమెకు అమీర్‌పేట గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బంది మెడికల్ పరీక్షలు నిర్వహించారని ఆయన తెలిపారు. బంగారు తెలంగాణ కాదు అవినీతి తెలంగాణ అయ్యిందని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని మహిళపై ఇలాంటి చర్యలు తీసుకోవడం సరైన పద్ధతి కాదని షర్మిల భర్త అనిల్‌కుమార్ మండిపడ్డారు.

**విజయమ్మ హౌజ్ అరెస్ట్....ఇంటి వద్దే దీక్ష**

ప్రగతిభవన్ ముట్టడి ఉద్రిక్తంగా మారడటంతో వైఎస్ షర్మిలను పోలీసులు అరెస్ట్ చేయగా..ఎస్సార్‌నగర్ పిఎస్‌లో ఉన్న షర్మిలను చూడటానికి బయలుదేరిన విజయమ్మను లోటస్‌పాండ్ దగ్గర పోలీసులు అడ్డుకుని హౌస్ అరెస్ట్ చేశారు. ఈసందర్భంగా ఆమె అటు వంరగల్‌లో దాడి, హైదరాబాద్‌లో కారును క్రేన్‌తో ఈడ్చుకెళ్లడాన్ని తీవ్రంగా ఖండించారు. పోలీసులు దురహంకారంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

# 'పోలవరం' నిధులకు కేంద్రం ఓకే

≫ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి కేంద్రం స్పందించినట్లుయింది.దీని వలన పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లోను కదలిక ఏర్పడుతుంది. ఇప్పటి వరకు ప్రాజెక్టుకు సంబంధించి సాంకేతిక కారణాలతో ఆగిన పనులను వేగవంతం చేసేందుకు మార్గం సుగమం అయింది.మరో వైపు పోలవరం కుడి కాల్వ సామర్ధ్యాన్ని 17633 క్యూసెకు ల నుంచి 50వేల క్యూసెక్కులకు పెంచేందుకు వీలుగా చర్యలను చేపట్టాలని, ఆ దిశలో కార్యచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు మరో పర్యాయం జారీ చేసారు. కాలువ సామ ర్థ్యాన్ని పెంచడం ద్వారా గోదావరి వరద జలాలు వృథా సముద్రంలో కలువకుండా ఒడిసి పట్టుకోవచ్చునని జగన్ అధికారులకు తెలిపారు.ఈ విధంగా గోదావరి జలాలను దుర్భిక్ష ప్రాంతాలైన రాయలసీమ,పల్నాడుకు తరలించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని అధికారులకు సీఎం జగన్ స్పష్టం చేసారు.పోలవరం కుడి కాల్వను వెడల్పు చేయడం ద్వారా నీటిని 50వేల కూసెక్కుల నీటిని విజయవాడ ప్రకాశం బ్యారేజికి తరలించి,అక్కడినుంచి రాయలసీమ,పల్నాడుకు నీటిని తరలించాల్సివుంటుంది.ఇందుకు అనుగుణం గా కుడి కాల్వ 161మీటర్ల వెడల్పు చేయాల్సివుం టుంది.లోతును ఆరు మీటర్ల పెంచాల్సివుం టుంది. సాంకేతిక నిపుణులు తెలిపిన ఈ విష యాన్నే అధికారులు సీఎం జగన్మోహనరెడ్డి వివరించారు.తదనుగుణంగా ఆదేశాలు తీసుకో వాలని జారీ చేసారు.దీనివలన కుడి కాల్వ సామ ర్థ్యం 50వేల కూసెక్కులకు పెరుగుతుందని సీఎం అధికారులకు వివరించారు.కాల్వను కుడి వైపున 95.6మీటర్లు విస్తరించడం ద్వారా 181మీటర్లకు వెడల్పు చేయవచ్చునని అధికారులు అభిప్రాయానికి అనుగుణంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ముఖ్యమంత్రి జగన్ స్పష్టం చేసారు.ఈ పనుల చేపట్టేందుకు కొత్తగా 1767 ఎకరాలను సేకరించా ల్సిన అవశ్యకతను అధికారులు సీఎం జగన్‌కు వివ రించారు, ఆ దిశలో కార్యచరణ వెంటనే జరగాలని సీఎం జగన్ కీలక ఆదేశాలు జారీ చేసారు.కాలువను వెడల్పు చేయడం,లోతు పెంచడంతో పాటు లైనింగ్ పనులకు సుమారు రూ.12,100కోట్లు అంచనా అవుతుందని ఇప్పటికే సాంకేతిక అధికారులు కార్యచరణను రూపొందించినట్లు సీఎం జగన్ స్పష్టం చేసారు.సీఎం జగన్ మార్గదర్శకాలకు అను గుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు కుడి కాల్వకు అనుసంధానం చేసే జంట సొరంగాల సామర్ధ్యాన్ని 50వేల కూసెక్కులకు పెంచే పనులకు ప్రతిపాదనలను చేసినట్లు అధికారులు సీఎం జగన్‌కు సమాచారాన్ని అందజేసారు.

ప్రకాశం బ్యారేజీకి గ్రావిటీ ద్వారా తరలించే 50వేల కూసెక్కులను నీటి యాజమాన్య పద్దతుల ద్వారా కృష్ణా డెల్టా, నాగార్జున సాగర్ కుడి కాల్వ,పల్నాడు, వెలిగొండ ప్రాజెక్టు ఆయకట్టు, రాయలసీమ,నెల్లూరు జిల్లాల అవసరాలు తీర్చే విధంగా ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం జగన్ ఆదేశించారు.

# రిటైల్ డిజిటల్ రూపాయి

≫ తెలిపింది. ఎస్‌బిఐ, ఐసిఐసిఐతో నాలుగు బ్యాంకులు ఇందులో పాల్గొంటాయి. సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ(సిబిడిసి)గా వ్యవహరించే డిజిటల్ రూపాయికి సంబంధించిన పైలట్ ప్రాజెక్టును టోకు విభాగంలో నవంబర్ 1న ప్రారంభించింది. తాజాగా రిటైల్ విభాగంలో దీనిని ప్రారంభించనున్నారు. రిటైల్ డిజిటల్ రూపాయి ప్రయోగంలో భాగంగా ఎంపిక చేసిన ప్రాంతాల్లోని వినియోగదారులు, వ్యాపారుల సమూహం మధ్య ఈ లావాదేవీలను నిర్వహించనున్నారు. వీటిని బ్యాంకుల ద్వారా జారీ చేస్తారని, బ్యాంకులు అందించే డిజిటల్ వాలెట్ సాయంతో వ్యక్తులు లావాదేవీలు నిర్వహించవచ్చని ఆర్‌బిఐ తెలిపింది. వ్యక్తులు, వ్యక్తుల మధ్య..వ్యక్తులు, వ్యాపారుల మధ్య ఈ లావాదేవీలు నిర్వహించవచ్చునని ఆర్‌బిఐ పేర్కొంది. నగదు లావాదేవీల పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకం, భద్రతను రిటైల్ డిజిటల్ రూపాయి విషయంలోనూ తీసుకురానున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది.

తొలుత ముంబయి, ఢిల్లీ, బెంగళూర్, భువనేశ్వర్ నగరాల్లో ఈ ప్రయోగాలు నిర్వహించనున్నారు. భవిష్యత్‌లో మరిన్ని బ్యాంకులు, మరిన్ని ప్రాంతాలకు ఈ ప్రయోగాలను విస్తరించనున్నట్లు ఆర్‌బిఐ తెలిపింది. సిబిడిసి అనేది ప్రస్తుత కరెన్సీ నోట్లకు డిజిటల్ రూపం మాత్రమేనని, వాటికి ప్రత్యామ్నాయం కాదని, ప్రస్తుత నగదు కూడా కొనసాగుతుంవదని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. అదనపు చెల్లింపు సౌకర్యాల కల్పనకే సిబిడిసిని తీసుకువస్తున్నట్లు ఆర్‌బిఐ ఇప్పటికే వెల్లడించింది. ప్రపంచంలోని పలు దేశాల కేంద్ర బ్యాంకులు సిబిడిసిలపై ఆసక్తి చూపుతున్నాయి. కొన్ని దేశాల్లో ఇప్పటికే టోకు, రిటైల్ విభాగాల్లో ప్రయోగాత్మక ప్రాజెక్టులు ప్రారంభమయ్యాయి.



ఆగ్రాలో మంగళవారం మానవతాసాయం ఉపద్రవనివారణ కసరత్తు 'సమన్వయ 22' సిబ్బందితో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాటామంతి

# మా బాధ్యత కాదు

≫ మరణించినట్లయితే సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలుచేసి పరిహారం కోరడమే మార్గమని పేర్కొంది. ఈ మేరకు అఫిడవిట్ దాఖలు చేసింది. గతేడాది కరోనా టీకా తీసుకున్న అనంతరం ఇద్దరు వేర్వేరు యువతులు మరణించారు. దీంతో వారి తల్లిదండ్రులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనికి స్పందనగా కేంద్ర ప్రభుత్వం అఫిడవిట్ చేసింది. కరోనా టీకాలు తీసుకున్న అనంతరం చోటు చేసుకున్న మరణాలపై స్వతంత్ర దర్యాప్తు జరిపించాలని పిటిషనర్లు కోరారు. టీకాలు తీసుకున్న తర్వాత తీవ్ర దుష్ప్రభావాలు ఎదురైతే వెంటనే గుర్తించి సత్వర చికిత్స అందించే ప్రోటోకాల్ కోసం డిమాండ్ చేశారు. ఇద్దరు యువతుల మరణాలపై కేంద్రం సంతాపం వ్యక్తం చేసింది. ఈ మరణాలు కరోనా టీకాల వల్లేనని ఈ ఒక్క కేసులోనే నేషనల్ ఎఇఎఫ్‌ఐ కమిటీ గుర్తించినట్లు పేర్కొంది. జరిగిన నష్టంపై సివిల్ కోర్టును ఆశ్రయించి, పరిహారం కోరే హక్కు ఉంటుందని స్పష్టం చేసింది. 2022 నవంబరు 19 నాటికి 219.86 కోట్ల కరోనా టీకా డోసులు ఇవ్వగా, 92,114 కేసుల్లో దుష్ప్రభావాలు కనిపించినట్లు తెలిపింది. ఇందులో 89,332 కేసులు స్వల్ప స్థాయివేనని వివరించింది. 2,782 కేసుల్లో తీవ్ర దుష్ప్రభావాలు తలెత్తాయని తెలిపింది.

## మాదక ద్రవ్యాలతో భారత్‌లోకి పాక్ డ్రోన్

**కూల్చివేసిన భారత మహిళా బలగాలు**

**న్యూఢిల్లీ, నవంబరు 29:** ఇరు దేశాల మధ్య శాంతి స్థాపనకు భారత్ ఎంతగా ప్రయత్నిస్తున్నదో, పాకిస్తాన్ అంతగా ఉగ్రవాద చర్యలకు పాల్పడుతూనే ఉంది. భారత సరిహద్దు ప్రాంతాలకు తన డ్రోన్‌లను పంపుతూ సరి హద్దు బల గాలపై దాడుల చేయడం, లేదా మన దేశంలోని తన అనుచరులకు ఆయుధాలు, మాదకద్రవ్యాల సరఫరాను కొనసాగిస్తూనే ఉంది పాక్. సోమవారం రాత్రి కూడా అదే తరహాలో మాదక ద్రవ్యాలను మన దేశంలోకి తరలించేందుకు ప్రయత్నించింది పాక్. అయితే సరిహద్దు భద్రతా దళానికి చెందిన మహిళా బృందం పాక్‌కు చెందిన డ్రోన్‌ను కూల్చివేశారు. పంజాబ్‌లోని అమృత్‌సర్ జిల్లాలో 3.1కిలోల మాదక ద్రవ్యాలతో భారత్‌లోకి దూసు కెళ్తున్న పాక్ డ్రోన్‌ను కాల్పివేసి డ్రగ్స్ స్మగ్లింగ్ ప్రయత్నాన్ని విఫలం చేసినట్లు బిఎస్ఎఫ్ అధికారులు తెలిపారు.

## వారం - వర్జ్యం

30-11-2022 బుధవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, శుక్ల పక్షం, శార్వ అనూరాధ

సప్తమి మ.01-18; ధనిష్ఠ ఉ.11-56

వర్జ్యం సా.06-43 ల 08-13

రా.కా. మ.12-00 ల 1-30

యమగండం ఉ.7-30 ల 9-00 వ

దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

# దేశ ప్రజలందరూ హిందువులే!

≫ ఆర్ఎస్ఎస్ కార్యకర్తలతో జరిగిన సమావేశంలో భగవత్ మాట్లాడుతూ వలంటీర్ల నిస్వార్థ సేవలను దేశ పౌరులు స్ఫూర్తిగా తీసుకోవాలనిసూచించారు. ప్రజలు మనం హిందూస్థాన్‌లో నివసిస్తున్నామని గ్రహించాలని, వారంతా హిందువులేనని, ఇతర అన్ని గుర్తింపు చిహ్నాలు కూడా హిందూత్వంతోనే ముడిపడి ఉన్నాయని అన్నారు. శతాబ్దాల చరిత్ర ఉన్న హిందూసంస్కృతి రానురాను విభిన్న ప్రాంతాలకు వ్యాపించి విభిన్న సంస్కృతులను తీసుకువచ్చిందన్నారు. ప్రజలందరినీ ఏకంచేస్తున్నది హిందూత్వమేనన్నారు. మేఘాలయలోని షిల్లాంగ్‌లోనూ, ఛత్తీస్‌ఘడ్‌లోని సుర్గుజా జిల్లాలోనూ ఆయన ఇవే వ్యాఖ్యలుచేసారు. భారత్‌లో నివసించేవారు ఏమత విశ్వాసాలు అనుసరించినా వారు హిందువేల అవుతారని ఎందుకంటే భారత్‌లోని వారంతా ఒకే డిఎన్ఎను పంచుకుంటున్నారని వివరించారు.

# వివేకా హత్య కేసు తెలంగాణకు బదలీ

≫ సుప్రీం కోర్టు తెలిపింది.వివేకా హత్య కేసు విచారణకు స్థానిక యంత్రాంగం సహకరించడం లేదని సీబీఐ సుప్రీం కోర్టులో దాఖలు చేసిన అఫిడవిట్‌లో సీబీఐ పేర్కొంది.దీంతో పాటు సాక్షులు బెదిరింపు సహా ఇతరంశాలను వివేకా కుమార్తె వైఎస్ సునీత,భార్య సౌభాగ్యమ్మ సైతం తన పిటిషన్‌లో ప్రస్తావించారు.ఈ పరిణామాల నేపథ్యంలో కేసు విచారణను హైదారాబాద్ సీబీఐ కోర్టుకు సుప్రీం కోర్టు బదలీ చేసింది.

# గురువే కీచకుడు!

≫ ఈ రిపోర్టును డిఇఒకు పంపుతామని, డిఇఒ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు ఉంటాయన్నారు. క్రమశిక్షణ నేర్పాల్సిన ఉపాధ్యాయుడే మద్యానికి బానిసై క్రమశిక్షణ తప్పి పిల్లల భవిష్యత్‌ను అంధకారంలోకి నెట్టేస్తున్నాడని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఉపాధ్యా యుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని పిల్లల తల్లిదం డ్రులు డిమాండ్ చేశారు. ఇదిలావుంటే ఈ పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలు రెండురోజుల క్రితం ఉపాధ్యాయుడు పరంధామయ్య తీరుపై ఎంఇఒకు ఫిర్యాదు చేసినట్లు చెప్తున్నారు.



విద్యార్థులను విచారిస్తున్న ఎంఇఓ మస్తానయ్య

# ఇవ్వాళ్టికి రాజధాని అమరావతే

≫ అమరావతిలోను ఉంటుందన్నారు.అదే రాజధాని అవుతుందన్నారు.రాజధానిపై ప్రభుత్వ వైఖరికే సుప్రీం నిర్ణయంఉందని భావిస్తున్నట్లు చెప్పారు.సుప్రీం కోర్టు హైకోర్టుపై,పిటిషనుదారులపైన చేసిన కీలక వ్యాఖ్యలును చాలా కీలకంగా తీసుకోవాలన్నారు.ప్రభుత్వం మూడు రాజధానులకు రాష్ట్ర ప్రభుత్వానికి కట్టుబడి ఉందన్నారు.రాజధాని అమరావతి పూర్తి కావాలంటే రూ.లక్షలు కోట్లు అవసరమని పేర్కొన్నారు. అమరావతిలో పెట్టిన పెట్టుబడులు వృథా కాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ఇవ్వాళ్టి రాష్ట్ర రాజధాని అమరావతేనన్నారు.త్వరలోనే న్యాయ ప్రక్రియకులోబడి మూడు రాజధానులపై చట్టం తీసుకొస్తామని వెల్లడించారు.ఈ విషయంలో కోర్టులు ఎలా వ్యవహరిస్తాయో చూసి చట్టం విషయమై ముందుకెళ్తామన్నారు. వివేకానంద హత్య కేసులో బాధితులకు న్యాయం జరగాలని సీఎం జగన్ కుటుంబం కోరుకుంటుందన్నారు.రాష్ట్రంలో పారదర్శక విచారణ జరగడం లేదని వారంటున్నారని,విచారణ ఎక్కడ జరిగినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదని చెప్పారు.వివేకా హత్య కేసు నిందితులకు శిక్ష పడాలన్నదే తమ కోరిక అన్నారు. వివేకా హత్య కేసులో జగన్ ఉన్నారని కుట్రదారులు చూపించే ప్రయత్నం చేస్తున్నారన్నారు.వైఎస్ షర్మిల పట్ల జరిగిన ఘటనను వ్యక్తిగతంగా తనకు బాధ కలిగించిందన్నారు. సుప్రీం కోర్టు చేసిన వ్యాఖ్యల తీవ్రతను తగ్గించి చంద్రబాబు అనుకూల మీడియా పడుతున్న తాపత్రాయం చూస్తే వారెంతటి విషంజల్లు తున్నారో అర్ధం చేసుకోవాలన్నారు.న్యాయచట్టాల పరిధిలో ఆలోచించి,సాంకేతికంగా పకడ్బందిగా శాసనసభలో మూడు రాజధానుల బిల్లు తెస్తామన్నారు.

# 'లడ్డూ' తయారీ కష్టాలు తీరేనా!?

≫ లకు వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ రెట్టింపవడం, భక్తుల రద్దీకి తగ్గట్లు లడ్డూప్రసాదాల తయారీలో కీలకమైన బూందీ తయారీకి అధు నాతన యంత్రపరికరాలు వినియోగించాలనే ఆలోచన టిటిడి అధికారుల్లో ఉంది. ప్రస్తుతం 24గంటలూ తిరుమల బూందీపోటులో కార్మికులు పనిచేస్తున్నా రోజుకు సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేస్తున్నారు. 50రూపా యలు ప్రోక్తం లడ్డూలు(చిన్నలడ్డూలు)తో బాటు 200 రూపాయలు కల్యాణోత్సవం లడ్డూలు(పెద్దవి) 2వేల వరకు,వడలు 1500వరకు తయారు చేస్తున్నారు. తిరుమల బూందీపోటులో అధునాతన సాంకేతికతను వినియోగించుకునేందుకు అస్ట్రే లియా, స్విట్జర్లాండ్‌కు చెందిన పరిజ్ఞానంపై అధ్య యనం చేశారు. సుదీర్ఘకాలంగా తిరుమల పోటు లో 80మంది వరకు టిటిడి శాశ్వత కార్మికులు పనిచేస్తుండగా వీరితోబాటు 616మంది వరకు ఔట్‌సోర్సింగ్ విధానంలో సేవలందిస్తున్నారు. ఇంతమంది కార్మికులు 24గంటలూ పోటులో షిఫ్టులవారీగా విధులు నిర్వహిస్తున్నా రోజుకు సరాసరి 4.50లక్షల వరకు లడ్డూలు మాత్రమే తయారుచేయగలుగుతున్నారు. తిరుమలలో భక్తుల రద్దీ పెరిగితే ఒక్కో భక్తునికి 2నుంచి 4లడ్డూలు మాత్రమే విక్రయిస్తున్న సందర్భాలు అనేకం ఉన్నాయి. దీనిపై సామాన్యభక్తులు శ్రీవారి లడ్డూప్రసాదం కోసం డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ విషయాలపై ఆలయ వర్గాలుగానీ, పోటు వర్గాలు కానీ మీడియాతో సమాచారం అందించడానికి నోరుమెదపడం లేదు.

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి అవుతాయి.

**వృషభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయాణం లాభిస్తుంది.

**మిథునం:** ఆకస్మిక సంఘటనలు జరిగినా ధైర్యంతో ఎదుర్కొంటారు.

**కర్కాటకం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. నూతన వ్యక్తులతో పరిచయం.

**కన్య:** విలువైన వస్తువులు కొనుగోలు చిరు వ్యాపారులకు పోటీ ఏర్పడుతుంది.

**తుల:** విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**వృశ్చికం:** ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి. మిత్రులను కలుసుకుంటారు.

**ధనుస్సు:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు.

**మకరం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు సామాన్యం.

**కుంభం:** బ్యాంకు రుణాలు తీరుస్తారు. సొంతింటి కల నెరవేరే సూచన.

**మీనం:** ఆలోచనలు ఫలిస్తాయి. అనుకున్న పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 64.67కోట్లు

మరణాలు-66.38 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 215

మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 9

మృతులు -0

SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:29/11/22

DAY - SINGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 143638
2nd Prize Rs.7000/- 30107
3rd Prize Rs.3500/-
17071 20191 32253 35433 42939
63457 67131 69853 71763 87716
4th Prize Rs.200/-
0521 1703 3682 4984 6983 7277 8251
8411 9295 9487
5th Prize Rs.100/-
0614 3248 4473 4810 6178 6786 7364
8043 9102 9293
6th Prize Rs.50/-
0050 1459 2689 4152 5906 7600 9059
0093 1558 2882 4394 5945 7693 9082
0355 1649 2893 4410 5965 7754 9152
0510 1739 3009 4514 6032 7798 9158
0560 1821 3034 4518 6529 7987 9341
0650 1912 3159 4777 6557 8030 9360
0727 1935 3404 5011 6607 8054 9389
0838 2123 3699 5083 6767 8176 9427
0920 2208 3731 5090 7134 8183 9602
0926 2259 3790 5152 7209 8370 9901
0963 2265 3826 5261 7213 8531
0989 2545 3843 5358 7438 8555
1051 2596 3892 5464 7545 8707
1096 2661 3908 5616 7560 8825
1125 2677 4131 5800 7597 8911

DAY - KUIL SERIES Dr No:163
1st Prize Rs.100000/- 675124
2nd Prize Rs.7000/- 52538
3rd Prize Rs.3500/-
00579 05870 16404 18379 23772
51650 52073 74026 84428 85919
4th Prize Rs.200/-
0712 1191 1415 3893 5802 6289 7843
8559 9075 9674
5th Prize Rs.100/-
1061 2902 3526 5474 5864 6293 6881
7267 7825 9768
6th Prize Rs.50/-
0055 1487 3169 4419 5992 7120 8518
0074 1651 3226 4472 6008 7140 8672
0245 1775 3334 4552 6127 7146 8722
0377 1800 3363 4556 6211 7151 8792
0391 1806 3548 4626 6248 7251 8916
0563 1951 3554 5053 6260 7401 9132
0604 2072 3649 5101 6280 7430 9378
0807 2106 3874 5408 6334 7477 9408
0828 2466 3894 5490 6424 7486 9618
0914 2576 3998 5592 6645 7531 9914
0962 2609 4147 5715 6752 7789
1128 2807 4171 5737 6776 7901
1157 2811 4310 5793 6833 8169
1188 2819 4340 5810 6888 8293
1353 3072 4418 5820 7060 8435

ROSA DEER SUPER TUESDAY
DrawDate on:29/11/22

DAY - ROSA SERIES Dr No:163
1st Prize Rs.100000/- 295685
2nd Prize Rs.7000/- 38846
3rd Prize Rs.3500/-
01318 36654 60487 66092 79256
83860 84179 94230 95738 95837
4th Prize Rs.200/-
2567 2924 4417 5018 5072 5782 6252
7184 8955 9677
5th Prize Rs.100/-
0035 0603 0835 2240 3417 3550 3586
4834 5785 6400
6th Prize Rs.50/-
0065 1126 3067 4615 6295 7499 8803
0073 1257 3327 4639 6385 7505 8860
0116 1265 3419 4729 6526 7767 8964
0124 1428 3636 5114 6539 7881 9073
0148 2206 3837 5191 6544 7917 9136
0216 2301 3904 5269 6570 8091 9283
0304 2357 4106 5654 6723 8220 9351
0315 2496 4111 5667 6725 8337 9394
0385 2498 4192 5709 6740 8382 9484
0643 2649 4305 5899 6744 8538 9505
0755 2745 4341 5965 6781 8578
0800 2873 4355 6011 6837 8579
0820 2892 4489 6197 6897 8611
0895 2918 4512 6225 7357 8615
1001 3023 4553 6255 7393 8658

DAY - DEER SERIES Dr No:163
1st Prize Rs.100000/- 593612
2nd Prize Rs.7000/- 42910
3rd Prize Rs.3500/-
06769 21113 25639 34796 53888
56634 58447 67473 85389 92133
4th Prize Rs.200/-
0199 0743 2476 2719 3334 5730 6401
8114 8706 9743
5th Prize Rs.100/-
0395 1321 1510 2832 3490 3574 3747
6426 7149 9013
6th Prize Rs.50/-
0108 1361 2925 4744 6213 7481 8933
0146 1556 3140 4879 6259 7516 8988
0227 1600 3219 5076 6638 7550 9006
0263 1635 3270 5237 6643 7762 9187
0268 1739 3625 5303 6758 7902 9312
0382 1909 3663 5353 6801 7950 9439
0427 2051 3825 5519 6919 7986 9485
0513 2213 3980 5645 6929 8012 9624
0523 2365 4085 5731 6992 8073 9769
0791 2375 4145 5774 7138 8280 9854
1066 2377 4177 5804 7151 8315
1071 2447 4202 5812 7173 8427
1167 2603 4275 5910 7188 8491
1231 2634 4439 5927 7297 8634
1257 2845 4589 6067 7397 8808

THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:29/11/22

DAY - THANGAM SERIES Dr No:163
1st Prize Rs.100000/- 787596
2nd Prize Rs.7000/- 01632
3rd Prize Rs.3500/-
06807 11491 23000 27004 27625
27763 29783 73802 94216 97689
4th Prize Rs.200/-
0021 0172 0402 1266 1946 5247 6361
7564 9049 9886
5th Prize Rs.100/-
0673 1207 2882 3253 3746 6520 6668
7355 7873 9648
6th Prize Rs.50/-
0088 1503 3286 4199 6112 7398 9155
0174 1541 3313 4549 6144 7403 9232
0227 1952 3370 4560 6329 7438 9249
0258 2018 3375 4630 6336 7465 9450
0274 2030 3398 4831 6482 7524 9719
0309 2082 3454 5232 6488 7952 9725
0404 2149 3487 5313 6532 7974 9865
0706 2263 3496 5425 6543 7991 9876
0878 2278 3502 5668 6918 8063 9893
0960 2303 3634 5735 6953 8100 9952
1118 2338 3867 5791 7001 8261
1264 2394 3947 5839 7110 8365
1271 2733 3953 5978 7170 8822
1327 2919 3998 5981 7352 9055
1335 3043 4195 6045 7379 9128

DAY - VAIRAM SERIES Dr No:22
1st Prize Rs.50000/- 482759
2nd Prize Rs.7000/- 03039
3rd Prize Rs.3500/-
16203 19518 29132 30265 34351
40672 59468 74654 82222 85676
4th Prize Rs.200/-
2251 4205 5198 5788 6000 8141 8671
8788 9224 9762
5th Prize Rs.100/-
0313 0371 0995 1290 1386 4779 5723
7160 7762 7972
6th Prize Rs.50/-
0028 1565 2704 4115 6049 7940 8924
0080 1627 2858 4260 6155 7971 9010
0175 1697 3014 4425 6197 8008 9014
0310 1717 3115 4521 6500 8011 9165
0333 1741 3116 4634 6615 8207 9373
0354 1820 3164 4758 7067 8217 9442
0422 1886 3176 4803 7084 8218 9593
0546 1892 3223 5011 7161 8282 9751
0975 2160 3298 5039 7221 8293 9765
1076 2237 3335 5080 7602 8442 9821
1111 2291 3468 5214 7647 8502
1250 2334 3494 5388 7724 8784
1281 2389 3499 5556 7804 8818
1428 2601 3940 5569 7814 8820
1489 2649 4066 5657 7910 8874

NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:29/11/22

DAY - NALLANERAM SERIES Dr No:163
1st Prize Rs.50000/- 428185
2nd Prize Rs.7000/- 64102
3rd Prize Rs.3500/-
19074 22294 42118 47636 53896
64600 69815 70871 94336 94751
4th Prize Rs.200/-
1158 1557 1714 3582 3619 5068 5098
7700 8832 9596
5th Prize Rs.100/-
0093 0252 0980 4562 5405 5590 8281
8828 8969 9424
6th Prize Rs.50/-
0136 1863 2763 4068 6127 7783 9174
0201 2010 2862 4216 6181 7900 9218
0282 2034 3056 4315 6222 7904 9241
0446 2139 3141 4377 6229 7983 9279
0885 2207 3205 4386 6439 8055 9583
1011 2219 3250 4394 6464 8126 9671
1016 2231 3481 4511 6551 8134 9696
1031 2302 3496 4514 6773 8158 9774
1061 2374 3573 4639 6776 8225 9848
1116 2383 3632 4880 6910 8270 9909
1128 2473 3642 4991 7211 8409
1281 2525 3712 5196 7237 8410
1343 2597 3797 5338 7258 8451
1366 2678 3834 5901 7487 8632
1468 2679 4008 6070 7743 8752

DAY - MANI SERIES Dr No:22
1st Prize Rs.50000/- 533674
2nd Prize Rs.7000/- 26414
3rd Prize Rs.3500/-
00159 00659 14150 51710 61373
63094 64657 64958 66645 76456
4th Prize Rs.200/-
2561 2754 3678 5284 5298 6962 7647
7879 8161 8521
5th Prize Rs.100/-
0885 1053 1056 1211 1642 1723 2412
6011 7381 9362
6th Prize Rs.50/-
0089 1001 2788 4357 5013 6917 8671
0167 1002 3059 4363 5023 6926 8672
0225 1093 3068 4414 5024 7061 8700
0307 1121 3079 4473 5175 7417 8779
0422 1444 3081 4531 5513 7463 9208
0464 1624 3168 4581 5660 7493 9454
0580 1771 3200 4587 5855 7613 9748
0600 1817 3415 4702 5886 7798 9782
0623 1821 3490 4832 6043 7863 9973
0649 1937 3527 4847 6044 8143 9977
0771 2136 3616 4877 6344 8244
0814 2410 3644 4907 6506 8259
0831 2508 3899 4917 6561 8427
0929 2611 4031 4922 6686 8616
0930 2740 4285 4962 6845 8638

KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on;29/11/22

DAY - KUMARAN SERIES Dr No:163
1st Prize Rs.50000/- 835938
2nd Prize Rs.7000/- 23795
3rd Prize Rs.3500/-
07269 11662 15376 25681 26378
43175 62913 75906 76403 99971
4th Prize Rs.200/-
2209 2742 4436 5258 5514 5783 7946
8715 9034 9740
5th Prize Rs.100/-
0724 0796 1074 2653 3967 4856 8588
8839 9302 9450
6th Prize Rs.50/-
0205 1240 2788 4669 6232 7382 8961
0239 1351 2888 4726 6381 7505 9061
0290 1389 2895 4819 6388 7604 9401
0348 1424 2903 4924 6397 7609 9521
0408 1478 2915 5125 6462 7667 9594
0446 1836 2983 5338 6728 7901 9654
0457 1892 3297 5472 6760 7908 9729
0494 1926 3333 5539 6766 8028 9861
0531 2072 3335 5628 6772 8057 9910
0601 2294 3432 5678 7005 8072 9960
0823 2304 3655 5721 7084 8150
0914 2329 3802 5790 7137 8250
0949 2375 4101 6081 7211 8280
1082 2381 4196 6106 7222 8699
1209 2760 4619 6156 7373 8805

DAY - VISHNU SERIES Dr No:163
1st Prize Rs.50000/- 838162
2nd Prize Rs.7000/- 56747
3rd Prize Rs.3500/-
04734 06399 36013 43363 48248
60589 67595 71025 83689 95979
4th Prize Rs.200/-
0112 1394 1588 2340 3368 5045 6736
6816 7201 8847
5th Prize Rs.100/-
0152 0818 2044 2099 3112 3537 6033
7049 8627 9349
6th Prize Rs.50/-
0123 0922 2640 4319 5732 7163 8548
0191 0923 2696 4335 5739 7183 8629
0275 1017 2763 4507 5754 7391 8862
0288 1126 2937 4793 5881 7448 8882
0364 1225 3332 4853 6140 7482 8916
0523 1702 3433 4854 6171 7574 9141
0549 1721 3555 4903 6203 7714 9170
0663 1750 3609 4918 6221 7770 9423
0695 1839 3920 5073 6234 7777 9441
0699 1941 3999 5265 6374 7822 9450
0777 2125 4181 5292 6476 7871
0823 2140 4186 5487 6874 7884
0834 2171 4193 5575 6927 8438
0843 2522 4254 5692 6948 8443
0882 2588 4315 5703 7005 8466

SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:29/11/22

SWARNALAXMI SERIES Dr No:163
1st Prize Rs.50000/- 468808
2nd Prize Rs.7000/- 92528
3rd Prize Rs.3500/-
13439 13812 24115 35247 46116
57681 68321 79413 81217 81535
4th Prize Rs.200/-
0960 1054 2058 6911 7793 8013 8887
9069 9153 9154
5th Prize Rs.100/-
0169 1133 1487 3906 5193 6244 7515
7964 8080 8879
6th Prize Rs.50/-
0033 2113 3530 5291 6486 7624 9077
0124 2274 3563 5518 6575 7647 9139
0144 2343 3582 5587 6807 7732 9214
0264 2463 3629 5600 6862 7823 9274
0301 2473 3651 5643 6901 7897 9381
0331 2494 3711 5771 6910 7905 9416
0504 2696 3953 5885 7120 8056 9471
0513 2819 4095 5914 7138 8176 9509
0684 2939 4237 5968 7185 8278 9725
0724 2975 4287 6016 7256 8351 9950
0757 3005 4366 6142 7327 8434
0928 3096 4704 6146 7333 8477
1471 3309 5074 6237 7350 8521
1776 3420 5154 6271 7451 8688
1946 3499 5202 6295 7564 8807

DAY - LION SERIES Dr No:22
1st Prize Rs.50000/- 745673
2nd Prize Rs.7000/- 91351
3rd Prize Rs.3500/-
12248 12667 23444 34445 34991
45979 56769 67170 78852 89680
4th Prize Rs.200/-
0003 1246 1678 2728 2887 3592 3968
8706 9002 9761
5th Prize Rs.100/-
0226 2061 3585 3707 5772 6150 6885
7050 8090 8739
6th Prize Rs.50/-
0089 1458 3296 4806 5646 7507 9001
0200 1523 3409 4878 5757 7558 9105
0217 1607 3453 4886 5867 7629 9124
0237 1688 3506 4993 5892 7725 9161
0324 1690 3529 4998 5915 7954 9436
0526 1748 3532 5136 5966 7995 9442
0610 1886 3557 5149 6084 8099 9465
0643 2045 3988 5160 6301 8257 9614
0690 2243 4017 5236 6414 8376 9670
0813 2317 4094 5297 6519 8382 9910
1074 2600 4147 5327 6770 8411
1238 2701 4428 5407 7045 8472
1345 2924 4484 5433 7177 8628
1356 2960 4561 5473 7265 8854
1391 3246 4790 5585 7319 8855

# నరసాపురం, భీమవరంలో కేంద్రమంత్రి పర్యటన



రైల్వేస్టేషన్‌లో డబ్లింగ్ పనులు పరిశీలించిన కేంద్రమంత్రి వి.మురళీధరన్

**నరసాపురం - ప్రభాతవార్త :** కేంద్ర విదేశీపార్లమెంటరీ వ్యవహారాలశాఖ సహాయమంత్రి ప్రవాస యోజన ఎ.పి.పరిశీలకులు వి. మురళీధరన్ మంగళవారం నరసాపురం భీమవరం ప్రాంతాల్లో పర్యటించారు. తొలుత ఆయన భీమవరం వచ్చి అక్కడ పాస్‌పోర్టు సేవాకేంద్రాన్ని సందర్శించారు. ఇన్‌చార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి దాసిరాజు విశాఖపట్నం అసిస్టెంట్ పాస్‌పోర్టు అధికారి భాస్కరరావు, గ్రాంటింగ్ అధికారి ఫణికుమార్ కేంద్ర మంత్రిని స్వాగతించారు. ఈ సందర్భంగా పలువురు స్థానికులు మంత్రిని కలిసి పాస్‌పోర్టు కార్యాలయంలో మౌలిక వసతుల కల్పనకై విజ్ఞప్తిచేసారు. మంత్రి రైల్వే డబ్లింగ్ అండర్ పాస్ పనులను పరిశీలించి పలు సూచనలు చేసారు. ప్రైవేటు హోటల్స్‌లో మంత్రి బిజెపి ప్రతినిధులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు వినతిపత్రం ఇచ్చారు. ఉండిరోడ్డు రైల్వేగేట్ వద్ద ఆర్వోబి మంజూరయ్యాయని శృంగవృక్షం వద్ద కూడా ఆర్వోబి నిర్మాణాలను పరిశీలించారు. ఆక్వారంగంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తెచ్చారు. టిడ్కో ఇళ్ల వద్ద కేంద్రమంత్రి మురళీధరన్‌ను జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి కలిసి మాట్లాడారు. ఆయనకు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించారు. టిడ్కో గృహాల వివరాలను తెలియజేసారు. ఈ సందర్భంగా లబ్దిదారులతో మాట్లాడారు. టిడ్కో గృహాల వద్ద గడ్డి పిచ్చిమొక్కలు పెరగడం వల్ల పాముల సమస్యలు ఎక్కువయ్యాయని గృహ సముదాయ మార్గంలో తాగుబోతుల వీరంగం ఎక్కువైందని పలువురు ఆవేదన వ్యక్తం చేసారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పికెట్ ఏర్పాటు చేస్తామన్నారు. మంచినీటి సదుపాయం మెరుగుపరుస్తామన్నారు. జిల్లా ఎస్పీయు. రవి ప్రకాష్, టిడ్కో ఇఇ స్వామినాయుడు, కమీషనర్ శివరామకృష్ణ, తహశీల్దారు రవికుమార్, పాగా సత్యనారాయణ, మాలతీరాణి, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఉన్నమట్ల కబర్ధీ, నారిన తాతాజి, శుభాష్‌రాజ్, కె.వెంకటరెడ్డి, కె.రవికుమార్, ఎస్.ఉమామహేశ్వరి, పి.వి.రాఘవులు, ఐ.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి నరసాపురం వచ్చారు. స్థానిక రైల్వేస్టేషన్‌లో ఆయన డబ్లింగ్ పనులపై రైల్వే అధికారులతో మాట్లాడారు.

నరసాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజు మంత్రిని కలిసి నరసాపురం 31వ వార్డు స్టేషన్‌పేట రోడ్డును పునరుద్దరించాలని రోడ్డు పూర్తిగా మూసివేయడం వల్ల రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌ తున్నారని తెలిపారు. జక్కం శ్రీమన్నారాయణ, 31వ వార్డు కౌన్సిలర్ పాలూరి బాబ్జి, శ్రీమతి మోచర్ల సత్యకృష్ణ, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడుగంగమ్మల జాతరకు దక్షిణకైలాసం ముస్తాబు

**శ్రీకాళహస్తి, నవంబరు 29 ప్రభాతవార్త:** ఓ వైపు చలి,మంచు దడపుట్టిస్తుంటే మరో వైపు జారత కమిటిలు ఏర్పాట్లులో తలమునకలై ఉన్నారు. డిసెంబర్ నెల 10 రాత్రి చాటింపు కార్యక్రమాలకు సిద్ధం చేస్తున్నారు. డిసెంబర్ 13,14 తేదుల్లో జాతర నిర్వహించుటకు సిద్ధం చేస్తున్నారు.ఇప్పటికే ఏడుగంగమ్మలు నిల్చు స్థలంలో కన్నులు మిరుమిట్లు కొల్పొనట్లు ముస్తాబు చేస్తున్నారు. రంగు రంగుల పూల అలంకారాలతో ముస్తాబు చేస్తున్నారు.రెండేళ్లుగా కోవిడ్ నిబంధనలతో ఏకాంతంగా నిర్వహించిన జాతర ఈ సారి భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నారు. ఆధ్యాత్మిక క్షేత్రంగా దక్షిణకైలాసంగా భాసిల్లుతున్న శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతర అత్యంత వైభవంగా నిర్వహించడానికి సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. రాష్ట్రంలోనే శ్రీకాళహస్తి పట్టణంలో నిర్వహించే ఏడుగంగమ్మల జాతర అత్యంత ప్రసిద్ధి చెందింది. ఎక్కడైనా జాతరలు వేసవికాలంలో నిర్వహించడం ఆనవాయితీ. అయితే శ్రీకాళహస్తిలో ఏడుగంగమ్మల జాతరను శీతాకాలంలో డిసెంబర్ మొదటి, లేదా రెండోవారంలో నిర్వహించడం ప్రత్యేకత. అంతేకాక జాతర అంటే మూలస్థానంలో అమ్మవారిని కొలువుదీర్చి పూజలు నిర్వహించి సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుంది. అయితే గంగాజటాధరుడు కొలువుదీరిన దక్షిణకైలాసంలో గంగమ్మతల్లి ఏడు రూపాలుగా భక్తులకు దర్శనమిస్తూ ఏడు ప్రాంతాల్లో కొలువుదీరి భక్తజన కొంగుబంగారంగా భాసిల్లుతూ కోరిన కోర్కెలుతీర్చే అమ్మవారిగా విశ్వరూపిణిగా దర్శనమివ్వడం ఈ ఏడుగంగమ్మల జాతర ప్రత్యేకత. ఏడు గంగమ్మల జాతరను ఆయా జాతర కమిటీలు ఏర్పడి పోటాపోటీగా గంగమ్మలను అలంకరించేందుకు చర్యలుతీసుకుంటున్నారు. ఈనేపథ్యంలో ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ ప్రాంతాల్లో గంగమ్మ కొలువుదీరే మూలస్థానాలందు ప్రత్యేకంగా చలువపందిళ్ళు వేసి విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబుచేస్తున్నారు. అలాగే అమ్మవారు కొలువుదీరిన ఏడుగంగమ్మల ఆలయాన్ని ఇప్పటికే సర్వాంగ సుందరంగా రంగులతో తీర్చిదిద్ది ఆకర్షణీయంగా విద్యుత్ దీపాలతో వెలుగులు నింపుతున్నారు. చలువపందిళ్ళు వేసి భక్తులకోసం ప్రత్యేక సదుపాయాలను కల్పిస్తున్నారు. అలాగే ఆయా జాతర కమిటీల ఆధ్వర్యంలో తమ తమ గంగమ్మలను ప్రత్యేకంగా విభిన్నంగా ఉండేలా భక్తులను ఆకట్టుకునేలా చేసేందుకు అమ్మవారి వాహనాలను రూపుదిద్దుతున్నారు. ఈఏర్పాట్లతో శ్రీకాళహస్తి పట్టణంలో జాతర సంబరాలు నెలకొన్నాయి.



ఏడుగంగమ్మల ఆలయంలో అలంకరణ (ఫైల్)

**జాతర చాటింపు:** ఏడుగంగమ్మల జాతర సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత పట్టణంలో చాటింపు వేయనున్నారు. గంగమ్మ ఆలయంలోను మరియు ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. అనంతరం నగరివీధిలో ఉన్న తెట్టురాయి వద్ద పూజలు జరిపి కుంభం వేసే కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహిస్తారు. అనంతరం పట్టణ పురవీధుల్లో జాతర చాటింపును సంప్రదాయ పద్దతుల్లో నిర్వహిస్తారు. చాటింపు తర్వాత పట్టణం విడిచి బయటి ప్రాంతాల్లో నిద్రచేయరాదన్న సంప్రదాయాన్ని స్థానికులు పాటిస్తున్నారు.

# అట్టహాసంగా ప్రగతి భవన్ ప్రారంభోత్సవం

**పలాస (శ్రీకాకుళంజిల్లా), నవంబరు 29 ప్రభాతవార్త:** సమర్థవంతమైన నాయకత్వానికి చిరునామా రాష్ట్ర యువ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అని ఇటువంటి నాయకత్వాన్ని ఏ నాయకుడు వదులుకోరని, జగన్మోహన్‌రెడ్డి క్యాబినేట్‌లో మంత్రి స్థానం ఆయనది పదిలమని జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. పలాస నియోజకవర్గంలో ప్రజల కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకి విస్తృతమైన సేవలు అందించేందుకు రాష్ట్ర పశుసంవర్ధక, డెయిరీ అభివృద్ధి మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నూతనంగా నిర్మించిన ప్రగతి భవన్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ డాక్టర్ సీదిరి అప్పలరాజు జగన్మోహన్‌రెడ్డి పిలుపుతో రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి ప్రజల కోసమే నిరంతరం పరితపించడం నిజమైన నాయకత్వం పరిమకు నిలువటద్దమని కొనియాడారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజల మధ్యకు వెళ్తున్న సందర్భంలో ఈ విషయం తేటతెల్లమవుతుందన్నారు. జిల్లాలో వైసిపి నాయకత్వం ఐక్యతగా పని చేయాలని కోరారు. రేపు ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయనుందని జోష్యం చెప్పారు. రాష్ట్రంలో ఓట్లు కోసం పాలన జరగడం లేదని, భావి తరాల భవిష్యత్తు కోసం విప్లవాత్మకమైన మార్పులు తీసుకొస్తున్నారని వివరించారు. రాష్ట్ర ప్రజలు ఇటువంటి నాయకత్వం శాశ్వతంగా కోరుకోవాలని అన్నారు. వైద్యునిగా అడుగుపెట్టిన నాటినుంచి రాజకీయాల్లో రాష్ట్ర మంత్రిగా నిలబెట్టిన వరకు నా కోసం ఆహర్నిశలు శ్రమించే నా కార్యకర్తలు, అభిమానులే నా బలం.. బలహీనత అని రాష్ట్ర మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. ప్రగతి భవన్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకి మరింత ఉన్నతమైన సేవలు అందించేందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు అండగా ఉండేందుకు ఈ ప్రగతి భవన్ కార్యాలయం ప్రారంభించామని చెప్పారు. కార్యకర్తల కోసం బలంగా నిలబడతానని, ఎల్లవేళలా నా తలుపులు తెరిచే ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ పిరియా విజయ సాయిరాజ్, నియోజకవర్గ వైసిపి పరిశీలకులు సూర్యరాజు, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ పివిసతీష్, అగ్రికల్చర్ డైరెక్టర్ మల్లా రవికుమార్, మందస, వజ్రపుకొత్తూరు మండలాల ఎంపిపిలు దొక్కదానయ్య ఉప్పరపల్లి నీలవేణి ఉదయ్‌కుమార్, సీనియర్ నాయకులు హనుమంతు వెంకటరావు, అందాల శేషగిరి, పిఏసిఎస్ అధ్యక్షులు దువ్వాడ మధు కేశ్వరరావు, సొర్ర ఢిల్లీరావు, అగ్గున సూర్యారావు, పైల చిట్టిబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ బోర బుజ్జి మీసాల సురేష్, యువజన నాయకులు మామిడి నరసింహమూర్తి, మున్సిపల్ మాజీ చైర్మన్ కోత పూర్ణచంద్రరావు, పలాస నియోజకవర్గ నలుమూలల నుంచి సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రగతి భవన్‌ను ప్రారంభిస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు తదితరులు

# నరేగా బిల్లుల చెల్లింపు వ్యవహారంలో ప్రభుత్వ పిటిషన్లు కొట్టివేత

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం (నరేగా) బిల్లుల చెల్లింపు వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ దాఖలు చేసిన రివ్యూ పిటిషన్లు హైకోర్టు పిటిషన్లు హైకోర్టు కొట్టివేసింది. నరేగా పథకం కింద తమకు చెల్లించాల్సిన బిల్లులు పెండింగ్ ఉన్నాయన్నారు.గతంలో కాంట్రాక్టర్లులో హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసారు.పిటిషన్లపూ విచారణ చేపట్టిన హైకోర్టు పెండింగ్ బిల్లుల చెల్లించాలని గతంలో తీర్పునిచ్చింది.ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పుపై రాష్ట్ర ప్రభుత్వం 102 రివ్యూ పిటిషన్లు దాఖలు చేసింది.కాంట్రాక్టర్లు పెద్ద మొత్తంలో బిల్లుపెట్టారని దానికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు. పిటిషన్లు రివ్యూ చేయాలని కోరారు.గతంలో పూర్తిస్థాయిలో పరిశీలించిన తరువాతే ఎమ్ బుక్ ఎంట్రీ చేస్తారు కదా అని ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించింది. వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం 102 రివ్యూ పిటిషన్లు కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది.

**మాజీ మంత్రి నారాయణ బెయిల్ రద్దు పిటిషన్ తీర్పు రిజర్వు:** ఏపీ హైకోర్టు మాజీ మంత్రి నారాయణ బెయిల్‌రద్దుపై దాఖలైన పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపింది.ఈ కేసులో తదుపరి విచారణ వచ్చేంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది.

# బిసి వసతిగృహాలకు చేరిన దుప్పట్లు, జింఖానాలు

## అల్లూరి జిల్లా ఇన్‌చార్జి డిబిసి అధికారిణి రాజ్యలక్ష్మి



జిల్లా ఇన్‌చార్జి డిబిసి రాజ్యలక్ష్మి

**రాజవొమ్మంగి, నవంబరు 29, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో గల ఆరు బిసి వసతిగృహాల్లో ఉంటూ చదువుకొంటున్న విద్యార్థినీ, విద్యార్థులకు దుప్పట్లు, జింఖానాలు వచ్చాయని అనకాపల్లి డిడి, అల్లూరి జిల్లా ఇన్‌చార్జి డిబిసి అధికారిణి రాజ్యలక్ష్మి ప్రభాతవార్తకు తెలిపారు. జిల్లాల విభజనతో బిసి వసతిగృహాల విద్యార్థులు అవస్థలు అంటూ వార్తలో ప్రత్యేక కథనం వెలువడింది. జిల్లాల విభజన జరిగిన తరువాత అల్లూరి జిల్లాలో అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారిని ఇప్పటివరకూ నియామకం జరుగలేదు. దీనివల్ల వసతిగృహాల డైట్ బిల్లులు, వెల్ఫేర్ ఆఫీసర్లు, వర్కర్లు జీతాలను అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసరు చేయాలని డిబిసి రాజ్యలక్ష్మి అన్నారు. ఎబిసి పేరు ట్యాగ్ కావాల్సి ఉంది. అల్లూరిజిల్లాలో చింతూరు, రంపచోడవరం, రాజవొమ్మంగి, కొయ్యూరు, చింతపల్లిల్లో బాలికల వసతిగృహాలు, రాజవొమ్మంగిలో అదనంగా బాలురు వసతిగృహంతో బాటు కళాశాల విద్యార్థులకు వసతిగృహం కొనసాగుతుంది. చలికాలంలో విద్యార్థినీ, విద్యారున్ధలు దుప్పట్లు, జింఖానాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, జీతాలు, డైట్ బిల్లులు ఇబ్బందులు, కొరవడిన తనిఖీలు అంటూ పేర్కొనడం జరిగింది. 6 వసతి గృహాల్లో ఉంటూ చదువుకొంటున్న 262 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికీ దుప్పటి, జింఖానా వంతున సంబంధిత వసతిగృహాలకు చేరాయని ఇన్‌చార్జి డిబిసి రాజ్యలక్ష్మి తెలిపారు. విద్యార్థులు సమస్యలపై కనీసం తనిఖీలు చేసే నాధుడే లేరు.

# పలువురు ఐఎఎస్ అధికారుల బదిలీ

**విజయవాడ,నవంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఎఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య నియమితులయ్యారు.ఇప్పటి వరకు ఈ స్థానంలో ఉన్న జవహర్‌రెడ్డి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా నియమితులయిన సంగతి తెలిసిందే! వ్యవసాయశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా మధుసూధన్‌రెడ్డి, పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శిగా ప్రవీణ్ ప్రకాష్, ఆర్‌అండ్‌బి కార్య దర్శిగా ప్రద్యుమ్న,వ్యవసాయశాఖ కమిష నర్‌గా రాహుల్ పాండే, హౌసింగ్ స్పెష ల్ కార్యదర్శి మహ్మద్ దివాన్‌ను నియమించారు. బుడితి రాజశేఖర్ సెలవు నుంచి తిరి గొచ్చాక జీఏడీ రిపోర్టుచేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

# 1,060 దేవాలయాల నిర్మాణానికి ఏర్పాట్లు: మంత్రి కొట్టు

**సచివాలయం, నవంబరు29, ప్రభాతవార్త:** దేవాదాయ శాఖ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది మొత్తం 1400 దేవాలయాలు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. మంగళవారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ప్రాంతాల్లో భక్తుల సౌకర్యార్థం రూ.10 లక్షలతో నిర్మించుకోడానికి నిధులు కేటాయిస్తున్నామన్నారు. ఆయా గ్రామాల ప్రజల సహకారంతో దేవాలయాన్ని విస్తరించుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తామని రూ.8 లక్షలతో గుడిని రూ.2 లక్షలతో విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. 340 దేవాలయాలకు సంబంధించి స్వచ్ఛంద సంస్థ సహకారంతో నిర్మించేందుకు ప్రతిపాదనలు ఉన్నాయని అన్నారు. విగ్రహాలకు సంబంధించి తితిదే ద్వారా 25 శాతం రాయితీ ఉందని తెలిపారు. దేవాలయాల నిర్మాణానికి ప్రత్యేక ఇంజనీరింగ్ అసిస్టెంట్‌ల సహకారంతో త్వరిగతిన పూర్తి చేస్తామన్నారు.

**పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు అర్ధరహితం**

జనసేన పార్టీ నేత పవన్ కళ్యాణ్ రాష్ట్ర ప్రభుత్వంపై చేసే విమర్శలు అర్ధరహితమని, యువకులను సినీ అభిమానులకు రెచ్చగొట్టే ధోరణిలో వ్యవహరించడం సరికాదన్నారు. యువకులను ఉగ్రవాదులుగా ప్రేరేపించే మాటలు చెబుతూ వారిని పెడదోవ పట్టే చర్యలు చేపట్టడం ఆయనకు మంచిది కాదని వారి జీవితాలతో ఆడుకోవడం మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులపై విమర్శలు చేసే ముందు ఆయన పార్టీలో ఉన్న నేతలు పార్టీని ఎటు తీసుకెళతారో గమనించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజలు వైఎస్సార్ సీపీకి పరిపాలన చేసే అవకాశం కల్పించారని ఆ తరువాత నిర్వహించిన పంచాయతీ మండల పరిషత్ మున్సిపాలిటీ, కార్పోరేషన్‌లతో సైతం బ్రహ్మరథం పట్టారని తెలిపారు. మూడు రాజధానుల విషయంలో సుప్రీం కోర్టు వ్యాఖ్యలు ప్రతిపక్షానికి చెంపపెట్టులాంటిదన్నారు. అధికార వికేంద్రీకరణకు ఈ విషయంలో సీఎం జగన్ ప్రభుత్వం ఎప్పటటికీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రజాస్వామ్యబద్ధంగా కొన్ని నిర్ణయాలు తీసుకుందని వాటిని ప్రతిపక్షాలు కూడా స్వాగతించాల్సిన అవసరం ఉందన్నారు.




# సుప్రీం తీర్పు టిడిపి నేతలకు చెంప పెట్టు

## మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి

**అనంతపురం, నవంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో మూడు రాజధానుల ఏర్పాటు అంశంపై సుప్రీం కోర్టు తీర్పు తెలుగుదేశంపార్టీకి చెంప పెట్టు అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. బెలుగుప్ప మండల కాలువ పల్లిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ప్రెస్‌మీట్‌నిర్వహించారు. వికేంద్రీకరణపై సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులను స్వాగతిస్తున్నట్లు చెప్పారు. రాజధాని ఎక్కడ ఉండాలో నిర్ణయించే పూర్తి అధికారం రాష్ట్ర ప్రభుత్వానిదే అనే విషయం సుప్రీం తీర్పుతో బలపడిందన్నారు. కోర్టు తీర్పుతోనైనా చంద్రబాబుకు కనువిప్పు కలగాలని మాజీ ఎమ్మెల్యే అన్నారు. అమరావతిలో ఇన్‌సైడ్ ట్రేడింగ్‌కు పాల్పడి చంద్రబాబు తన పార్టీ నేతలతో భూములు కొనిపించి భావితరాలకు అన్యాయం చేసేలా వ్యవహరించారన్నారు. అంతేకాక రియల్టర్లు, పెయిడ్ ఆర్టిస్టులతో చంద్రబాబు అమరావతి యాత్ర చేయించారన్నారు. బాబు ఇకనైనా ప్రజలను రెచ్చగొట్టి మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. వికేంద్రీకరణే తమ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభిమతమని ప్రాంతీయ అసమానతలు లేకుండా రాష్ట్రంలో మూడు రాజధానులు ఏర్పాటు చేసి మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం మానుకోవాలని ఆయన హితవు పలికారు. మూడు రాజధానులు ఏర్పాటైతే వెనుకబడిన ప్రాంతమైన రాయలసీమకు న్యాయం జరుగుతుందన్నారు.

# ఆనందనిలయం బంగారుతాపడంపై నేడు కీలక నిర్ణయం

## ఉద్యోగులకు బ్రహ్మోత్సవ బహుమానంపై ప్రకటన

## పోటు కార్మికుల కొనసాగింపుపై చర్చ జరిగే అవకాశం

## నేడు టిటిడి పాలకమండలి సమావేశం

**తిరుమల,నవంబర్ 29ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు, అత్యంత సంపన్నవంతమైన దేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి కొలువైన ఆనందనిలయం బంగారు తాపడం చేసే అంశంపై కీలకంగా చర్చ జరగనుంది. ఇప్పటికే ఈ విషయంపై అధికారులు సూచనప్రాయంగా నిర్ణయించినా ఇందుకు వైఖానస ఆగమోక్తంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆనందనిలయం స్వర్ణమయం విషయంలో అనుసరించాల్సిన ఆగమ నిబంధనలు అనుగుణంగా ఈ బంగారుతాపడం పనులు చేపట్టాల్సి ఉంది. కొన్ని దశాబ్దాల తరువాత ఇప్పుడు ఆనందనిలయం పేలవంగా కనిపిస్తుండటంతో బంగారుతాపడం చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందుకు దాదాపు వందకిలోల బంగారు అవసరమవు తుందని, అయితే భక్తుల సంఖ్య ప్రస్తుతం లక్షమంది వరకు వస్తుండటంతో దర్శనాలు నిలుపుదల చేయలేని పరిస్థితి ఉంది. బంగారుతాపడం పనులకు ఖచ్చితంగా బాలాలయం చేపట్టి ఆ తరువాత స్వామివారు కొలువైన ఆనందనిలయం తాపడం పనులు మొదలుపెట్టాల్సి ఉంది. ఈ విషయంపై బుధవారం తిరుమలలో జరగనున్న పాలకమండలి సమావేశంలో కీలకంగా చర్చించి నిర్ణయం తీసుకోనున్నారు. 2023 నూతన సంవత్సరంలో తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆనందనిలయం, మహాద్వారం,గోపురం బంగారుతాపడం మయం చేయాల్సిన పనులు మొదలుపెట్టేందుకు సన్నాహాలు చేయనున్నారు. అలాగే టిటిడి ఉద్యోగులు, సిబ్బందికి 2022 బ్రహ్మోత్సవ బహుమానం విడుదల చేయడంపై చర్చించి ప్రకటన చేసే అవకాశం ఉంది. శాశ్వత ఉద్యోగులకు 16వేలు రూపాయలు ,ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులుక 8వేల రూపాయలు బహుమానంగా అందించనున్నారు. ఈ ప్రతిపాదనలు బోర్డు తీర్మానం చేసి ఆ పై ప్రభుత్వ ఆమోదానికి పంపనున్నారు. కోట్లాదిమంది భక్తుల ఆరాధ్యదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటిపవిత్రమైన, ప్రాధాన్యత ఉన్న లడ్డూప్రసాదం తయారీలో అవసరమైన సుమారు 300మందిపైగా కాంట్రాక్టు కార్మికులను తొలగించడంతో లడ్డూతయారీకి ఇబ్బంది కలుగుతోంది. ఈ కార్మికులను టిటిడి ఔట్‌సోర్సింగ్ సొసైటీ క్రింద తీసుకునే విషయంగా చర్చించినా అందుకు కాంట్రాక్టు విధానంలో కార్మికులు ఎవరూ కూడా సుముఖంగా లేరనేది తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే లడ్డూప్రసాదాల విషయంపై భక్తులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత ఈ ఏడాది ఆఖరు పాలకమండలి సమావేశం కావడంతో తీసుకోనున్న నిర్ణయాలు, ఆమోదం ఇంకా మరికొన్ని ప్రాధాన్యత అంశాలు ఉన్నాయి. ఇప్పటికే స్వామివారి లడ్డూప్ర సాదాల తయారీలో కీలకమైన బూందీతయారీకి అధునాతన యంత్రపరికరాలు వినియోగించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుని అడుగులేస్తోంది. వీటన్నిటిపై టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ఇఓ ఏవి ధర్మారెడ్డి, పాలకమండలి సభ్యులు ఎలా ముందుకు వెళతారనేది చర్చ మొదలైంది.



# దక్షిణ కైలాసానికి పెరుగుతున్న కన్నడ భక్తులు



శివయ్యను దర్శించుకుని వస్తున్న కన్నడ ప్రముఖులతో ఎంఎల్ఏ మధుసూధన్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,నవంబరు 29 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తీశ్వరాలయానికి కన్నడ భక్తుల ఆగమనం పెరుగుతుంది. ఓ వైపు రాజకీయ నాయకులు, మరో వైపు సినీ ప్రముఖులు, ఇంకొక వైపు పారిశ్రామికవేత్తలు,శాస్త్రవేత్తలు విచ్చేసి స్వామి అమ్మవార్ల సేవలో పాల్గొంటున్నారు.ఈ నేపథ్యంలో మంగళవారం కర్నాటకకు చెందిన ప్రముఖ సినీనటుడు, రాజకీయ నాయకుడు స్వామి అమ్మవార్ల సేవకు వచ్చారు. వారికి స్థానిక శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి స్వతహాగా దర్శన ఏర్పాట్లు చేసారు. ఇటీవల కాలంలో కర్నాటక నుంచి వచ్చే అతిధులకు శాసనసభ్యులే ఆతిధ్యమిస్తున్నారు.ఆలయ ప్రాధాన్యతను వివరిస్తూ ఆలయాభివృద్ధికి సంబంధించిన పనులకు విరాళాలను సేకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కర్నాటకకు చెందిన ప్రముఖుల రాక పెరుగుతుంది. గతంలో ప్రధాన మంత్రి హోదాలో దేవేగౌడ్ ఆలయానికి వచ్చి పూజలు జరిపించుకున్నారు. మరో ఏడాది ఆయన జన్మదిన వేడుకలను ఇక్కడే జరిపించుకున్నారు.ఓ సామాన్య భక్తునిలా ఇక్కడి నిత్యాన్నదపథకంలో భోజనం చేసారు. భక్తుల మధ్య తన జన్మదిన వేడుకలను జరిపించుకున్నారు. కాగా కర్నాటకు చెందిన గాలి జనార్ధన్‌రెడ్డి కుటుంబం ఆలయానికి ఎన్నో పథకాల ద్వారా విరాళాలు అందించారు.నేడు అమ్మవారికి అలంకరిస్తున్న బంగారు చీర ఆభరనాలు వారి కుటుంబం అందించినవే.

**శివయ్యసేవలో కన్నడ సూపర్‌స్టార్ పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో మంగళవారం కర్ణాటకలో సూపర్‌స్టార్‌గా వెలుగొందుతున్న హీరో దర్శన్, బొమ్మనహళ్ళి శాసనసభ్యుడు సతీష్‌రెడ్డిలు వారి సహాచరులతో విచ్చేసారు.వారికి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి ఆలయ పరిపాలనా భవనాల వద్ద స్వాగతం చెప్పారు. ఆలయంలో నిర్వహించే కాలసర్పదోష నివారణ పూజలను జరిపించుకున్న వారికి స్వామి అమ్మవార్ల ఆలయంలో అంతరాలయ దర్శనాలు ఏర్పాటు చేసారు.ఆలయ ప్రాధాన్యత గురించి వివరించారు. అంతేకాక ఒక్కొక్క విగ్రహానికి సంబందించిన చరిత్రను వారికి వివరించారు. ఆలయంలో తాను చేపట్టిన అబివృద్ధి గురించి వివరించారు. గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద వారికి వేదపండితులచే ప్రత్యేకాశీర్వచనాలు అందించారు.అలాగే అతిధులకు శ్రీకాళహస్తి కలంకారి కళాఖండాన్ని అందించి కలంకారి కళ ప్రాధాన్యతను వారికి వివరించారు.ఏర్పాట్లును ఎసి మల్లికార్జున్ ప్రసాద్, టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, శ్రీనివాసరాజులు, సూపరిటెంటెండెంట్ విజయసారధిలు పర్యవేక్షించారు.

# రూ.కోటి విరాళాల దాతలకు ఒకరోజు ఉదయాస్తమానసేవ దర్శనం!

## ప్రయోజనాలు హర్షణీయమంటున్న దాతలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అల వైకుంఠంలోని శ్రీమహావిష్ణువే ఇల కలియుగవైకుంఠంలో శ్రీవేంకటేశ్వరునిగా అవతరించి, భక్తుల కోర్కెలను నెరవేర్చుతున్నాడు. రోజురోజుకూ ఏడకొండలస్వామి దర్శనానికి భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరిగిపోతుంటంతో క్షణకాలం దివ్యమంగళరూపాన్ని దర్శనం చేసుకుంటేనే భక్తులు తన్మయత్వంతో పులకించిపోతారు. అలాంటిది ఏకంగా తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు జరిగే ఆర్జితసేవలన్నిటిలో పాల్గొనే భాగ్యం కలిగితే ఆ భక్తుల ఆనందానికి అవధుల్లేవు. ఇప్పుడు అలాంటి సేవ దాతలైన భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం యాజమాన్యం కల్పిస్తోంది. ఇందుకు దాతలు కోటి రూపాయలు విరాళాలిస్తే శనివారం నుంచి గురువారం వరకు రోజంతా ఆలయంలోపల మూల విరాట్టు వద్ద జరిగే సుప్రభాతసేవ, తోమాల ,అర్చన, ప్రోటోకాల్ విఐపి బ్రేక్, సంపంగి ప్రాకారంలో కల్యాణోత్సవం, ఆలయం వెలుపల నిర్వహించే ఆర్జిత బ్రహ్మోత్సవం, వసంతోత్సవం, డోలోత్సవం, సహస్రదీపాలంకార"ఈ సేవల్లో పాల్గొనే భాగ్యం అవకాశం కల్పించింది. 20 ఏళ్ళ పాటు దాతలకుఈ సౌకర్యం లభిస్తుంది. ఏడాదిలో ఒకరోజు దాతతోబాటు ఆరుమంది భక్తులకు ఆలయంలో రోజంతా జరిగే సేవల్లో పాల్గొనే ఈ మహద్భాగ్యం లభిస్తుంది. భక్తులకు పట్టు కండువా, పట్టురవికె, ఒక పెద్ద లడ్డు, 25 చిన్నల డ్డూలు, 5వడలు బహుమానంగా అందిస్తారు. ఇలా వచ్చిన నిధులతో తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయం వైద్యశాలను సూపర్‌స్పెషాలిటీగా నిర్మించేందుకు. పేదచిన్నారుల గుండె శస్త్రచికిత్సలు, గుండె మార్పిడి వంటి అత్యాధునికమైన వైద్యం ఉచితంగా అందించేందుకు వినియోగిస్తుంది. టిటిడి వద్ద 300వరకు ఉదయాస్తమాన సేవ టిక్కెట్లు అందుబాటులో వున్నాయి. నిజంగా దాతలు పేద చిన్నారుల ప్రాణదాతలుగా నిలిచిపోతారు.

వార్త

రాజకీయాలలో ఆత్మహత్యలు తప్ప హత్యలు ఉండవు.
-జాన్ లాసెటర్

-జలగం వెంగళరావు

# కాలుష్యమేఘాలు!

కాలుష్యనివారణకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆచరణయోగ్యం కాని విధానాలతో ప్రయోగాలు చేస్తూ రోజురోజుకు సమస్యను జటిలం చేస్తున్నాయి.ఫలితంగా పర్యావరణం విషతుల్యంగా మారుతున్నది.దేశవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు అనేక వ్యాధులకు లోనవుతున్నారు. మరెందరో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి మంచానికే పరిమితమై అసువులు బాస్తున్నారు. కాలుష్యమేఘాలు అంతకంతకు కమ్ముకోవడం ఆందోళన కలిగిస్తున్నది. నగరాల పరిస్థితి రోజురోజుకు మరింత దారుణంగా తయారవుతున్నది. వాయు, నీటికాలుష్యం నగర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. మరొకపక్క రోజు రోజుకు గ్రామాల నుండి నగరాలకు వలస వచ్చేవారు ఎక్కువ కావడం సమస్యను మరింత జటిలం చేస్తున్నది. ఇక మురికివాడల నిర్మూలనకు పాలకులు ఎంత ప్రయత్నం చేస్తున్నా మరొకపక్క కొత్తకొత్తవి పుట్టుకు వస్తూనే ఉన్నాయి. స్వచ్ఛభారత్ పేరుతో కేంద్రం దేశంలో పరిశుభ్రతను ఒక ఉద్యమంలా చేపడుతున్నాసాక్షాత్తు దేశరాజధాని ఢిల్లీతోపాటు ఇరవై రెండు నగరాలు మురికి వాడల జాబితాలో చేరడం దురదృష్టకరం. ప్రపంచ వ్యాప్తంగా గుర్తించిన ముప్పైకాలుష్య పీడిత నగరాలలో ఇరవైరెండు భారతదేశంలోనే ఉన్నాయి. అత్యంత కాలుష్యపీడిత రాజధాని నగరంగా ఢిల్లీ అగ్రస్థానంలో ఉంది. వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్-2020 పేరిట ఒక సంస్థ రూపొందించిన ఆ నివేదిక గతంలో ప్రపంచవ్యాప్తంగా విడుదలై విస్తుపోయే విషయాలు వెల్లడించింది.ఢిల్లీ వాయుకాలుష్యం రానురాను పెరిగిపోతున్నదనే విషయాన్ని స్పష్టం చేసింది. ఢిల్లీ వాయువు నాణ్యత 2019 కంటే ఆ మరుసటి యేడాది 15 శాతం పెరిగింది. దేశంలో ఆరుమెట్రో నగరాలు ఢిల్లీ, కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, ముంబయి, హైదరాబాద్‌లలో జరిపిన సర్వేలలో విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. నీటి, గాలి నాణ్యత, వాతావరణంలో మార్పులు, అటవీ విస్తీర్ణం, చెత్తనిర్వహణ తదితర అంశాలపై జరిపిన ఆ సర్వేలో వాయు కాలుష్యం నగరజీవి ఊపిరితిత్తులకు పోట్లుపొడుస్తుందనే విషయం వెలుగుచూసింది. కొన్ని నగరాల్లో వాయుకాలుష్యం పరిమితికి మించి తీవ్రస్థాయిలో ఉన్నట్లుగా బయటపడింది. ఇంకొన్ని నగరాల్లో పారిశ్రామిక కాలుష్యం అగ్రస్థానంలో ఉంది. హైదరాబాద్ నగరంలో నీటి, వాయుకాలుష్యంతో పాటు నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో ధూళికణాలు అధికంగా ఉన్నట్లు బయటపడింది. ఇక వాహనకాలుష్య పరిస్థితి పరిమితులు దాటిపోయింది. హైదరాబాద్ నగర శివారులోని పరిశ్రమలు,గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఆపు లేకుండాపోతున్నది. దాదాపు నాలుగైదు దశాబ్దాలుగా కొనసాగుతున్న మూసీ ప్రక్షాళన ఇంకా ఒక కొలిక్కిరాలేదు. ఇప్పటికీ కొన్ని పరిశ్రమలు మూసీలో వదులుతున్న పారిశ్రామిక వ్యర్థాలు పర్యావరణానికి ప్రమాదకరంగా పరిణమిస్తున్నాయి.ఒకనాడు తాగునీరు అందించిన అనేక నీటి వనరులు ఇప్పుడు పూర్తిస్థాయిలో కాలుష్య కాసారంగా మారి వెదజల్లుతున్న దుర్వాసనలు చుట్టు పక్కల ప్రాంతాల వారికి తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇక హైదరాబాద్ నగరమే కాదు దేశంలోని అనేక నగరాల్లో వాహన కాలుష్యం అదుపుతప్పుతున్నది. వాహన కాలుష్యాన్ని నివారించేందుకు అధికారులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడంలేదు. ఎప్పటికప్పుడు చట్టాలు మారుస్తున్నా,జరిమానాలు విధిస్తున్నా వాహన కాలుష్యం మాత్రం అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతున్నది. వాస్తవంగా 1993లో మొదటిసారిగా వాహన కాలుష్య నియంత్రణకు కాలుష్య నియంత్రణ మండలి ఎసిబిని ఏర్పాటు చేశారు.అప్పటి నుంచి అధికారుల మీద అధికారులను నియమిస్తున్నా, నిబంధనలను రూపొందిస్తున్నా, మార్పులు చేస్తున్నా ఆశించిన ఫలితాలు రావడం లేదు. చట్టాలన్నీ కాగితాలకే పరిమితమవుతున్నాయి. ఫలితంగా వాతావరణంలో కార్బన్ మోనాక్సైడ్, నైట్రిక్ ఆక్సైడ్,దుమ్ముధూళి పెరిగిపోతున్నది. వాహనాల సంఖ్య పెరిగే కొద్దీపర్యావరణం అంతా కలుషితమైపోతున్నది. పెట్రోలు లాంటిఇంధనాలలో జరుగుతున్న కల్తీ ఈ కాలుష్యాన్ని మరింత పెంచిపోషిస్తున్నది. ఈ కల్తీని నిరోధించేందుకు అధికారగణం తీసుకుంటున్న చర్యలు ఫలితాలు ఇవ్వడంలేదు. మొత్తంమీద తీవ్రస్థాయిలో వెలువడుతున్న వాయుకాలుష్యంతో పర్యావరణం విషతుల్యమై ప్రజలు అనేక వ్యాధులబారిన పడుతున్నారు.భారత్‌లోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కాలుష్యం తీవ్రసమస్యగా తయారవుతున్నది. వాయుకాలుష్యం వల్ల ప్రపంచవ్యాప్తంగా యేటా దాదాపు తొంభైలక్షల వరకు అర్ధాంతర మరణాలు సంభవిస్తున్నట్లు అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. అల్పాదాయ, మధ్యాదాయ దేశాలకు ఈ కాలుష్య ప్రభావం తీవ్రంగా ఉంది. అంతకుముందు ఒక విశ్వవిద్యాలయానికి చెందిన పరిశోధన శాస్త్రజ్ఞులు చేసిన అధ్యయనంలో భారత్ 132 దేశాలకంటే అట్టడుగున్నున్నట్లు బయటపడింది. భారత్‌లో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికంటే ఐదురెట్లు అధికంగా ఉంది. శ్వాసకోశ సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేకవ్యాధులకు కారణమవుతున్నది. ప్రత్యేకించి భావితరం బాలబాలికల బతుకుదీపాలను కాలుష్యం చిదిమేస్తున్నట్లు వెల్లడయింది. అయిదేళ్లలోపు బాలబాలి కల్లో పద్నాలుగుశాతం శ్వాససంబంధిత వ్యాధులకు చికిత్స పొందుతూ ఆస్పత్రుల్లోనే కన్నుమూస్తున్నారు.వాయుకాలుష్యం మంచి కొలెస్ట్రాల్‌ను చెడు కొలెస్ట్రాల్‌గా మారుస్తూ గుండెజబ్బులకు, పక్షవాతానికి, ఊపిరితిత్తుల కేన్సర్‌కు మూలం అవుతున్నది. ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ కాలుష్యభూతాన్ని నియంత్రించాల్సిన అవసరం ఉంది. అన్నింటికంటే ముఖ్యంగా పర్యావరణం పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కృషి జరగాలి.



వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.

సామ్ లెవన్‌సన్



పాలకులు సాధారణంగా ప్రజల వంటివారు కారు. పాలకులు మంచివారైతే ప్రజలు కూడా మంచివారుగా ఉంటారు.

చాణక్యుడు

## ప్రజావాక్కు



### చైనాని వదలని కరోనా భూతం

కరోనా మహమ్మారి తాను మూడేళ్ల క్రితం తొలుత ఉనికిలోకి వచ్చిన దేశం చైనాని ఇంకా వీడిపోవడం లేదు. ప్రపంచదేశాల్ని రెండేళ్లు పట్టిపీడించిన మహమ్మారి ప్రస్తుతానికి అన్ని చోట్లా అదుపులోనే ఉన్నా చైనాలో మాత్రం వేలకొద్దీ కేసులు ఇప్పటికీ నమోదవుతున్నాయి. మిగతా దేశాలు కరోనాతో సహజీవనం అన్న లైన్‌లో దాన్నిఎదుర్కోగా చైనా మాత్రం దాన్ని ఢీకొట్టడం అన్నలైన్ తీసుకుంది. జీరో కొవిడ్ విధానం అమలు చేస్తూ అందులో భాగంగా పెద్దఎత్తున టెస్టింగ్ చేయడం, లాక్‌డౌన్‌లు అమలు చేయడంలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తోంది. బహుశా ఆ విధానం సరైనది కాదు. తాత్కాలికంగా బాగా పనిచేసిన విధానాన్ని దీర్ఘకాలికంగా అమలు చేయడంవల్ల నష్టమే ఎక్కువ. నెలల తరబడి లక్షలాది మంది ఇళ్లు దాటలేని స్థితిలోనే ఉండడం,ఆర్థికంగానే కాకుండా ఆరోగ్యపరంగా కూడా చిక్కుల్ని తెస్తుంది.మిగతా దేశాలు భిన్నమైన విధానం పాటించడం వల్ల ప్రజల్లో వైరస్‌చెలామణి అయి తన ప్రభావాన్ని కోల్పోయింది.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఉద్యోగులంటే చులకన భావం తగదు!

అవసరమైతే కాళ్లు పట్టుకునే నైపుణ్యం ఉండాలని సీనియర్ మంత్రి బొత్స సత్యనారాయణ ఉద్యోగులకు సూచించడం వారి అధికార దురహంకారానికి అద్దంపడుతున్నది. ఉద్యోగుల్లో మంత్రిగారికంటే ఉన్నత విద్యావంతులుంటారు.వారి మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యలు చేయడం మంత్రులకు తగదు. మంత్రులు ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు వారిసొంత డబ్బులు ఇవ్వడంలేదు.ప్రజలు చెల్లించినపన్నుల నుంచి ఇస్తున్నారు. ఆ ఇచ్చే వేతనాలు ఎప్పుడు వస్తాయో తెలి యదు. డి.ఎ బకాయిలు పేరుకుపోతున్నాయి. బాధ్యతారాహిత్యపాలనతో ఉద్యోగులకు నీతులుచెప్పే నైతికహక్కు కోల్పోయారు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### స్పష్టత లేని జనసేన!

రానున్న ఎన్నికల్లో తన వ్యూహంపై జనసేన పార్టీకి స్పష్టత లేనట్లు అర్థమవుతుంది. ప్రభుత్వవ్యతిరేక ఓటు చీలనీయమన్నారు.నాకే అధికారం ఇవ్వమని తాజాగా కోరుతున్నారు. ఇప్పుడు రాష్ట్రంలో పూర్తికాలం పనిచేస్తున్న ప్రతిపక్షం గత ఎన్నికల్లో ఒంటరిగా బరిలోకిదిగి నలభైశాతం ఓట్లు సాధించిన విషయం పవన్ కళ్యాణ్‌కు తెలియనిది కాదు.ప్రధాని రోడ్ మ్యాప్ కోసం ఎదురు చూస్తున్నామని చెప్పి, ఇప్పుడు బిజెపి సహకారం అవసరం లేదన్నట్లు మాట్లాడుతున్నారు. నిలకడలేని ఆలోచనలతో ప్రజావిశ్వాసం పొందలేరు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వైట్‌పేపర్ రివల్యూషన్

చైనీయులు దేశంలో తమకు ఏమాత్రం స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లేవనిచెప్పేందుకు అనుసరిస్తున్నవైట్‌పేపర్ రివల్యూషన్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంది. చైనాలో కొవిడ్‌ను కట్టడి చేసేందుకు జిన్‌పింగ్ ప్రభుత్వంతీసుకువచ్చిన జీరోకొవిడ్ పాలసీని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.అక్కడివిద్యార్థులు, యువత ప్రభుత్వ తీరుకు నిరసనగా తెల్ల కాగితాలను ప్రదర్శిస్తూ నిరసనకు దిగుతున్నారు. కొవిడ్‌ను కట్టడి చేసేందుకు ఇళ్లకు తాళాలు వేసి నిర్బంధం చేసిన కారణంగా అక్కడి ఒక బహుళ అంతస్తుల భవనంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 10మంది ప్రాణాలు కోల్పోవడం విచారకరం. అక్కడి వాస్తవ పరిస్థితులను ప్రపంచానికి తెలియచేయడానికి ప్రయత్నిస్తున్న విదేశీ మీడియా ప్రతినిధులను తిట్టికొట్టి వేధించడం, తిప్పి పంపడం వంటి చర్యలు దారుణం. నిరసనకారుల హక్కులను కాలరాస్తూ వారిపై ఉక్కుపాదం మోపడాన్ని ఐక్యరాజ్యసమితి అడ్డుకోవాలి.

- చల్లాచంద్రశేఖర్ రెడ్డి కలువాయి, నెల్లూరుజిల్లా

### వెయ్యినోటు ముద్రించాలి

2016లో నోట్లరద్దులో భాగంగా రద్దుఅయిన వెయ్యి రూపాయల నోటుని ఇప్పటివరకు ప్రభుత్వం తిరిగి ముద్రించకపోవడం ప్రజలకి అసౌకర్యం కలిగిస్తోంది. రద్దు చేసిన ఐదు వందల నోటుతోపాటు కొత్తగా రెండు వేల నోటుని వెంటనే ముద్రించినప్పటికీ వెయ్యినోటుని మాత్రంప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు విడుదల చేయలేకపోయిందో అర్థం కావడం లేదు. గత రెండేళ్ల క్రితమే రెండువేల నోటుని ముద్రించడం ఆపేశామని రిజర్వు బ్యాంక్ ప్రకటించింది. వెయ్యి నోటు చెలామణిలో లేక అనేక వ్యాపారలావాదేవీల్లో ప్రజలు చాలారకాల ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ప్రజల కనీస అవసరాల్ని దృష్టిలో పెట్టుకుని కేంద్రప్రభుత్వం వెంటనే కొత్త వెయ్యి రూపాయల నోటుని తయారు చేసి విడుదల చేయాలి.

-పసునూరి శ్రీనివాస్,మెట్‌పల్లి, జగిత్యాలజిల్లా

### భర్తీ చేయకుండా బదలీలా?

రాష్ట్ర హైకోర్టులోఇప్పటికే ఆరుగురు న్యాయమూర్తుల పోస్టులు భర్తీ చేయవలసి ఉండగా ఇద్దరు న్యాయమూర్తులను ఆకస్మాత్తుగా బదలీ చేయడం ఆశ్చర్యంగా ఉంది. నిజానికి రాష్ట్ర హైకోర్టులో వ్యాజ్యాలు అనూహ్యంగా పెరిగిపోతున్నాయి. ఆపైన కోర్టుతీర్పుల ఉల్లంఘన కేసులు నాలుగువేల పైమాటే! వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే ఈ విధంగా ఆకస్మిక బదలీలు చేయడం సరైన నిర్ణయంకాదు. పారదర్శకత లేని నిర్ణయాలతో వ్యవస్థలపై ప్రజల విశ్వాసం సన్నగిల్లుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పటిష్టమైన ఎన్నికల సంస్కరణలే శరణ్యం

భారతదేశంలో అత్యంతకీలకమైన బాధ్యతలు కల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌లు స్వతంత్రంగా వ్యవహరించడానికి పని చేయడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకానికి కొలీజి యం వ్యవస్థ ఉన్నట్లుగానే ఎన్నికల కమిషనర్లను నియమించడా నికి ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఎన్నికల కమిషన్‌పై వస్తున్న ఆరోపణలకి స్వస్తి పలకడంతోపాటు ఆ వ్యవస్థ మరింత పారదర్శకంగా పనిచేసే అవకాశం కల్పించినట్లు అవుతుంది. మహాకవి ఆరుద్ర చెప్పినట్లు భారతదేశ రాజకీయాలు మేడిపండు లాంటివి కాబట్టి మేడిపండు లాంటి రాజకీయాల నుండి మేలిమి ఆశించడం దురాశ అవుతుందేమో.



డాక్టర్ తిరునహరి శేషు

భారతదేశం లాంటి ఒక అతిపెద్ద ప్రజాస్వామిక దేశానికి ఎన్నికలను నిర్వహించడానికి ఎన్నికలను నియంత్రించడానికి రాజ్యాంగబద్ధమైన ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్‌ని ఏర్పాటు చేసినవారు 324 ఆర్టికల్ ద్వారా 1950లో ఏర్పాటైన భారత ఎన్నికల కమిషన్ ఇప్పటివరకు 17 పర్యాయాలు లోక్‌సభ ఎన్నికలను రాష్ట్రాల శాసనసభ ఎన్నికలతో పాటు అనేక ఇతర ఎన్నికలను నిర్వహించింది. 1952 నుండి ఇప్పటివరకు భారత ఎన్నికల కమిషన్‌కి 25మంది ప్రధాన ఎన్నికల కమిషనర్లుగా వ్యవహరించారు.1989 వరకు ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఎన్నికల కమిషన్ తరువాత ప్రధాన ఎన్నికల కమిషనర్‌తోపాటు మరో ఇద్దరు కమిషనర్లను నియమిస్తున్నారు. 72 సంవత్సరాల భారత ఎన్నికల కమిషన్ చరిత్రలో ఎన్నికల నిర్వహణలో ఎన్నికల కమిషన్‌పైన ఎన్నికల ప్రధాన కమిషనర్లపైన అనేక రకాల ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. ఎన్నికలను పారదర్శకంగా నిబంధనల మేరకు నిర్వహించడంలో ఎన్నికల కమిషన్ విఫలమవుతుందని అధికారంలో ఉన్న పార్టీకి అనుకూలంగా నిర్ణయాలు తీసుకుని ఎన్నికల తేదీలను నిర్ణయిస్తుందనే ప్రధానమైన ఆరోపణలను ఎన్నికల కమిషన్ ఎదుర్కొంటుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలు తమకి అనుకూలంగా వ్యవహరించే అధికారులను ఎన్నికల కమిషనర్లుగా నియమిస్తున్నారనే ఆరోపణలు ఉన్న నేపథ్యంలో భారత ఎన్నికల కమిషన్‌కి కమిషనర్లను నియమించడానికి ఒక స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యవస్థను ఏర్పాటు చేయాలనే పిటిషన్‌పైన కెఎం జోసెఫ్ ఆధ్వర్యంలో ఐదుగురు సభ్యులుగల సుప్రీంధర్మాసనంలో వాదనలు జరుగుతున్న సందర్భంలోనే ఎన్నికల కమిషనర్‌గా అరుణ్ గోయల్‌ని నియమించడం ఆ నియామకంపై సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేయడంతో మరోసారి ఎన్నికల కమిషనర్ల నియామకంపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన సంస్థలు పారదర్శకంగా ప్రభుత్వాల ఒత్తిడికి లోను కాకుండా నిష్పక్షపాతంగా స్వయం ప్రతిపత్తితో పనిచేసినప్పుడే ఆయా సంస్థల గౌరవం పెరుగుతుంది.రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన ఆర్థికసంఘం ఎన్నికల కమిషన్ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అంతరాష్ట్ర మండలి మహిళా కమిషన్‌సుప్రీంకోర్టు లాంటి సంస్థలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీల కనుసన్నలలో వారి ప్రయోజనాలు కాపాడటానికి పనిచేస్తున్నాయనే ఆరోపణలు గతంలో అనేక సందర్భాలలో వస్తూనే ఉన్నాయి. రాజ్యాంగబద్ధమైన ఈ సంస్థలు నిష్పక్షపాతంగా రాజ్యాంగం కల్పించిన అధికారంతో పని చేసినప్పుడు సమాఖ్యస్ఫూర్తికి ప్రమాదం ఏర్పడదు. అలాగే ఆయా సంస్థలు ఔన్నత్యం ఇనుమడిస్తుంది. ప్రజాస్వామిక దేశాలలో ఎన్నికల ద్వారానే ప్రభుత్వాలు ఏర్పడతాయి. కాబట్టి ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధమైన సంస్థలు ఏవిధమైన ఆరోపణలకి తావు లేకుండా ఎన్నికలు నిర్వహించడమే కాదు నిష్పక్షపాతంగా తన విధులను నిర్వర్తించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉంది. పార్టీల ప్రభావాలకు దూరంగా పనిచేసినప్పుడే బహుళ పార్టీ వ్యవస్థ ఉన్న మనలాంటి దేశంలో ఎన్నికలు సక్రమంగా నిర్వహించబడతాయి. భారత ఎన్నికల కమిషన్‌కి 10వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా వ్యవహరించిన టిఎన్ శేషన్ ఎన్నికల సంస్కరణలను తీసుకురావడంలోనూ ఎన్నికలకమిషన్‌కి ఒక ప్రత్యేకమైన గుర్తింపు తీసుకురావడంలోనూ తనదైన ముద్రవేశారు అనే చెప్పాలి. మూడు దశాబ్దాలక్రితం ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా తాను తీసుకొచ్చిన



అనేక ఎన్నికల సంస్కరణలు రాజకీయ పార్టీలలో రాజకీయ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాయి అనటంలో అతిశయోక్తి లేదు. ఓటర్ ఐడికార్డు అనుమతి లేకుండా గోడలపై రాయడం, మైకులు వాడటంపై నిషేధం. ఎన్నికలలో ఖర్చుకి పరిమితి విధించడం మతపరమైన ప్రదేశాలలో, విద్యాసంస్థలలో ఎన్నికల ప్రచారంపై నిషేధం సంస్థాగత ఎన్నికలు నిర్వహించని పార్టీల గుర్తింపు రద్దు లాంటి సంస్కరణలు భారతదేశ ఎన్నికల విధానంలో కొంత మేరకు ప్రక్షాళన జరిగిందనే చెప్పాలి. భారత ఎన్నికల కమిషన్ చరిత్రలో టిఎన్ శేషన్ తీసుకువచ్చినా సంస్కరణలు తన తరువాత ప్రధాన ఎన్నికల కమిషనర్లుగా వ్యవహరించిన ఎంఎస్‌గిల్ జేఎం లింగ్డో టిఎస్ కృష్ణమూర్తిలు కూడా అమలు చేశారు. ప్రస్తుతం ఎన్నికల ప్రధాన కమిషనర్, కమిషనర్ల నియామక ప్రక్రియపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా ఎన్నికల కమిషన్‌కి శేషన్ లాంటి ఒక ప్రధాన ఎన్నికల కమిషనర్ కావాలని వ్యాఖ్యానించిందంటే ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా టిఎన్ శేషన్ ఎంత సమర్ధవంతంగా నిజాయితీగా పనిచేశారో అర్థంచేసుకోవచ్చు. దరిదాపు80 కోట్లకుపైగా ఓటర్లు ఉన్న భారతదేశం లాంటిఅతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల నిర్వహణ అంత తేలికైనవిషయం కాదు. ఎన్నికలను పారదర్శకంగా సమర్థవంతంగా నిర్వహించడానికి ఎన్నికల కమిషన్ మరిన్ని కఠినమైన సంస్కరణలు తీసుకురావలసిన అవసరం ఉందనే భావనవ్యక్తం అవుతుంది. ముఖ్యంగా ఓటర్ల నమోదులో జరుగుతున్న అవకతవకలు ఎన్నికల సమయంలో పార్టీలు అభ్యర్థులు నిబంధనలను అతిక్రమించి పెడుతున్న ఖర్చుని ఓటర్లకి పంచుతున్న మద్యం, డబ్బులను నియంత్రించడంలో ఓటర్లను ఆకర్షించడానికి వివిధ రూపాలలో పెడుతున్న ప్రలోభాలను అసాధ్యమైన హామీలను ఇవ్వడం లాంటి విషయాలలో కేంద్ర ఎన్నికల సంఘం మరిన్ని సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. తెలంగాణ రాష్ట్రంలోఇటీవల జరిగిన మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టడానికి ఒక పార్టీ ఐదువేల రూపాయలు, మరొకపార్టీ నాలుగువేల రూపాయలు ఓటర్లకు పంచిందని పార్టీలు ఇచ్చిన డబ్బులు తీసుకున్నామని ప్రచార మాధ్యమాల సాక్షిగా ప్రజలు చెపుతున్నా ఆ పార్టీలపై చర్యలు చేపట్టలేని ఆచేతన స్థితిలో ఎన్నికల కమిషన్ ఉండిపోయిందనే భావన సామాన్య ప్రజలలో కలుగుతుంది. కాబట్టి ప్రస్తుతం ఉన్న నిబంధనలను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి పౌర సమాజం ఆశిస్తున్న విధంగా ఎన్నికల సమయంలో పార్టీలు, అభ్యర్థులు ఇస్తున్న హామీలను ప్రలోభాలను నియంత్రించడానికి కొత్త సంస్కరణలు తీసుకురావడానికి ఎన్నికల కమిషన్ కమిషనర్లు స్వతంత్రంగా రాజకీయాలకు అతీతంగా పనిచేయాలి. దేశంలో తరచూ ఎన్నికలు జరగడం వలన ఎన్నికల నిర్వహణప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుంది.కాబట్టి కేంద్ర ప్రభుత్వం జమిలి ఎన్నికల విధానాన్ని ప్రతిపాదిస్తుంది. అయితే ఈ జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఎన్నికల నిర్వహణ సంస్కరణలను తీసుకొచ్చే బాధ్యత ఎన్నికల కమిషన్‌దే. ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా పారదర్శకంగా పనిచేయాలన్నా, నిబంధనలను కఠినంగా అమలు చేయాలన్నా సుప్రీంకోర్టు భావిస్తున్నట్లుగా కమిషనర్ల ఎంపిక విధానంలో మార్పులు చేయాల్సిన అవసరంఉంది. రాయ్‌బరేలి లోక్‌సభ స్థానంలో ఇందిరాగాంధీపై పోటీ చేసి ఓడిపోయిన రాజ్ నారాయణ ఇందిరాగాంధీ ఓటర్లను ప్రలోభపెట్టి గెలిచింది కాబట్టి తన ఎన్నికను రద్దు చేయాలని అలహాబాద్ హైకోర్టుకి వెళ్లిన సందర్భంలో అలహాబాద్ హైకోర్టు అప్పటి ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ ఎన్నికను రద్దుచేస్తూ రాజ్ నారాయణ గెలిచినట్టుగా తీర్పునివ్వడంతోపాటు ఇందిరాగాంధీ ఆరు సంవత్సరాల పాటు ఏ ఎన్నికలలో పోటీ చేయరాదని తీర్పుని ఇవ్వడం జరిగింది.ఇప్పుడు సుప్రీంకోర్టు ధర్మాసనం కూడా అదే ప్రశ్నను లేవనెత్తుతుంది. ప్రధానమంత్రితో ఎన్నికల కమిషన్ తలపడే సందర్భం వస్తే ప్రధానిపై ఆరోపణలు వస్తే ప్రధాన ఎన్నికల కమిషనర్ చర్యలు తీసుకోగలరా?భారతదేశంలో అత్యంతకీలకమైన బాధ్యతలు కల సుప్రీం కోర్టు ఎన్నికల కమిషన్‌లు స్వతంత్రంగా వ్యవహరించడానికి పని చేయడానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకానికి కొలీజియం వ్యవస్థ ఉన్నట్లుగానే ఎన్నికల కమిషనర్లను నియమించడానికి ఒక స్వతంత్ర వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఎన్నికల కమిషన్‌పై వస్తున్న ఆరోపణలకి స్వస్తి పలకడంతోపాటు ఆ వ్యవస్థ మరింత పారదర్శకంగా పనిచేసే అవకాశం కల్పించినట్లు అవుతుంది. మహాకవి ఆరుద్ర చెప్పినట్లు భారతదేశ రాజకీయాలు మేడిపండు లాంటివి కాబట్టి మేడిపండు లాంటి రాజకీయాల నుండి మేలిమి ఆశించడం దురాశ అవుతుందేమో. ●

# అమెరికాతో పోటీపడుతున్న ఉత్తర కొరియా

కనుమ ఎల్లారెడ్డి

ఉత్తర కొరియా ఇది గతంలో రష్యా ఆధీనంలో ఉండేది. 1948 సెప్టెంబర్ 9న కమ్యూనిస్ట్ రాజ్యాంగా గుర్తింపు పొందింది. విశ్వంలోనే అన్నీ రాజ్యాల కన్నా ఇటీవల ఉత్తరకొరియా అణుపరీక్షలు అన్ని దేశాలను కలవరపెడుతున్నాయి. అయితే అమెరికా ఎటువంటి కలవరపాటుకు గురికాలేదు. కాదు కూడా. ఎన్నో మార్లు ఉత్తర కొరియాను అణువిషయంలో ప్రశ్నించిన సరైన సమాధానం ఇవ్వని పరిస్థితి. అంటే ఒక దేశం అదుపు ఆజ్ఞలలో ఉండడం అనే ధోరణి కానవస్తోంది. ఇక్కడ అమెరికా తలచుకుంటే ఉత్తర కొరియాను ఉఫ్ మని ఊదిపారేస్తుంది. కానీ యుద్ధం, బెదిరింపులు మా లక్ష్యం కాదు అనే మిషతో అమెరికా ఉంది. ఉత్తర కొరియా కంటే భయంకరమైన సామర్థ్యం ఉన్న క్షిపణులు, అణుబాంబులు అగ్రరాజ్యం సొంతం. ఉట్టి బాహాట ప్రకటనలు ఆదేశం చేయదు. ఉత్తరకొరియా శక్తివంతమైన హ్వాసాంగ్-17 పరీక్ష విజయవంతం అయిందని చంకలు గుద్దుకుంటోంది. దానిని మించిన క్షిపణులు అమెరికా వద్ద ఉన్నాయి. అందుకే అమెరికా వేచి చూస్తోంది. ఇలాగే రెచ్చిపోతే మాత్రం ఉత్తరకొరియా తీవ్రంగా దెబ్బతినవలసి వస్తుంది. అటువంటి పరిస్థితి రాకూడదని అమెరికా నిర్ణయం ఉత్తర కొరియాను ఒక చూపు చూడాలంటే అమెరికాకు ఎంతో సమయం, కాలం పట్టదు. ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్ యుద్ధంవల్ల పరిస్థితులు దారుణంగా తయారైనాయి. రేపు ఉత్తరకొరియా దండెత్తితే ప్రపంచమే అతలాకుతలం అవుతుంది. అందుకే అమెరికా, ఉత్తరకొరియా పట్ల సంయమనంతో వ్యవహరిస్తోంది. అది తెలియక ఉత్తరకొరియా అనేక బాలిస్టిక్ క్షిపణులు పరీక్షలు జరిపి అవి విజయవంతం అయితే మాకు ఎదురులేదు అని పరోక్షంగా అమెరికాను ఉద్దేశించి ఈ ప్రకటనలు చేశారు. ఉత్తర కొరియా వెనుక చైనా హస్తం కూడా ఉన్నట్లు దౌత్యకమవుతోంది. ఇది కాదనలేని సత్యం.



చైనా, ఉత్తరకొరియాను బాగా ప్రోత్సహించడం చేస్తోంది. అందుకు ఉత్తరకొరియా పేట్రేగిపోతోంది. ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా ఉండాలంటే 'యావ' ఉత్తరకొరియాకు ఎక్కువగా ఉన్నట్లు ఉంది. ఉత్తరకొరియా ఏ దేశానికి భయపడని రీతిలో ఆ దేశ శాస్త్రవేత్తలు ఐ.సి.బి.యం క్షిపణి ప్రయోగం అనగా ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి. భూమి ఆధారిత అణు సాయుధ క్షిపణి దాదాపు 5,600కి.మీ పరిధికలిగి ఉంది. ఇది చూసుకునే ఉత్తరకొరియా పేట్రేగిపోతోంది.ప్రస్తుతం విశ్వంలో ఈ క్షిపణులు ఉండేది రష్యా,చైనాలకు మాత్రమేఉన్నాయి. కాకపోతే ఈ క్షిపణి అమెరికాపై ప్రయోగించే సాహసం ఉత్తరకొరియా చేయకపోవచ్చు. ఒకవేళ చేసినా తదనంతర పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయి.ఇది చరిత్ర చెప్పేసత్యం. రెండవ ప్రపంచ యుద్ధంలో అమెరికాలోని పెరల్ హార్బర్‌ను నాశనం చేసిన జపాన్ తదుపరి ఏమైందో అందరికి తెలిసిందే. హిరోషిమా, నాగసాకి భస్మీపటలం అయిపోయాయి.అందుకు ఉత్తరకొరియా జంకవచ్చు. మంచి సామర్థ్యం ఉన్న బాలిస్టిక్ క్షిపణిని తయారు చేసిన తమ దేశ శాస్త్రవేత్తలకు పదోన్నతులు ఇవ్వడం, వారి వేతనాలు పెంచడం అనేది ఆ దేశ స్థాయిని బట్టి ఉంటుంది. మంచిదే దేశ రక్షణకు, దేశ సార్వభౌమత్వం, దేశ గౌరవం కాపాడుకోవాలనే ఉత్తర కొరియా ఉండవచ్చు. ఈ దిశలో ఒక బలమైన దృఢమైన సైన్యం తయారు చేస్తున్నాం అని కిమ్ చెప్పడం గమనార్హం. ఇక అగ్రరాజ్యం మాపై కన్నెత్తి కూడా చూడదు అని ఉత్తర కొరియా తెలిపింది. ఉత్తరకొరియా,చైనా ఏరకమైన, ఎన్ని అణు పరీక్షలు జరిపినా అగ్రదేశం తొణకదు. మీరు చెప్పి చేస్తుంటే అది వేచి చూసి దెబ్బతీస్తుంది. ముందు హెచ్చరిక చేస్తుంది. వినకపోతే ఆదేశాలు కష్టాలలో పడవలసిందే. ఆర్థికంగా కూడా ఆయా దేశాలు నష్టపోవచ్చు. ఆ దేశాలు అస్థిరతకు కూడా గురి కావచ్చు. అమెరికా చేసే పని ఇదే. ఇలా అన్ని దేశాలపై దాడి దాని లక్ష్యంకాదు.విధానం కాదు. ప్రతి దేశం సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలి. శాంతికోసం, విశ్వకళ్యాణం కోసం చేసే అణు పరీక్షలు మేము కాదనలేం.అయితే రెచ్చగొట్టే ధోరణి విజృంభిస్తే ఆ దేశం ప్రపంచ పటంలో నుంచి అదృశ్యం కావలసిందే. ఈ విషయాలు దేశాలు గ్రహించాలి. ●

# రోగనిర్ధారణ పరీక్షల దోపిడీని నియంత్రించేదెవరు?

లకావత్ చిరంజీవి నాయక్

ప్రైవేట్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులు ఉన్నదే దోచుకునేందుకు అన్న చందంగా రోజురోజుకు అందిన కాడికి దండుకుంటున్నారు. కొంచెం ఆరోగ్యం బాగోలేక ఆస్పత్రులకు వెళ్తేచాలు జేబుకు చిల్లుపడుతోంది. అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రైవేట్ టెస్టింగ్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు రెచ్చిపోతున్నాయి. కొన్ని చోట్ల వైద్యుల సూచనలు లేకుండానే స్కానింగ్‌లు, టెస్టులు చేసేస్తున్నారు. స్కానింగ్ సెంటర్లు, వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే స్కానింగ్ సెంటర్‌లో అమాయక ప్రజలను నిట్టనిలువునా ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజల దగ్గర నుండి వేలాది రూపాయలు అక్రమంగా, బహిరంగంగా వసూలు చేస్తున్నారు.ఆ దోపిడీని నియంత్రించడానికి చర్యలు తీసుకోవాలి. అనుమతులులేకుండా స్కానింగ్‌సెంటర్ల ఏర్పాటు, అధిక ఫీజులు వసూళ్లు! యధేచ్ఛగా కొనసాగుతున్న దందా! సిటీలో వైద్యారోగ్యశాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో స్కానింగ్ సెంటర్లకు అడ్డూఅదుపు లేకుండాపోతుంది. స్కానింగ్ సెంటర్లు, నర్సింగ్‌హోమ్స్ నిబంధనలను లెక్క చేయడం లేదు. అధికారులకు వీలున్నప్పుడు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఆయా సెంటర్ల మీద కేసులు నమోదు చేసి చేతులు దులుపుకుంటున్నారు. కొంత మంది సిబ్బంది స్కానింగ్ సెంటర్ల నిర్వాహకుల నుంచి ముడుపులు తీసుకొని వీటివైపు కన్నెత్తి చూడటం లేదు. స్కానింగ్ సెంటర్లు, డయాగ్నోస్టిక్ సెంటర్లకు రెన్యువల్ ఉండదు. స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్‌ల్లో ధరల పట్టికలను ప్రదర్శించకుండా రిఫరల్ డాక్టర్లకు కమిషన్లు ఇచ్చి అందినంత దోచేస్తున్నారు. ఆర్థికంగా ప్రజలు ఇబ్బందులు పడుతుంటే కొంతమంది స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు సిండికేట్‌గా మారి ధరలను పెంచారనే మాట అక్కడక్కడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ నియమ, నిబంధనల మేరకు ప్రజలకు సేవలందించాల్సిన ప్రైవేట్ ల్యాబ్‌లు, స్కానింగ్ సెంటర్లు, ఆస్పత్రులు అందినంత దోచుకుంటున్నాయి. ప్రభుత్వం ఎన్ని నిబంధనలు విధించినా సరే వారి దోపిడీ మాత్రం ఏమాత్రం ఆగడం లేదు. ప్రజల బలహీనతలను ఆసరాగా చేసుకొని ఈ దోపిడీ దందా భారీగానే సాగుతోంది. అవసరాన్ని బట్టి ధరలను పెంచేసి ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు. నగరాలలో, పట్టణాలలో, మండల కేంద్రంలోని, వీరి అవినీతికి అడ్డుఅదుపు లేకుండాపోతుంది. జ్వరాల సీజన్ ఉన్నప్పుడు ప్రజలను ముఖ్యంగా డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వివిధరకాల అనారోగ్యాలకు గురికావడంతో పేరు పొందిన జనరల్ మెడిసిన్, ఎం.డి డాక్టర్‌ను ఆశ్రయించడంతో



ప్రతి వైద్యుడు ఆ రోగిని పరీక్షించి అన్నిరకాల పరీక్షలు చేయించాలని వైద్యులకు అనుకూలంగా ఉన్నటువంటి ప్రైవేట్ ల్యాబ్‌కు పంపి పెద్దోళ్లనడ్డి విరుస్తున్నారు.ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా ప్రజల దగ్గర నుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తూ అటు ప్రైవేట్ వైద్యులకు తమ ల్యాబ్‌ల నుండి కమిషన్ పొందుతున్నారు. పరీక్షలలో ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకున్నా కనీసం 500 రూపాయల నుండి 2000 రూపాయల వరకు మందులు రాస్తూ మెడికల్ షాపులో వచ్చే ఆదాయాన్ని పెంచి, మెడికల్ షాప్ నుండి కూడా కమిషన్ పొందుతున్నారు. కొన్ని ల్యాబ్‌లలో వివిధ పరీక్షలు నిర్వహిస్తే రక్తకణాల సంఖ్య తక్కువగా ఉన్నట్లు, మరికొన్ని పెద్దపెద్ద కార్పొరేట్ ఆస్పత్రులలో పరీక్షలు చేపిస్తే రక్త కణాలు అధికంగా ఉన్నట్లు ల్యాబ్ రిపోర్టులు వస్తున్నాయి. ఆయా ల్యాబ్‌లలో చూసి నిర్ధారించే వైద్యులు, టెక్నీషియన్లు, ప్రామాణికంగా నిర్ధారణ చేయకుండానే రిపోర్టులు ఇస్తూ ఉన్నారని రోగుల దగ్గరనుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఆదేశాలను తుంగలోతొక్కి వైద్యులు రోగుల్లో భయాన్ని కలిగిస్తూ అక్రమంగా అందినకాడికి దోచుకుంటూ ఉన్నారు. అవసరం లేకుండా వైద్యులు స్కానింగ్, ఎక్సరే తప్పనిసరి అని రోగులనుకోరుతూ బలవంతంగా స్కానింగ్,ఎక్సరే చేయిస్తున్నారు. ఈ మధ్యకాలంలో రోజురోజుకు చిన్నపిల్లలకు విపరీతంగా జ్వరాలు, దగ్గు,జలుబు వివిధ రకాల అనారోగ్యాలకు గురి అవుతున్నారు. అయితే వారు తప్పని పరిస్థితుల్లో పిల్లల డాక్టర్ దగ్గరికి పోయినప్పుడు స్కానింగ్,ఎక్సరే రాస్తూ అక్రమంగా అధికంగా, బలవంతంగా తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తూ బిల్డింగ్‌ల మీద బిల్డింగులు నిర్మించుకుంటున్నారు. కొందరు వైద్యులు స్కానింగ్ ల్యాబ్ నిర్వాహకులు వైద్యాన్ని వ్యాపారంగా మార్చేస్తున్నారు. స్వల్పంగా దగ్గు, జలుబు, జ్వరం ఉంటే చాలు అవసరం లేకున్నా వాటిని ఆసరా చేసుకుంటున్నారు. ఫలితంగా సామాన్య ప్రజల జేబుకు చిల్లుపడుతుంది. అయితే ఇది దోపిడీ పర్వంపై ప్రజలు ఇబ్బందులపై గతంలో అధికారులు స్కానింగ్ సెంటర్ నిర్వాహకులతో చర్చలు జరిపి తక్కువ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆదేశాలను సైతం తుంగలో తొక్కుతున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ స్కానింగ్ సెంటర్‌లో, ల్యాబ్‌లలో నిర్వాహకులు అడ్డగోలుగా బిల్లులను తీసుకుంటూ ఆర్థికంగా, దోపిడీకి తెగబడుతున్నారు. కనీసం రిసిప్ట్ కూడా ఇవ్వకుండా ముక్కుపిండి మరీబిల్లులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. లక్షలాది రూపాయలు సంపాదిస్తూ అటు ప్రభుత్వం,ఇటు ప్రజలు, అధికారులను మోసం చేస్తున్న స్కానింగ్ సెంటర్‌లపై జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపం తుతూ మంత్రంగానే జరుగుతుంది.తెలుగురాష్ట్రాల్లో అన్ని జిల్లాలలో, పట్టణకేంద్రాలలో స్కానింగ్ సెంటర్‌లో, ప్రైవేట్‌ల్యాబ్‌లో జరుగుతున్న ఈ మోసాన్ని సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి ఈ వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి. ●

# ఆలీ కుమార్తె వివాహ రిసెప్షన్‌కు హాజరైన సిఎం జగన్

**గుంటూరు, నవంబర్ 29, ప్రభాతవార్తప్రతినిధి:**

ప్రభుత్వ సలహాదారు (ఎలక్ట్రానిక్ మీడియా) సినీనటుడు ఆలీ కుమార్తె వలీమా రిసెప్షన్ కు విచ్చేసిన సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఇన్నర్ రింగ్‌రోడ్‌లో శ్రీ కన్వెన్షన్‌వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్ద మంత్రి రజనీ, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్, గుంటూరు రేంజ్ డిఐజి త్రివిక్రమ్ వర్మ, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, జెసి జి.రాజకుమారి, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి,


సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి


రాష్ట్ర ప్రభుత్వం సలహాదారు (ఎలక్ట్రానిక్ మీడియా), సినీనటుడు డాక్టర్ మహమ్మద్ ఆలీ కుమార్తె వలీమా వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొన్న సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

ఎమ్మెల్యేలు సుచరిత, డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, కిలారి రోశయ్య, మద్దాల గిరిధర్, షేక్ ముస్తఫా, మాజీఎంపి మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, యార్డుచైర్మన్ ఏసురత్న,ం గ్రంథాలయ పరిషత్ చైర్మన్ మందపాటి శేషగిరిరావు తదితరులు పుష్పగుచ్చాల అందించి సిఎంకు స్వాగతం పలికారు. అనంతరం సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇన్నర్ రింగ్ రోడ్‌లోని శ్రీ కన్వెన్షన్‌లో జరిగిన వలీమా రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని వధువు మహ్మమద్ ఫాతిమా రమేజున్, వరుడు షేక్ షహయాజ్‌లను ఆశీర్వదించారు.

# రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన-2022 ప్రారంభం

**గుంటూరు, నవంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:**

చేనేత వస్త్రాల అమ్మకం ద్వారా చేనేత పరిశ్రమను అభివృద్ధి చేసి నేత కార్మికుల జీవన స్థితిగతులను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చేనేత వస్త్ర ప్రదర్శనలను ఏర్పాటు చేస్తుందని రాష్ట్ర చేనేతమరియు జౌళి శాఖ ముఖ్యకార్యదర్శి కె.సునీత తెలిపారు. మంగళవారం రాజగారి తోటలోని టిటిడి కల్యాణ మండపంలో రాష్ట్ర చేనేత వ స్త్ర ప్రదర్శన 2022ను ఆమె ప్రారంభించారు..


మంగళవారం గుంటూరులో రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన-2022ను ప్రారంభించిన రాష్ట్ర చేనేత, జౌళి శాక ముఖ్య కార్యదర్శి కె.సునీత, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టీనా, మండలి ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, జెసి జి.రాజకుమారి పాల్గొన్నారు. అనంతరం సునీత మాట్లాడుతూ, వస్త్ర మంత్రిత్వశాఖ దేశవ్యాప్తంగా జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా చేనేత మార్కెటింగ్ సహాయాన్ని అమలు చేస్తుందన్నారు. ఇవాళ ప్రారంభించిన రాష్ట్ర చేనేత వస్త్ర ప్రదర్శన డిసెంబర్ 12 వరకు కొనసాగుతుందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ప్రసిద్ధిచెందిన వస్త్రాలతోపాటు రాష్ట్రంలోని అన్ని చేనేత వస్త్రఉత్పత్తులతో 61 స్టాల్స్‌ను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు.. రాష్ట్రంలో 1,27,000 మంది చేనేతకార్మికులున్నారని 33 రకాల చేనేత వస్త్రాలు ఉత్పత్తులు తయారుచేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కృష్ణ బలిజ, పూసల కార్పొరేషన్ చైర్‌పర్సన్ భవానీ, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ చైర్‌పర్సన్ దేవళ్ల రేవతి, చేనేత జౌళి శాఖ సంయుక్త సంచాలకులు నాగేశ్వరరావు, ప్రాంతీయ సంచాలకులు నాగేశ్వరరావు, ఎన్‌హెచ్‌డిసి రీజనల్ మేనేజర్ సకోడియా, వీవర్స్ సర్వీస్ సెంటర్ ఉప సంచాలకులు టిఎన్‌ఎన్‌రెడ్డి, టెక్స్‌టైల్స్‌కమిటీ ఏడీ హరిబాబు, జిల్లా చేనేత, జౌళిశ్రాక ఏడీ వనజ, చేనేత సొసైటీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దాచేపల్లి నగరపంచాయితీ మాజీ చైర్మన్ మునగా రమాదేవి కన్నుమూత

**దాచేపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త:**

దాచేపల్లి నగరపంచాయితీ మాజీ చైర్మన్ మునగా రమాదేవి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు.గత కొంత కాలంగా అనారోగ్య కారణాలతో ఆమె సోమవారం చైర్మన్ పదవికి రాజీనామా చేసారు.మాజీ చైర్మన్ మునగా రమాదేవి మృతదేహాన్ని చూడటానికి దాచేపల్లి పట్టణ ప్రజలు భారీగా తరలివస్తున్నారు.



గుంటూరు వార్త

# చదువరులను ఆకట్టుకునేలా 'పుడమితల్లి నేస్తం'

## కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్

**గుంటూరు కల్చరల్, నవంబర్ 29, ప్రభాతవార్త :** తెలుగు సాహిత్యంలో రైతు జీవన చిత్రణ చాలా తక్కువని,ఆ లోటును లలితాశేఖర్ "పుడమితల్లి నేస్తం" కథా సంపుటి కొంత పూరించిందని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ అన్నారు.స్థానిక ఏఎల్ బిఈడి కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గుంటూరు విశాలాంధ్ర 22వ పుస్తక మహోత్సవాల్లో భాగంగా అరసం ఆధ్వర్యంలో మంగళవారం అభ్యుదయ సాహితీవేత్త ముత్యాల ప్రసాద్ సాహితీ వేదికపై గోటేటి లలితాశేఖర్ కథా సంపుటి "పుడమితల్లి నేస్తం" ఆవిష్కరణ సభ ప్రముఖ సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ అధ్యక్షతన జరిగింది.గోటేటి లలితాశేఖర్ రచించిన పుడమితల్లి నేస్తం కథా సంపుటిని కథల్లోని రైతు కథలు మాత్రం ఆశావహ దృక్పథంతో సాగాయని,అధునాతన సాంకేతికతను వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటే రైతు జీవితం సుసంపన్నంగా ఉంటుందని రచయిత్రి ఆకాంక్షించారన్నారు.ఆవిష్కరణ సభలో గోటేటి లలితాశేఖర్,గుంటూరు విశాలాంధ్ర బుక్‌హౌస్ మేనేజర్ మురకొండ మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు.

# జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష రీసర్వే పనుల పరిశీలన

**గుంటూరు, నవంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్రంలో గ్రామ కంఠాలు (ఆబాది) రీసర్వే ఇతర రాష్ట్రాలకంటే వేగవంతంగా కచ్చితంగా నిర్వహించటానికి గ్రామసచివాలయ వ్యవస్థ ద్వారానే సాధ్యమవుతుందని కేంద్ర పంచాయతీరాజ్ శ్రాఖ జాయింట్ సెక్రటరీ అలోక్ ప్రేమనగర్ అన్నారు. మంగళవారం దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామ సచివాలయం వద్ద జగనన్న శాశ్వత భూ హక్కు, భూరక్ష ద్వారా గ్రామ కంఠాల రీసర్వేను అలోక్ ప్రేమనగర్ పరిశీలించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ పాల్గొన్నారు.. అనంతరం గ్రామంలో రీ సర్వేలో భాగంగా గ్రామ కంఠాలు సర్వే చేసిన విధానాన్నిఫొటోఎగ్జిబిషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ఎం.వేణగోపాల్‌రెడ్డి , స్వామిత్వ నోడల్ అధికారి శ్రీనివాస్ కేంద్ర పంచాయతీరాజ్ శాఖ జాయింట్ సెక్రటరీకి వివరించారు. జిల్లా పంచాయితీ అధికారి కేశవరెడ్డి, జెడ్పీ సిఇఒ శ్రీనివాసరెడ్డి, సర్వేశాఖ ఏడీ రూప్లా నాయక్, దుగ్గిరాల తహాశీల్దార్ మల్లేశ్వరి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.




కేంద్ర పంచాయతీ రాజ్‌శాఖ జాయింట్‌సెక్రటరీ అలోక్ ప్రేమనగర్‌కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామంలోజగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష ద్వారా అబాది రీసర్వేను పరిశీలించిన కేంద్ర పంచాయతీ రాజ్‌శాఖ జాయింట్‌సెక్రటరీ అలోక్ ప్రేమనగర్

# వరిలో పంట కోత ప్రయోగం

**గుంటూరు రూరల్, నవంబరు 29, ప్రభాతవార్త:**

గుంటూరు మండలం జొన్నలగడ్డలో మంగళవారం అధికారులు వరిలో పంట కోత ప్రయోగం కార్యక్రమాన్ని బీమా కోసం నిర్వహించారు. ఎకరానికి సరాసరి 37 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేశారు. కార్యక్రమంలో ఏఎస్‌వో సుబ్బయ్యశర్మ, గ్రామ ఉపసర ్పంచ్ వంగా నవీన్‌రెడ్డి, వీఏఏ వి.ఆనందబాబు, రిలయన్స్ సూపర్ వైజర్ కె.శంకర్, రైతులు వంగా వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప పడిపూజ

**గుంటూరు, నవంబరు 29, ప్రభాతవార్త:**

నగర శివారు మిర్చియార్డులోని వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద అయ్యప్ప పడిపూజ మహోత్సవం ఘనంగా జరిగింది. అయ్యప్పల శరణుఘోషతో మిర్చియార్డు ప్రాంగణం మార్మోగింది. పలు రకాల పుష్పాలతో స్వామివారిని సుందరంగా అలంకరించారు.



స్వామివారికి పంచామృతాభిషేకాలను కొనసాగించారు. డప్పు శ్రీను సంకీర్తనలు అలరించాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, నగర మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, మిర్చియార్డు చైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, యార్డు కార్యదర్శి ఐ.వెంకటేశ్వరరెడ్డి, కోట సాంబశివరావు, వీజీటీ నారాయణ, కొత్తూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇవిఎంలు, వీవీపాట్స్ గోదాములను పరిశీలించిన డిఆర్వో

**గుంటూరు,నవంబర్ 29, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్రముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మాసవారి తనిఖీల్లో భాగంగామంగళవారం గుంటూరు ఆర్డీవో కార్యాలయం ఆవరణలోని ఇవిఎంలను భద్రపరిచిన గోదాము సీళ్లను,ఫిరంగిపురం మండలం రేపూడి గ్రామం వ్యవసాయ మార్కెట్ యార్డులో భద్రపరిచిన వీవీపాట్స్ గోదాము సీళ్లను జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు అధికారులతోకలిసి పరిశీలించారు. ఇవిఎంల భద్రత విషయంలోరాజీపడకుండా అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని డిఆర్వో అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ మండల తహశీల్దార్ కె.సాంబశివరావు, ఫిరంగిపురం తహశీల్దార్ పద్మనాభుడు, ఎలక్షన్ సెక్షన్ డిప్యూటీ తహశీల్దార్ రమేష్, కలెక్టరేట్ హెచ్ సెక్షన్ ఉద్యోగులు ఆదినారాయణ, రెవెన్యూ, అగ్నిమాపక శాఖాధికారులు పాల్గొన్నారు.


ఇవిఎంలు, వీవీ పాట్స్ గోదాములను పరిశీలించిన జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు

# ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి

**లాలుపురం(గుంటూరు), నవంబరు 29, ప్రభాతవార్త:**

గుంటూరు రూరల్ మండలం లాలుపురం జాతీయ రహదారి సమీపంలోని శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారి షష్ఠి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహించారు. స్వామివార్లకు ప్రత్యేకఅలంకారాన్ని ఏర్పాటు చేశారు. ఆలయం ప్రధాన అర్చకులు జొన్నవిత్తుల ఫణిశంకర్ శాస్త్రి ఆధ్వర్యంలో వేడుకలను కొనసాగించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు.



# గ్రామాలను అన్నివిధాలుగా అభివృద్ధి చేశాం: ఎమ్మెల్యే 'బొల్లా'

వినుకొండ,నవంబర్29,ప్రభాతవార్త: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధి చేస్తూ ప్రజారంజక పాలన చేస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని కొప్పుకొండ గ్రామ సచవాలయ పరిధిలోని రామలింగాపురం, గణేషునిపాలెం, కొప్పుకొండ తండా గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. మండల నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యే



బొల్లాకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఆయా గ్రామాల్లోని ప్రతి వీధిలోని ప్రతి ఇంటికి వెల్లి ప్రతి ఒక్కరినీ పలకరించి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేసు_న్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఎమ్మెల్యే బొల్లా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక గ్రామాల్లో ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కరించామన్నారు. పరిపాలనలో పారదర్శకత తీసుకొచ్చామని తెలిపారు. అర్హులకు పథకాలు అందించడంలో అవినీతి, మధ్యమర్తుల ప్రమేయం లేకుండా నేరుగా సచివాలయ వ్యవస్థ ద్వారా అందిస్తున్నామని తెలియజేశారు. టీడీపీ పాలనకు వైకాపా పాలనకు మధ్య ఉన్న సారుప్యతను ప్రజలు గమనించాలన్నారు. జీ.వీ చేస్తున్న బాదుడే-బాదుడు ప్రచార కార్యక్రమాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో ఎంపిపి వెంకటరామిరెడ్డి, జెడ్పిటిసి రాజా, మండల వైకాపా కన్వీనర్ చెన్నయ్య, వినుకొండ సొసైటీ ప్రెసిడెంట్ నాసర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ పుల్లారెడ్డి సీనియర్ నాయకులు రామతులసిరెడ్డి, సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేసిన ఎమ్మెల్యే బొల్లా: మాజీ ఎమ్మెల్యే జీవి విమర్శ

వినుకొండ,నవంబర్29,ప్రభాతవార్త: రాష్ట్రంలో అధికార వైకాపా పార్టీ పేదోళ్ళపై విపరీతంగా పన్నులు వేసి ఇష్టారాజ్య రాక్షస పాలన చేస్తుందని పల్నాడు జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని 16, 17 వార్డుల ప రిధిలో బాదుడే-బాదుడు కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జీ.వీ వార్డుల్లో పర్యటించి వైకాపా ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేశారు. జీ.వీ మాట్లాడుతూ నిత్యవసర ధరలు



అదుపు చేయాల్సిన ప్రభుత్వం పన్నులు, ఛార్జీలు అడ్డగోలుగా పెంచి పేదలను, ప్రజలను మరింత దోపిడి చేస్తుందని మండిపడ్డారు. కరెంటు వినియోగంతో ముడిపెట్టి సంక్షేమ పథకాలను అర్హులకు దూరం చేస్తున్నారన్నారు. చేతకాని ప్రభుత్వం చేతులెత్తేసిందని ఎద్దేవా చేశారు. పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి కష్టాలు తీర్చేందుకు టీడీపీ హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉండి రూ. 159 కోట్లు నిధులు మంజూరు చేశామన్నారు. పట్టణ నిరుపేదలు 5వేల మందికి అపార్టుమెంట్లు 90 శాతం పనులు పూర్తి చేశామన్నారు. శాశ్వత తాగనీటి పథకాన్ని, టిడ్కో అపార్టుమెంట్ల నిర్మాణాలను వైకాపా ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కక్ష సాధింపుగా నీరుగార్చారని ఆరోపించారు. పనులు పూర్తి చేయకుండా నిధులు స్వాహా చేశారని, అభివృద్ధి పనుల పేరిట అక్రమార్జనకు పాల్పడుతున్నారని విమర్శించారు. భూదందాలు, ప్రవేటు సెటిల్‌మెంట్లు చేస్తూ ఎమ్మెల్యే బొల్లా నియోజకవర్గ అభివృద్ధిని గాలికొదిలేశారని ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పి.వి సురేష్‌బాబు, షమీమ్‌ఖాన్, పత్తి పూర్ణ, సిద్ధార్ధ, ఫరీదు, మోటుమర్రి నరసింహారావు, ఇమ్రాన్, గోల్డ్ కరిముల్లా, గట్టుపల్లి శ్రీను, చౌడమ్మ, లక్ష్మి, యూత్‌జానీ, అయూబ్‌ఖాన్, లగడపాటి శ్రీనివాసరావు, నూరుల్లాఖాన్, పువ్వాడ కృష్ణ, చల్లా శ్రీనివాసరావు, పఠాన్ దస్తగిరి, ఫారుగ్, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

# రేషన్ దుకాణంలో పల్నాడు జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

నరసరావుపేట, నవంబర్ 29 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రకాష్‌నగర్, కంభంపాలెంలోని ప్రభుత్వ చౌకధరల దుకాణాలను మంగళవారం జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చౌకధరల దుకాణం నిర్వాహకులు, కార్డుదారులను ఆయన విచారించారు. ఎంబియు ఆపరేటర్ల ద్వారా జరుగుతున్న నిత్యావసర సరుకుల పంపిణీపై పూర్తి వివరాలు తీసుకున్నారు. ఆపరేటర్లు తప్పనిసరిగా కార్డుదారుల ఇంటి వద్దనే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. అలా నిరాకరిస్తే కార్డుదారులు అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. దుకాణాల



వద్ద పంపిణీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉచిత బియ్యం పంపిణీ, నాణ్యతను పరిశీలించారు. ఈపాస్ మిషన్ పనితీరును కలెక్టర్ ఎల్.శివశంకర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి జి.మోహన్‌బాబు, బాషా, డి.టి. టి.కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్య షష్ఠి



**పొన్నూరు, నవంబర్ 29,ప్రభాతవార్త:** పట్టణంలో వేంచేసియున్న శ్రీ సహస్రలింగేశ్వర స్వామి దేవాలయంలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారికి మంగళవారం ప్రత్యేకార్చనలు, అభిషేకాలు నిర్వహించారు. సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకొని నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి అర్చనలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకొన్నారు. సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకొని స్వామివారిని దర్శించుకొంటే మంచి జరుగుతుందని, సద్గతులు ప్రాప్తిస్తాయని భక్తుల విశ్వాసం. అర్చకులు స్వామివారిని విశేషంగా అలంకరించారు.

## అర్ధాంతరంగా నిలిచిపోయిన సచివాలయ నిర్మాణ పనులు

### - నెరవేరని దాతల లక్ష్యం - అభివృద్ధిలో వెనుకబడ్డ వడ్డిముక్కల

**పొన్నూరు, నవంబర్ 29,ప్రభాతవార్త:** గ్రామసీమలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రాభివృద్ధి, దేశాభివృద్ధి అని పదే పదే చెప్తున్న ప్రజాప్రతినిధులు....అధికారులు.....గ్రామసీమల అభివృద్ధిపై శ్రద్ధ పెట్టడంలేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారాన్ని చేపట్టాక పాలనను ప్రజలకు చేరువ చేసేందుకు సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారు. గ్రామీణులకు అవసరమైన అన్ని పనులు వారి గ్రామాల్లోనే పూర్తి అయ్యేవిధంగా ఉండేందుకు సచివాలయ వ్యవస్థ, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ క్లినిక్‌లు ఏర్పాటు చేసేందుకు శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని వడ్డిముక్కల, జడవల్లి గ్రామాలకు వడ్డిముక్కల గ్రామంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ క్లినిక్ ఏర్పాటు చేశారు. అయితే అందుకు సబంధించిన భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం ఉంటే అందులో నిర్మాణలు చేపట్టేవిధంగానూ....ప్రభుత్వ స్థలం లేనిచోట దాతల సహకారం కోరారు. వడ్డిముక్కల గ్రామంలో పంచాయితీ భవనం కూడా లేకపోవడంతో గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే గ్రామాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు వద్రాణం చలపతిరావు 2017 డిసెంబర్ 21వ తేదీన పంచాయితీ భవన నిర్మాణానికి ఐదు సెంట్ల స్థలాన్ని ఇచ్చారు. అయితే ఆ ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ శంఖుస్థాపన చేశారే కానీ, అధికారులు మాత్రం భవన నిర్మాణాన్ని చేపట్టలేదు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పంచాయితీ భవనం ఒక్కటే కాదు...గ్రామానికి అవసరమైన రైతు భరోసా కేంద్రం, విలేజి క్లినిక్ నిర్మాణం కూడా చేపట్టాలి ఇంకొంత స్థలం కావాలని కోరడంతో చలపతిరావు మరో ఆరు సెంట్ల స్థలాన్ని కూడా ఇచ్చారు. గ్రామంలో నూతన భవనాలు నిర్మాణం చేసేందుకు 2020 మే 11వ తేదీన పనులను ప్రారంభించారు. భవన నిర్మాణం సగం పూర్తిచేసిన కాంట్రాక్టర్ సుమారు సంవత్సరంన్నర నుంచి పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు. అయితే దాత మాత్రం తన లక్ష్యం నెరవేరలేదని...తన భార్య శివనాగేంద్రమ్మ కూడా భవనాలు పూర్తయితే చూడాలనుకొందని, ఆమె కోరిక తీరకుండానే కాలం చేసినట్లు చెప్పారు. ఈ భవనాలకు పత్తేళ్ళ పిచ్చియ్య పేరు పెట్టాలని అధికారులను కోరినట్లు చెప్పారు. ఈ భవనాలు పూర్తయి అందులో కార్యకలాపాలు జరుగుతూ గ్రామస్తులకు ఉపయోగపడుతుంటే తాము చూసి సంతోషించాలనేది తమ ఉద్దేశమని దాత చలపతిరావు చెప్పారు. మనిషిగా పుట్టినందుకు సొంత గ్రామానికి ఏదోఒక విధంగా ఉపయోగపడాలనే ఉద్దేశంతోనే 11సెంట్ల స్థలాన్ని ఇచ్చినట్లు చెప్పారు. భవనం అసంపూర్తిగా ఉండడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవనాలు పూర్తికాకపోవడంతో తమ గ్రామం అభివృద్ధిలో వెనుకబడిందనే ఆందోళన కూడా గ్రామస్తుల్లో ఉందని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వాధికారులు పనులు ప్రారంభించి పూర్తి చేసి భవనాలను వినియోగంలోకి తేవాలని, తద్వారా గ్రామస్తులకు మేలు జరగాలని చలపతిరావు కోరుతున్నారు.



## టిడిపి అధికారంలోకి రావాలి

**పొన్నూరు, నవంబర్ 29,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ 2024లో అధికారంలోకి రావాలని, ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు తిరిగి పగ్గాలు చేపట్టాలని చేస్తున్న వడ్లమూడి-తిరుపతి పాదయాత్ర మంగళవారం పొన్నూరుకు చేరుకుంది. పాదయాత్ర చేస్తున్న నాయకులకు పట్టణంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వారితో అడుగులు కలిపారు. పొన్నూరు నియోజకవర్గంలో మళ్ళీ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ గెలుపొంది నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. పట్టణంలోని మాజీమంత్రి ధూళిపాళ్ళ వీరయ్యచౌదరి, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాయంవారిపాలెం గ్రామ వైస్ సర్పంచి మున్నంగి సుబ్బారెడ్డి, బీసీసెల్ కార్యదర్శి మోదుకూరి రామారావు రెండు జతల బూట్లను ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సతీమణి ధూళిపాళ్ళ జ్యోతిర్మయి చేతుల మీదుగా పాదయాత్ర చేస్తున్నవారికి అందజేశారు. అనంతరం పాదయాత్ర చేస్తున్నవారికి సంఘీభావంగా ధూళిపాళ్ళ జ్యోతిర్మయి, నరేంద్రకుమార్ కుమార్తె ధూళిపాళ్ళ వివై దీప్తి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి చెన్నుపాటి భాస్కర్, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌ఖాన్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎద్దు సోంబాబు, బీసీసెల్ అధ్యక్షుడు తాడిశెట్టి ఏడుకొండలు, అహమ్మద్‌ఖాన్, కొమరగిరి హరికృష్ణ, షేక్ బాజిసాహెబ్, ఫైజుల్లాఖాన్, నాయకులు కార్యకర్తలు అడుగులు వేశారు.



## విద్యార్థులకిచ్చేందుకు ట్యాబ్‌లు సిద్ధం

**పొన్నూరు, నవంబర్ 29,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు అందజేసేందుకు ట్యాబ్‌లు మండల విద్యాశాఖాధికారి కార్యాలయానికి చేరాయి. మొదటి విడతగా 180ట్యాబ్‌లు వచ్చినట్లు మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ తెలిపారు. వీటిని ఆయా పాఠశాలలకు పంపించి విద్యార్థులకు అందజేసే విధంగా ఏర్పాట్లు చేస్తామన్నారు. బైజ్యూస్ కంపెనీతో విద్యాశాఖ ఒప్పందం చేసుకోవడంతో వీటిని విద్యార్థులకు అందజేసేందుకు సిద్ధం చేస్తున్నారు. ఈ ట్యాబ్‌లో బైజూస్ కంపెనీ ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌ను ఎక్కించి విద్యార్థులకు పాఠ్యాంశాలను అందుబాటులోకి తేనున్నారు. దీంతో విద్యార్థులు టెక్నాలజీని ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి అనే అంశంపై అవగాహన చేసుకొనే అవకాశం ఉందన్నారు. వీటిని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీ దేవరపల్లి దాసు తదితరులున్నారు.



## వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గాన్ని ప్రటిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

**తెనాలి, నవంబర్ 29, ప్రభాత వార్త :** వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గాన్ని ప్రకటిస్తూ రాష్ట్ర ప్రబుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. తెనాలి మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్‌గా కొల్లిపర మండలం వల్లభాపురంకు చెందిన అవుతు సీతను అధిష్టానం నియమించగా, వైస్ ఛైర్మన్ పదవి తెనాలి హయ్యర్‌పేట గ్రామానికి చెందిన వంపుగళ్ళ కృష్ణకు దక్కింది. ఈ రేసులో పలువురు అభ్యర్థులు పోటీ పడినప్పటికీ వైఎస్ఆర్ పార్టీకి విధేయుడుగా పని చేస్తున్న కృష్ణకు వైస్ ఛైర్మన్ పదవి దక్కడం పట్ల పలువురు సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయంలో శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్‌ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందించారు. అనంతరం ఎమ్మెల్యే శివకుమార్ వైస్ ఛైర్మన్ వంపుగళ్ళ కృష్ణను అభినందించారు. కార్యక్రమంలో ఎన్.సుబ్రమణ్యం, బాపనయ్య, వంపుగళ్ళ దానియేలు (డేని), జ్యోతుల ప్రసాద్, వంపుగళ్ళ శ్రీను, గోపి, వంపుగళ్ళ ఆనందరావు (చిన్న), జ్యోతుల ఏసురత్నం, రత్నకుమారి, గోళ్ళ మార్త, వంపుగళ్ళ మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## 'సైన్సుతోనే దేశాభివృద్ధి సాధ్యం'

**బాపట్లరూరల్, నవంబర్29, ప్రభాతవార్త:**

దేశానికి అవసరమైన భావి శాస్త్రవేత్తలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని బాపట్ల జిల్లా ఉప విద్యాశాఖాదికారి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక మున్సిపల్ ఉన్నత పాఠశాల్లో మంగళవారం జిల్లా స్థాయి 30వ జాతీయ బాలల సైన్సు కాంగ్రెస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైన్సు కా ంగ్రెస్ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన 140 ప్రాజెక్టులు విద్యార్థులు ప్రదర్శించారన్నారు. వీటిలో 7 ప్రాజెక్టులను రాష్ట్రస్థాయి బాలల సైన్సు కాంగ్రెస్‌కు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. శాస్త్రీయ విజ్ఞాన ప్రగతితోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. దేశానికి అవసరమైన భావి శాస్త్రవేత్తలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రజలలో శాస్త్రీయ దృక్పదం పెంపోందించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. జిల్లాలో సైన్సు కా ంగ్రెస్‌కు వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్ధినీ, విద్యార్థులకు ప్రముఖ రియల్‌ఎస్టేట్ వ్యాపారి గుంటెడ్డి శివ భోజన సదుపాయాన్ని కల్పించారు ,ఈ కార్యక్రమంలో జిల్లా సైన్సు అధికారి సాధిక్, నాడు నేడు ప్రత్యేక అధికారి పి.సుబ్రమణ్యం, జిల్లా సైన్సు కోఅర్డినేటర్ బానుచంద్రమూర్తి, అకడమిక్ కో అర్డినేటర్ శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ రామకృష్ణ, ఎంఈవో నిరంజన్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబ సభ్యులకు ఆర్ధికసాయం

**కర్లపాలెం, నవంబర్29, ప్రభాతవార్త:** అపదలో ఉన్నవారిని అన్ని విధాలుగా అదుకోవడంలో ఫ్రెండ్స్ ఆర్గనైజేషన్‌సభ్యులు ఎప్పుడూ ముందంజలో ఉంటుందని ఆర్గనైజేషన్ అధ్యక్షులు బండ్రెడ్డి గోపి అన్నారు. మండల పరిదిలోని పేర్లి పంచాయితి బక్కావారిపాలెంలో కాగిత అంద్రేయ కుమార్తె గుండే సంబందిత వ్యాదితో బాధపడుతుంద న్నారు. విషయాన్ని తెలుసుకున్న ఆర్గనైజేషన్ సభ్యులు బాదితిరాలు కుటుంబ సభ్యులకు మెరుగైన చికిత్స నిమిత్తం తమ వంతు ఆర్ధిక సహాయాన్ని అందించటం జరిగిందనా న్రు. అనారోగ్యంతో బాదపడుతున్న చిన్నారిని అదుకోవడానికి ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి ఆర్ధికసహాయాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు మద్దిబోయినగోపి, దాసు, సువర్ణరాజు, సత్యరాజు, జయరామ్, దీపక్, రమేష్, కిషోర్, నాగరాజు, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.



## మేలైన యాజమాన్య పద్ధతులపై శిక్షణ

**బాపట్లరూరల్, నవంబర్29, ప్రభాతవార్త:** మేలైన యాజమాన్య పద్దతులపై మండల వ్యవసాయాధికారులుఅవగాహన కల్గిఉండాలని డిడిఎ విజయనిర్మల తెలిపారు. స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో మంగళవారం సబ్‌డివిజన్‌పరిదిలోఉన్న వ్యవసాయాధికారులు, ఏఈవోలు, బిఎ, బిహెచ్ఎ, బిఎస్ఎలకు యాజమాన్య పద్దతులపై శిక్షణాకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వైఎస్ఆర్ పోలంబడి, తోటబడి, సామర్ధ్యం పెంపుదల మెలైన యాజమాన్య పద్దతులపై అధికారులకు శిక్షనా కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. సూక్ష్మబిందుసేద్యంలో స్పింకర్లు చిన్న ,సన్నకారు రైతులందరికి 5 ఏకరాల లోపు ఉంటే 55 శాతం సబ్సీడీ 30 పైపులు, 5 స్పింకర్లనుఇవ్వడం జరుగుతుందన్నారు. పెద్ద రైతులందరికి 30 శాతం సబ్సీడీ 41 పైపులు, 9 స్పింకర్లను అందించటం జరుగుతుందన్నారు. డ్రిప్ కావల్సిన రైతులు బిఎలతో సంప్రదించాలన్నారు. రైతులు సిపార్సు మేరకు ఎరువులు వినయోగించి మేలైన యాజమాన్య పద్దతులు పాటించి అధిక దిగుబడి సాధించాలన్నారు. కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. అపరాలలో చేపట్టాల్సిన మేలైన యాజమాన్య పద్దతులు గురించి ఈ శిక్షణా కార్యక్రమంలో తెలియజేటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ లక్ష్మి, బాపట్లజిల్లా ఉద్యానవన శాఖ అధికారి జెన్నిమ్మ, ఎపిఎం ఐపి పిడి రమణారెడ్డి, బాపట్ల, కర్లపాలెం, పివిపాలెం మండలాల వ్యవసాయాధికారులు శారద, సుమంత్‌కుమార్, తరుణ్‌రెడ్డి, అచార్యఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త బివిఎన్ ప్రసాద్, వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి, లోకేశ్వరి, ఉమామహేశ్వరి, పరూక్, ప్రశాంతి సురేష్, సుదర్శన్, బాషా, లక్ష్మి దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## 1 నుంచి ఘంటసాల శత జయంతి ఉత్సవాలు

**బాపట్ల, నవంబర్29, ప్రభాతవార్త:** ఘంటసాల శతజయంతి ఉత్సవాలను డిసెంబర్ 1వ తేది నుంచి దశల వారిగా నిర్వహిస్తున్నట్లు ఘంటసాల చైతన్య వేదిక అధ్యక్షులు కోటా వెంకటేశ్వరరెడ్డి తెలిపారు., స్థానిక మండల విద్యావనరుల కేంద్రం వద్ద ఉన్న ఘంటసాల విగ్రహం వద్ద మంగళవారం శతజయంతి ఉత్సవాల కరపత్రాలను అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన బాపట్ల జిల్లాలోని పలు మండలాల్లో డిసెంబర్ 1వ తేది నుంచి దశల వారిగా శతాబ్ది గాయకులు ఘంటసాల పేరుతో అనేక కార్యక్రమాలను నిర్వహించటం జరుగుతుందన్నారు. బాపట్ల ప్రాతీయ శాఖ స్థాయిలో పలు ప్రజా సంఘాలు ,కళా సంస్థలు, ప్రముఖులతో సమావేశాలను నిర్వహిస్తామ న్నారు. ఘంటసాలకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారాన్ని ప్రకటించాలన్నారు. అంధ్ర, తెలంగాణా ఉభయ తెలుగు రాష్ట్రాలోని అన్ని జిల్లాలో ఘంటసాల సాంస్కృతి కేంద్రాలు ఏర్పాటు చేయాని ఆయన కోరారు. ఘంటసాల స్మారక అవార్డును రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పిసి సాయిబాబు, ఎస్‌కే సుభాని, బాబూరావు, కె.సురేష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## కెఎల్‌యులో ఓటుహక్కు నమోదుపై అవగాహన సదస్సు

**తాడేపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరూ ఓటువిలువ తెలుసుకోవాలని తాడేపల్లి మండల తహసీల్దార్ వాకా శ్రీనివాసులు రెడ్డి అన్నారు. మంగళవారం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్రభుత్వం నిర్దేశించిన స్వీప్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత ఓటు కీలకపాత్ర పోషిస్తుందన్నారు.

18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సుకు గౌరవాతిధిగా మంగళగిరి తహసీల్దార్ జి.వి.రామ్‌ప్రసాద్ మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా లేదా ఆఫ్‌లైన్ ద్వారా కూడా ఓటరు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వైస్ చాన ్సలర్ డాక్టర్ జి.పి.వర్మ, ప్రొఫెసర్ చాన్సలర్ డాక్టర్ ఎన్.వెంకటరామ్, డీన్ సలహాదారు హబీబుల్లాఖాన్, అసోసియేట్ డీన్ రూత్ రమ్యా తదితరులు పాల్గొన్నారు.

## మేరుగ జయరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి నాగార్జున

**తెనాలి, నవంబర్ 29, ప్రభాత వార్త :** స్థానిక చినరావూరు తోటలో మృతి చెందిన మేరుగ జయరావు కుటుంబ సభ్యులను రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున మంగళవారం పరామర్శించారు. జయరావు స్వగృహానికి విచ్చేసి ఘన నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖలో జయరావు నిబద్ధతగా పని చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి పేదల ఉన్నతికి పాటుపడ్డారన్నారని అన్నారు. పరామర్శించిన వారిలో రేపల్లె మున్సిపల్ కమీషనర్ విజయసారధి, దర్శకులు, ఏపీడబ్ల్యూజే రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్, పారిశ్రామిక వేత్త పి.జితేంద్ర, బ్లూ త్రీ సొల్యూషన్స్ డైరెక్టర్ తమనం రాకేష్, రాజేష్, మాజీ కౌన్సిలర్లు యల్లంకి రాధ, మన్నవ ప్రభాకర్, ముట్టడి ప్రకాష్, నటులు బాబురావు, డాక్టర్ రాగలత, డాక్టర్ విశ్వనాథ్, చుండూరు ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ కె.రమేష్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, పలువురు పట్టణ ప్రముఖులు ఉన్నారు.



## చినరావూరు రైల్వే స్టేషన్లో పాడైపోయిన మరుగుదొడ్లు

**తెనాలి, నవంబర్ 29, ప్రభాత వార్త :** చినరావూరు రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు పాడైపోయి నిరుపయోగంగా పడి ఉన్నాయి. వీటిని పట్టించుకున్న నాధుడే లేడు. ఇందు వల్ల మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వేలాది మంది ప్రయాణికులు ఈ స్టేషన్ నుండి ప్రయాణం చేస్తుంటారు. ఉన్న ఒక్క టాయిలెట్ ఇంత ఘోరంగా శిధిలావస్థకు చేరినా కనీసం మరమ్మత్తులకు కూడా నోచుకోకపోవటం శోచనీయమని ప్రయాణికులు వాపోతున్నారు. ఇప్పటికైనా మరమ్మత్తులు నిర్వహించి మరుగుదొడ్లను వినియోగింలోకి తీసుకురావాలని వారు కోరుతున్నారు.

## ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల్లో గంజి దుర్గాప్రసాద్‌కు సత్కారం

**తెనాలి, నవంబర్ 29, ప్రభాత వార్త :** మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పెమ్మసాని థియేటర్‌లో జరుగుతున్న శత జయంతి ఉమహోత్సవాల సందర్భంగా మంగళవారం కళాపోషకులు గంజి దుర్గాప్రసాద్‌కు సత్కారం జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు బొల్లేపల్లి రవీంద్రప్రసాద్, ఉప్పల సాంబశివరావు, వల్లూరు లక్ష్మణరావు, మాదల కోటేశ్వరరావు, గరికపాటి సుబ్బారావు, బడుగు మోహనరావు, పందిటి సుబ్బారావు, దేవిశెట్టి కృష్ణారావు ఆయనను సత్కరించారు. కార్యక్రమంలో పెమ్మసాని పోతురాజు, ఈదర శ్రీనివాసరావు, డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని, ఎన్టీఆర్ జగన్, ముప్పానేని రాఘవరావు, వినుకొండ శ్రీరామమూర్తి, చేబ్రోలు ఇమ్మానియేలు, కన్నెగంటి మధు, వెనిగళ్ళ వెంకటేశ్వరరావు, దూళ్ళ అయ్యప్ప, యోహాను, మందరపు శ్రావణ్, నల్లూరి శ్రీనివాస్, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## సవిటి కాలువల నిర్మాణానికి మోకాలడ్డుతున్న వారిపై సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు

**తెనాలి, నవంబర్ 29, ప్రభాత వార్త :** మండల పరిధిలోని కోపల్లె దళితవాడ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. అభివృద్ధిలో భాగంగా సవిటి కాల్వ నిర్మాణం చేపట్టారు. గ్రామానికి చెందిన అధికార పార్టీ అనుయాయులు యాకోబు, కోటేశ్వరరావులు మురుగు కాల్వ స్థలం ఆక్రమించి, సవిటికాల్వ తీయనీయకుండా అడ్డుకుంటున్నారు. దీనిపై స్థానిక బాధితులు గుమ్మడి మరియదాసు, పుట్టా వెంకాయమ్మ, జి.మరియమ్మ, మంగళవారం సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మకు ఫిర్యాదు చేశారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆమె ఎంపిడివోకి ఆదేశాలు జారీ చేశారు.

## మా ఏపి 24విభాగాల యూనియన్ కార్యవర్గం రద్దు

### వ్యవస్థాపకుడు, దర్శకుడు దిలీప్‌రాజా



**తెనాలి, నవంబర్ 29, ప్రభాత వార్త :** ప్రస్తుత మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ 24విభాగాల యూనియన్ కార్యవర్గాన్ని మంగళవారంతో రద్దు చేస్తున్నట్లుగా మా ఎపి వ్యవస్థాపకుడు, దర్శకుడు దిలీప్‌రాజా తెలిపారు. మండలంలోని పెదరావూరులో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ కరోనా కారణంగా సకాలంలో నూతన కార్యవర్గం కోసం ఎన్నికలు జరగలేదని చెప్పారు. ఇప్పటి వరకు అధ్యక్షులు ఉన్న సీనియర్ నటి కవిత, నరసింహారాజు, అన్నపూర్ణమ్మలతో కూడిన గత కార్యవర్గం ఇకపై అమలులో ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంబంధితశాఖ ఉత్తర్వులు హెచ్ 196=2018ద్వారా మా ఏపి యూనియన్ రిజిస్టర్ అయినట్లుగా ఆయన తెలిపారు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మాత్రమే ఏపిలో సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం 2918లో యూనియన్ నెలకొల్పినట్లు చెప్పారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో రెండు ఫిలిమ్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఉన్న నేపథ్యంలో సినిమా రంగానికి చెందిన 24విభాగాల వ్యక్తుల్లో 400మంది మా ఏపి యూనియన్‌లో ఇప్పటికే సభ్యత్వం తీసుకున్నారని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని మాకు పోటీగా పెట్టలేదని, తామంతా ఒకే కుటుంబ సభ్యులమని చెప్పారు. మార్చి 31తో ముగియనున్న ఆర్ధిక సంవత్సరం అనంతరం నూతన కార్యవర్గాన్ని యూనియన్‌లోని సభ్యులు ఎన్నుకుంటారని వివరించారు. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తులు సినీ రంగానికి చెందిన భారతీయుడు అయివుంటే చాలని దిలీప్‌రాజా తెలిపారు. పటీ నటులు మాత్రమే కాదని వివిధ విభాగాలకు చెందిన టెక్నీషియన్‌లు కూడా పోటీకి అర్హత కలిగి ఉన్నారని ఆయన చెప్పారు. ప్రతి రెండేళ్ళకు కొత్త కార్యవర్గం కొలువు తీరుతుందని దిలీప్‌రాజా తెలిపారు. నాయకత్వ లక్షణాలుండి ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తిగల అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాన్ని సినీ రంగానికి చెందిన మరో ఇద్దరి సంతకాలతో బలపరచబడిన అనంతరం మా ఏపి కార్యాలయం ఆలపాటి నగర్ సుల్తానాబాద్, తెనాలి, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ 522201కు పంపవలసిందిగా కోరారు.

## బాలుడిపై అఘాయిత్యం కేసులో నలుగురికి జీవిత ఖైదు

**తెనాలి, నవంబర్ 29, ప్రభాత వార్త :** మండల పరిధిలోని పెదరావూరు గ్రామంలో 2013లో జరిగిన బాలుడిపై అఘాయిత్యం కేసులో నలుగురికి పోస్కో స్పెషల్ కోర్టు డ్జి కె.రామకృష్ణరావు మంగళవారం జీవితఖైదు విధించారు. తెనాలి రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం 2013మార్చి ఎనిమిదో తేదీన పెదరావూరు గ్రామంలో ఓ బాలుడిని కిడ్నాప్ చేసి బాలుడిపై 1సయ్యద్ ఫిరోజ్, 2 షేక్ దస్తగిరి, 3 షేక్ సుభాని, 4 షేక్ సుభానిలు అఘాయిత్యానికి పాల్పడ్డారని, అప్పటి రూరల్ ఎస్సై షేక్ మౌలా షరీఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి అరెస్టు చేశారని అన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ కె.శ్యామలాదేవి మంగళవారం కోర్టులో నేరం రుజువు చేయడంతో పోస్కో స్పెషల్ కోర్టు జడ్జి కె.రామకృష్ణారావు నలుగురికి జీవితఖైదు, ఒక్కొక్కరికి నాలుగు వేల రూపాయలు జరిమానా విధించారని తెలిపారు. ఈ కేసులో సాక్షులకు గుంటూరు జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్ నేతృత్వంలో తెనాలి డిఎస్పీ కె.స్రవంతిరాయ్ పర్యవేక్షణలో, తెనాలి రూరల్ సిఐ సుబ్రమణ్యం సూచనల మేరకు బందోబస్తు కల్పించి, సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. పోలీసులు నిరంతరం ప్రజలకు అండగా ఉంటారని ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## రాజ్యాంగ చట్టాల ద్వారా ద్వారా మహిళలకు రక్షణ కల్పించాలి

**తెనాలి, నవంబర్ 29, ప్రభాత వార్త :** రాజ్యాంగంలో పొందుపరచిన మహిళల చట్టాలను సక్రమంగా అమలు చేసి స్త్రీలకు రక్షణ కల్పించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కౌన్సిల్‌హాల్లో మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిసెంబర్ 10వరకు జరిగే అవగాహన సదస్సులలో మహిళలు తమ విలువైన భవిష్యత్తుకు బాట వేసుకునేందుకు చదువుకోవాలని, చదువే ఆయుధంగా ముందుకు నడవాలని ఆమె కోరారు. కుటుంబ వ్యవస్థలో పసిపాపల వద్ద నుండి ఎదిగే వయస్సు వరకు ఆడ పిల్లలను ప్రేమ మమతానురాగాలతో పెంచుకోవడంతో పాటు విద్యా, విజ్ఞానం వైపు దృష్టి మరల్చి, ఉన్నత శిఖరాలను అందుకునే విధంగా తీర్చిదిద్దాలన్నారు. జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ అధికారి బి.మనోరంజని మాట్లాడుతూ బాలికలు యుక్త వయస్సు నుండే విద్యాభ్యాసంలో ఉత్తమ పలితాలు సాధిస్తూ ఉంటారని, నిజజీవితంలో కూడా రాజ్యాంగ చట్టాలు, హక్కులు తెసుకోవాల్సిన ఆవశ్యకత ఉన్నదని, తద్వారా తమకు తాము ఎలా రక్షించుకోవాలో తెలుసుకుంటారని అన్నారు. మహిళలను బాలికలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ డి.గీతాంజలి, విజయశ్రీ, జయశ్రీ, మాధవ్, అరుణ, విజయలక్ష్మీ, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## వాసవీ ధర్మసంఘం ఉపాధ్యక్షుడు రంగయ్య మృతికి 'ప్రత్తిపాటి' నివాళి



**చిలకలూరిపేట, నవంబర్29, ప్రభాతవార్త:** పట్టణంలో 21వ వార్డుకు చెందిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ధర్మసంఘం ఉపాధ్యక్షుడు రాచుమల్లు రంగయ్య మరణించారు. మంగళవారం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు రంగయ్యగారి నివాసానికి వెళ్లి రంగయ్య భౌతికకాయానికి పూలమాల వేసినివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు అధ్యక్షుడు తేలప్రోలు రామ్మూర్తి, పట్టణ టిడిపి బిసి సెల్ అధ్యక్షుడు తన్నీరు పుల్లారావు, రాచుమల్లు సూర్యారావు తదితర నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిజిపికి ఫిర్యాదు



**చిలకలూరిపేట, నవంబర్29, ప్రభాతవార్త:** నేరపూరిత దుష్ప్రవర్తనపై తగు చర్యలు తీసుకోవాలని బొప్పూడికి చెందిన యన్ హనుమంతురావు మంగళవారం రాష్ట్రడిజిపి కెవి రాజేంద్రనాథ్ రెడ్డిని మంగళగిరి డిజిపి కార్యాలయంలో కలిసి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట రూరల్ పోలీస్ శాఖ అధికారులు సివిల్ వ్యవహారాలలో జోక్యం చేసుకుని తనను ఇబ్బంది పెడుతున్నట్లు తెలిపారు. చట్టాన్ని దుర్వినియోగపరచటమే కాకుండా తమపై దురుసుగా వ్యవహరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంబందిత సాక్ష్యాలను కూడా డిజిపికి సమర్పించినట్లు తెలియచేశారు.

## జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఉచిత దంతవైద్య శిబిరం

**చిలకలూరిపేట, నవంబర్29, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన జ్ఞానేశ్వరి రూరల్ డెవలప్‌మెంట్ సొసైటి ఆధ్వర్యంలో ఉప్పలపాడు గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఉచిత దంతవైద్య శిబిరానికి అమ్మ దంత వైద్యశాల దంత వైద్య నిపుణులు డాక్టర్ పేర్ని కృష్ణమోహన్, ముఖ్య అతిధిగా మాజీ బారతీయ జనతాపార్టీ మాజీ జిల్లా అధ్యక్షుడు పోట్రు పూర్ణచంద్రరావు హజరయ్యారు. విద్యార్దులకు టూత్‌పేస్ట్, బ్రష్‌లను ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, బెజ్జం రవి, కుల్లిరాజ, సొసైటి కార్యదర్శి పొనుగుబాటి బుల్లిబాబు, చుక్కా అశోక్, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీ లక్ష్మీ, సుబ్బాయమ్మ, విద్యార్దుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## 'జగనన్న విద్యాజ్యోతి' స్టడీ మెటీరియల్ పంపిణీ

**నాదెండ్ల, నవంబర్29, ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం గ్రామంలో ఉన్న శ్రీ కెల్లంపల్లి భద్రాచలం జిల్లా పరిషత్ హైస్కూల్‌నందు పదవ తరగతి విద్యార్దులకు జగనన్న విద్యాజ్యోతి స్టడి మెటీరియల్‌ను పంపిణీ చేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్దులకు మున్సిపల్ వైస్ ఛైర్మన్ వలేటి వేంకటేశ్వరరావు, పేరెంట్స్ కమిటి ఛైర్మన్ శంకర్‌రెడ్డి, ప్రధానోపాద్యాయుడు సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఉషారాణి, కెవి రమణ, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, పిడి వేణుగోపాలరావు స్టడీ మెటీరయల్‌ను పంపిణీ చేశారు



## తహశీల్దార్ కార్యాలయంలో రీసర్వే రికార్డులను పరిశీలించిన జెసి శ్యాంప్రసాద్



**నాదెండ్ల, నవంబర్29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నాదెండ్లలో మంగళవారం జిల్లా సంయుక్త కలెక్టం శ్యాం ప్రసాద్, మరియు ఆర్‌డిఒ శేషిరెడ్డి తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. రీ సర్వేనందలి పట్టా పంపిణీ విషయమై మండలంలోని చిరుమామిళ్ల, సంకురాత్రిపాడు, చందవరం, కనపర్రు గ్రామములకు సంబందించి రికార్డులను పరిశీలించారు. గ్రామాలలోని జాయింటు పట్టాదారులకు భూ వ్యత్యాసం వచ్చుచున్నందువలన రైతులు గుర్తించిన విషయమై ప్రత్యేక శ్రద్ద వహించవలసినదిగా సంబందిత గ్రామ రెవెన్యూ అదికారులకు, మండల సర్వేయర్లకు, డిప్యూటి తహసిల్దారుకు సూచనలు చేశారు. చిరుమామిళ్ల గ్రామ రైతులకు గల జాయింట్ ఫీల్డ్‌లను జిల్లా సంయుక్త కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఎవి రమణ, కార్యాలయ సిబ్బంది, విఆర్‌ఒలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా గడ్డం పాల్‌విజయకుమార్



**చిలకలూరిపేటటౌన్, నవంబర్29, ప్రభాతవార్త:** సీనియర్ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకుడు గడ్డం పాల్ విజయకుమార్ కాం గ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ఈమేరకు విజయవాడ కాం గ్రెస్ పార్టీ కార్యాలయం నియామక ఉత్తర్వులను పంపినట్లు విజయకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న సమస్యలకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే పరిష్కారం చూపుతుందని, రాహుల్ గాంధీని ప్రధానిగా ఎన్నుకున్నట్లయితే ఈ రాష్ట్రానికి ప్రత్యేక హోదాతోపాటు, పోలవరం ప్రాజెక్ట్ కూడా పూర్తి చేస్తారన్నారు. అఖిల భారత కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవాన్ని సంతరించుకుంటుందని తెలియచేశారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు

**: బి శ్రీనునాయక్**

**చిలకలూరిపేట, నవంబర్29, ప్రభాతవార్త:** అక్రమ అరెస్ట్‌లతో ఉద్యమాన్ని ఆపలేరు అని రాష్ట్ర గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు బి శ్రీనునాయక్ అన్నారు. మంగళవారం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి రావటం కోసం బీసిలకు హామీ ఇచ్చి మళ్లి అధికారంలోకి రావటం కోసం ఎస్టీలకు ఉన్న 6శాతం రిజర్వేషన్లు హరించివేసేందుకు కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి, బోయ, ఇతర సామాజిక వర్గాల వారిని ఎస్టీ జాబితాలో చేర్చేందుకు జివో నెంబర్ 52ను జారీ చేయటమే కాకుండా మాజీ ఐఎఎస్ అధికారి శ్యామ్యూల్ ఆనంద్‌కుమార్‌తో కూడాక ఏక సభ్య కమిటి ఏర్పాటు చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా సంఘ నాయకులు ఛలో తాడేపల్లికి శ్రీకారం చుట్టారని దీనితో నెల్లూరు, అనంతపురం, కృష్ణ, గుంటూరు, పల్నాడు జిల్లాల గిరిజన సంఘ నాయకులను అర్ధరాత్రినుంచి తెల్లవారు ఝామున ఏడు గంటలవరకూ అరెస్ట్‌లు చేస్తూనే ఉన్నారనితెలిపారు. అరెస్టల ద్వారా ఉద్యమాన్ని అపలేరని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎపి గిరిజన సంఘాల ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు బాణావతు చిన్ననాయక్, అధ్యక్షుడు పాలపర్తి శ్రీనివాసరావు, సహయ కార్యదర్శి దేవర డేవిడ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



## మృతులకు ఎమ్మెల్యే 'నంబూరు' నివాళి

**పెదకూరపాడు, నవంబర్ 29 ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన మండపాలు బాబు భార్య మాధవి, గురుబిక్షం లు అనారోగ్యంతో మృతిచెందారు. వారి మృతి సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వారి భౌతికకాయాలను సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి మృతి పట్ల సంతాపాన్ని, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## 30 గ్రామాల రైతులకు భూహక్కు పత్రాల పంపిణీకి రంగం సిద్ధం



**యడ్లపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో జగనన్న భూ హక్కు భూ సర్వేకు సంబంధించి ఫేజ్ వన్‌లో 80గ్రామాలలో రీసర్వే పూర్తి అయ్యిందని, రికార్డులు పూర్తిచేసే ప్రక్రియ ఇప్పటికి 70గ్రామాలలో పూర్తిగావిస్తుందని, 30గ్రామాలలో భూహక్కు పత్రాలు వచ్చాయని త్వరలో రైతులకు భూ హక్కు పత్రాలు స్థానిక ప్రజా ప్రతినిధుల సమక్షంలో పంపిణీచేయటం జరుగుతుందని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ తెలిపారు. స్థానిక యడ్లపాడు గ్రామంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని అయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అయన పాత్రికేయులకు వివరిస్తూ ముఖ్యంగా పల్నాడు ప్రాంతములో భూములలో సుబాబులు పంటలు ఉమ్మడిగా వ్యవసాయం చేస్తున్న రైతులు వారి హద్దులు చూపితే వెంటనే భాగపంపిణీలు చేయటం జరుగుతుదంని, వీరికి ప్రత్యేకంగా ఎల్‌పిని తయారుచేసి సమస్యలు లేకుండా భూ సర్వే భూ హక్కు పత్రాలు పంపిణీ సులువు అవుతుందని, ప్రజలు, రైతులు భూ సర్వే అధికారులు వచ్చిన తరుణంలో వారికి భూములకు సంబంధించిన గట్టు, రాళ్ళు చూపితే వారికి ఎటువంటి సమస్యలు లేకుండా పరిష్కరించటానికి మేమందరం సహకరించటం జరుగుతుందన్నారు. కొత్త భూ హక్కు పత్రాలుకు కొత్త ఎల్‌పీఎమ్‌లు ఇవ్వటంతో అవి అప్పటి నుండి పరిగణనలోకి వస్తాయని, అప్పటి వరకు ఉన్న పాతవి తీసివేయటం జరుగుతుందని తెలిపారు.

## 'స్టడీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలి'



**యడ్లపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త :** జిల్లాలోని అనుభవజ్ఞు లైన వారిచే తయారు చేయించిన స్టడీ మెటీరియల్ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్దులకు ఉచిత పంపిణీ జరుగుతుందని, కావున మెటీరియల్‌ను ఉపయోగించుకొని విద్యార్దులందరూ మంచి ఫలితాలను సాధించాలని ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ విద్యార్దులను కోరారు. యడ్లపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో అమె పాల్గొని విద్యార్దులకు స్టడీ మెటీరియల్ అందజేసారు. పాఠశాల హెచ్‌ఎమ్ జి శివపార్వతి, ఎంపీటీసి కీర్తి అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈ రహదారిలో ప్రయాణం నరకమే!



**యడ్లపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సొలస నుండి ఫిరంగిపురం వెళ్ళే అర్ అండ్ బీ రహదారి ప్రయాణికులకు ఇబ్బంది కరంగా మారింది. కొండవీడు మేజర్ కాలువ వద్ద నుండి చెంఘీసా ఖాన్‌పేట గ్రామం దాటే వరకు మోకాళ్ళలోతు గుంటలు వల్ల వర్షం పడిన సమయంలో నీరు నిండానిలవటంతో వాహన దారులు ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రి సమయాలలో ప్రమాదాలు చోటుచేసు కుంటున్నాయని, దీనిపై అధికారులు శ్రద్ద చూపి రోడ్డు మర్మమ్మత్తులు నిర్వహించాలని కోరుతున్నారు. చిన్నవాహనాలకు అడుగు బాగాన రోడ్డు తగలటం వల్ల వాహనాలు దెబ్బతింటున్నాయని అంటున్నారు. నిత్యం అనేక మంది ప్రయాణించే ఈ మార్గంలో ఇంత పెద్ద గుంటలు పడినా అర్ అండ్ బీ అధికారులు చర్యలు తీసుకోకపోవటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

## వంటగ్యాస్ లీకై వృద్ధురాలికి గాయాలు

**చిలకలూరిపేట, నవంబర్29, ప్రభాతవార్త:** పట్టణంలో చీరాల రోడ్‌లో నివాసం ఉంటున్న పొట్టి సుబ్బాయమ్మ అనే వృద్దురాలు ఒంటికి మంటలు అంటుకోవటంతో గాయాల పాలైన సంఘటన జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలో చీరాల రోడ్‌లో పొట్టి సుబ్బాయమ్మ (80) ఒంటరిగా నివాసం ఉంటున్నారు. మంగళ వారం వృద్దురాలు సుబ్బాయమ్మ ఉదయం అగర వత్తులు వెలిగించుదామని అగ్గిపుల్లతో వెలిగించడంతో అప్పటికే గ్యాస్ లీక్ అయి ఉండటంతో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మంటలలో వృద్దురాలు గాయపడింది. స్థానికులు 108 అంబులెన్స్‌ను సమాచారం ఇవ్వడంతో సిబ్బంది హుటాహుటిన ఈయంటి శోభన్‌బాబు, పైలట్ రాములు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రధమ చికిత్స అందించారు. అప్పటికే ఆమె శరీరం 60శాతం కాలిపోయినట్లు తెలిపారు. మెరుగైన చికిత్సకోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## విచ్చలవిడిగా నకిలీ స్టాంప్‌పేపర్ల విక్రయాలు

**పాతస్టాంప్ పేపర్లు సరఫరా- చోద్యం చూస్తున్న అధికారులు**



**కారంపూడి, నవంబరు 29 ప్రభాతవార్తః** ఎక్కడా లేని విధంగా విచ్చలవిడిగా నకిలీ స్టాంప్ పేపర్ల విక్రయాలు మండల కేంద్రమైన కారంపూడిలో జోరుగా సాగుతున్నాయని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అమరసైదారావు అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాల నాటి స్టాంప్ పేపర్లను భూ ఆక్రమణదారులకు విక్రయిస్తున్నారని అన్నారు. ఇతర ప్రాంతాల నుంచి రహస్యంగా తెప్పించుకొని చీకటి వ్యాపారం చేస్తున్నా సబ్ రిజిస్ట్రార్ అధికారులు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు. రూ. 5ల స్టాంప్‌ను రూ. 50 వేల వరకు విక్రయిస్తూ సంపాదనే ధ్యేయంగా స్టాంప్‌ల విక్రయాలు జరుగుతున్నాయన్నారు. స్థానిక గాంధీబొమ్మ సెంటర్లో ఉన్న ఓ వ్యాపారి స్టాంప్ వెండర్‌గా ఉంటూ స్టాంప్ పేపర్లు విక్రయాలు చేసి అగ్రిమెంట్లు కూడా తయారు చేస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు అండదండలు ఎక్కువగా ఉన్నాయన్నారు. నకిలీ స్టాంప్ పేపర్లు, దశాబ్ధాల కాలానికి సంబంధించి పాత స్టాంప్ పేపర్లపై నూతనంగా లభించిన బాండు పేపర్ల విక్రయాలు జరుగుతున్నా అధికారులు మౌనం వహిస్తున్నారన్నారు. దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి చీకటి వ్యాపారానికి అడ్డుకట్ట వేస్తామన్నారు.

## మండలంలో రూ.20,92,10,991 విలువైన పనులు

**- 'ప్రజావేదిక'లో అధికారుల వెల్లడి**

**మాచర్ల, నవంబరు 29 ప్రభాతవార్తః**

మాచర్ల మండల పరిధిలో గత రెండేళ్లుగా జాతీయ ఉపాధిహామీ పథకం కింద చేసిన పనులపై మంగళవార పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద అధికారులు ప్రజావేదిక నిర్వహించారు. రెండు వారాలపాటు సామాజిక తనిఖీ బృందం మండలంలోని గ్రామాల్లో పర్యటించి నివేదికను సిద్ధం చేసింది. మండలంలో రూ. 20,92,10,991 ల విలువైన పనులు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. దీనిపై సోషల్ ఆడిట్ జరిపారు. ఉపాధిహామీ, ఆర్‌డబ్ల్యూఎస్, హౌసింగ్, అటవీ తదితర శాఖల ఆధ్వర్యాన జరిగిన పనులను వివరించారు. ఈ ప్రజావేదికలో డ్వామా పీడీ గంగవరపు జోసఫ్‌కుమార్, ఎంపీడీవో సురేష్ విజయ్‌కుమార్, జడ్పీటీసీ మల్లుస్వామి, బూడిద శ్రీనివాస్ యాదవ్, ఎస్ఆర్పీ పున్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.




## నేడు మునిసిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

**వినుకొండ, నవంబర్29, ప్రభాతవార్త:** నేడు పురపాలక సంఘం కౌన్సిల్ అత్యసర సమావేశం ఉదయం 11.30 గంటలకు ఏర్పాటు చేయడం జరిగిందని సభ్యులు హాజరుకావాలని మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అజెండాలోని అంశాలను చర్చించి ఆమోదించడం జరుగుతుందన్నారు.

## 1నుంచి మోదేపల్లి, జమ్మలమడక మేరకు వారబంది

**నూజెండ్ల, నవంబర్29, ప్రభాతవార్త:** డిసెంబర్ 1 తేది నుంచి మోదేపల్లి జమ్మలమడక మేజర్‌కు వారబంది అమలు చేస్తున్నట్లు ఎన్ఎస్పి అధికారులు తెలియజేశారు. మండలంలోని రవ్వారం గ్రామంలోని హెడ్ రెగ్యులేటర్ వద్ద రైతులతో సమావేశం మంగళవారం నిర్వహించారు. మొదట జమ్మలమడక ఐదు రోజులు అనంతరం ఐదు రోజులు మోదేపల్లి మేజర్లుకు నీళ్ళు ఇచ్చే విధంగా నిర్ణయించారు. బయ్యారం హెడ్ రెగ్యులేటర్ నుంచి కాలువ సామర్థ్యం మేరకు నీటిని విడుదల చేయించేందుకు అధికారులు కృషి చేయాలని ములకలూరు మాజీ డిసి టీడీపీ నాయకులు కాకాని వీరాంజనేయులు సూచించారు. కార్యక్రమంలో ముండ్లమూరు డిఈఈ బి పూర్ణచంద్, పల్నాడు, ప్రకాశం ఎన్ఎస్పి అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మా గోడు పట్టించుకోండి సారూ!



**వినుకొండ, నవంబర్29, ప్రభాతవార్త:** వినుకొండ నుండి నూజెండ్ల వెళ్ళే ఆర్‌అండ్‌బి రహదారి రైల్వే బ్రిడ్జి మరమత్తులు కారణంగా మూసివేయడంతో నూజెండ్ల మండల ం నుంచి వివిధ గ్రామాల చెందిన ప్రజలకు పట్టణానికి వచ్చే క్రమంలో నిత్యం ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతున్నారు. ప్రత్యామ్నాయ చర్యలు చూపాల్సిన ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంబేద్కర్ నగర్ సమీపంలోని డైవర్షన్ రోడ్డును మరమ్మత్తులు చేయకుండా అధికారులు చోద్యం చూస్తున్నారు. ఏనుగుపాలెం రైల్వే గేటు గంటల తరబడి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నామని వాపోతున్నారు. సమస్యను పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని డైవర్షన్ రోడ్డు మరమ్మతుత్తులు వెంటనే చేయాలని కోరుతున్నారు.

## జగనన్న విద్యా స్టడీ మెటీరియల్ పంపిణీ



**శావల్యాపురం, నవంబర్29, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన శావల్యాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదో తరగతి విద్యార్థులకు ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ వారు తయారు చేసిన జగనన్న విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్‌ను పీసీ ఛైర్మన్ పల్లపాటి శ్రీనివాసరావు, ఇన్‌చార్జి హెచ్‌ఎం జంగాల అనితలు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, పారెళ్ళ తిరుమల గురుబాబు, శివ నాగేశ్వరరావు, ముప్పాళ్ళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాసవిక్లబ్ జిల్లా గవర్నర్‌గా విజయలక్ష్మి



**వినుకొండ, నవంబర్29, ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన ఖజ్జాయం విజయలక్ష్మి వాసవిక్లబ్ జిల్లా గవర్నర్‌గా 2023 ఏడాదికిగాను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా ఎలక్షన్ ఆఫీసర్ పొట్టి హనుమంతరావు తెలిపారు. పిడుగురాళ్ళ పట్టణంలోని రాయల్ కన్వెన్షల్ హాలులో జరిగిన వార్షిక సమావేశం నందు ఈ ఎన్నిక జరిగినట్లు పేర్కొన్నారు. పలవురు నూతన గవర న్నర్ విజయలక్ష్మికి అభినందనలు తెలిపారు.

## మ్యాక్సికేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**రొంపిచర్ల, నవంబర్ 29 ప్రభాతవార్త :** మ్యాక్సికేర్ సాయితిరుమల హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ యనమదల వెంకటరామయ్య ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో తమ హాస్పటల్ ఆధ్వర్యంలో ఉచిత సేవలను అందిస్తున్నామన్నారు. మండలంలోని ఇక్కుర్రు గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ నిపుణులు డాక్టర్ ఎం.గౌతమ్, జనరల్ వైద్య నిపుణులు డాక్టర్ ఎం.శంకర్ పాల్గొని 150 మందికి పైగా గ్రామస్తులకు బిపి, షుగర్, గ్యాస్ట్రబుల్ తదితర వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బిపి, షుగర్ వ్యాధులు అన్ని వ్యాధులకు మూలమని ఛైర్మన్ డాక్టర్ వెంకటరామయ్య తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో వైద్య శిబిరం నిర్వహించామన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వై.శివప్రదీప్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో అన్ని గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## వైభవోపేతంగా సుబ్రహ్మణ్య షష్ఠి వేడుకలు



**నకరికల్లు, నవంబర్ 29 ప్రభాతవార్త :** నకరికల్లు సుబ్రహ్మణ్యస్వామి షష్ఠి వేడుకలు మండల కేంద్రమైన నకరికల్లులో మంగళవారం వైభవోపేతంగా నిర్వహించారు. స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఈ కార్యక్రమం జరిగింది. షణ్ముఖ సుబ్రహ్మణ్యస్వామి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ అర్చకులు విశ్వనాథశాస్త్రి, కృష్ణమూర్తి శాస్త్రి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. షష్ఠి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి కావడి వేడుక, గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం పంచామృతాలు, సుగంధద్రవ్యాలు, సుగంధ లేపనాలతో విశేష అభిషేకాలు, హోమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## ప్రజాక్షేత్రంలో అధికారపార్టీకి ఓటమి తప్పదు : 'నాగోతు'

**నకరికల్లు, నవంబర్ 29 ప్రభాతవార్త :**

ప్రజాక్షేత్రంలో అధికారపార్టీకి ఓటమి తప్పదని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు. మంగళవారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. ఎన్నికలకు ఏడాది కాలం ఉండగానే రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులను భౌతికంగా లేకుండా చేయాలని, భయపెట్టాలని, బెదిరించాలని అధికారపార్టీ ప్రయత్నిస్తుందన్నారు. అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన టిడిపికి ఎటువంటి భయాలు ఉండబోవన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, ద్వితీయ శ్రేణి నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు రాక్షసంగా ఉంటున్నాయన్నారు. సాక్ష్యాత్తు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రిని హత్య చేసి ఉండేవారమని వ్యాఖ్యలు చేయడం, లోకేష్ తమ లక్ష్యం అంటూ మాట్లాడటం బరితెగించి మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసిన వారిపై 307 హత్యా నేరం కేసును తక్షణమే నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి వ్యాఖ్యలు చేసిన వారిపై పోలీసులు ఎందుకు చర్యలు చేపట్టడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా పోలీసులు కళ్ళు తెరవాలని, అధికారం ఎల్లప్పుడు ఒక వైపు ఉండదని గుర్తు పెట్టుకోవాలని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోతు శౌరయ్య అన్నారు.

## విద్యార్థులు ప్రాథమిక హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**మాచర్ల, నవంబరు 29 ప్రభాతవార్తః** విద్యార్థులు ప్రాథమిక హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి మధుబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్‌వీఆర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రాజ్యాంగంలో పౌరుల ప్రాథమిక హక్కులు , విధులపై నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాణ సభ, రాజ్యాంగ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని గౌరవించి రాజ్యాంగం కల్పించిన హక్కులను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది జి వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంకొండలో 'గడప గడపకు మన ప్రభుత్వం'

**బెల్లంకొండ, నవంబర్ 29 ప్రభాతవార్త :** తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన విధానాలు, చేసిన సంస్కరణలు పేదల పాటిట వరాలుగా మారాయని పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండల కేంద్రమైన బెల్లంకొండలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శంకరరావు పర్యటించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ బెల్లంకొండ మండలంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశామన్నారు. ప్రతి గ్రామంలో సచివా లయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రజల జీవన ప్రమాణాలు పెంచామన్నారు. ఇంటి ముందుకే పాలన తెచ్చి అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. బెల ్లంకొండ పంచాయితీ పరిధిలో రూ.14 కోట్లతో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. రూ.5.4 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేశామన్నారు.



**బెల్లంకొండలో రూ.20 కోట్లతో సంక్షేమాభివృద్ధి...**

పెదకూరపాడు నియోజకవర్గ పరిధిలోని మండల కేంద్రమైన బెల్లంకొండలో మూడున్నరేళ్ళలో సుమారు రూ.20 కోట్లతో సంక్షేమం, అభివృద్ధి జరగడం విశేషం. బెల్లంకొండ పంచాయితీ పరిధిలో రూ.14 కోట్లతో వివిధ సంక్షేమ పథకాల ద్వారా పేదల ఖాతాల్లో జమ కావడం విశేషం. జగనన్న అమ్మఒడి ద్వారా 451 మంది తల్లుల ఖాతాల్లో మూడేళ్ళలో రూ.1.75 కోట్లు జమ అయ్యాయి. వైఎస్సార్ రైతు భరోసా ద్వారా 360 మంది రైతులకు రూ.1.43 కోట్ల మేర సంక్షేమ సాయం అందింది. వైఎస్సార్ చేయూత ద్వారా 229 మందికి రూ.1.23 కోట్లు, విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా రూ.1.68 కోటుల లబ్ధిదారుల ఖాతాల్లో జమ అయ్యాయి. ఇవికాక పెన్షన్ల రూపంలో రూ.1.77 కోట్లు లబ్ధిదారులకు అందాయి. బెల్లంకొండలో రూ.4 లక్షలతో గ్రామ సచివాలయం, రూ.22 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.16 లక్షలత డిజిటల్ లైబ్రరీ రూ.1.75 లక్షలతో వెల్‌నెస్ సెంటర్ నిర్మించారు. బెల్లంకొండలో రూ.55 లక్షలతో సి.సి.రోడ్డు నిర్మించారు. రూ.30 లక్షలతో డ్రైన్లు నిర్మించారు. నాడు - నేడు ద్వారా రూ.87 లక్షలతో పాఠశాలలు బాగు చేశారు. ప్రతి ఇంటికి సురక్షిత మంచినీటి కోసం జలజీవన్ మిషన్ ద్వారా రూ.93లక్షలతో పనులు జరుగుతునా ్నయి. ఈ కార్యక్రమంలో నాయకులు చింతారెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నేడు రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం ...**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బెల్లంకొండలో బుధవారం ఎమ్మెల్యే శంకరరావు రెండవ రోజు పర్యటించనున్నారు. సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు పర్యటిస్తారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సంబంధిత అధికారులు పాల్గొనాలని కోరారు.

# 'ఆధునిక యాజమాన్య పద్ధతులతో అధిక లాభాలు'

**యడ్లపాడు, నవంబర్ 29, ప్రభాతవార్త :** ప్రస్తుత పరిస్థితులలో అధునాతన శాస్త్రీయ పద్ధతులలో యాజమాన్యం పద్ధతులు చేపట్టి కొద్దిపాటి మెలుకువలు పాటించినచో అత్యధిక లాభాలు సాధించవచ్చునని యడ్లపాడు పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ.

**..దూడల మరణాలు తగ్గించడం :** దూడ తల్లి గర్భంలో వుండగానే జాగ్రత్త పాటించి తల్లికి సరియైన పోషకాలు అందించాలి. తల్లికి డ్రై పిరియడ్‌లో పూర్తి విశ్రాంతినిచ్చి సరియైన మేత, పోషకాలు అందించాలని, దూడ పుట్టిన మూడు గంటలలోపే ముర్రుపాలు త్రాగించాలి. దీనివలన రోగనిరోధక శక్తి పెంపొందించుకొని దూడల మరణాలు తగ్గుతాయని అన్నారు.

**మొదటి ఈత వయస్సు :**

ఈ వయస్సు 4సంవత్సరాల నుంచి 3 సంవత్సరాలకు సాధించుట దూడ దశలోనే శాస్త్రీయ పద్ధతులలో పెంచువిధానం ప్రారంభించాలని, దీనికి అనగా 3నెలల వయస్సు వరకు శరీరబరువులో 1/10వ వంతు పాలు త్రాగించుతూ తర్వాత సమీకృత దూడల దాణా ఇస్తూ పచ్చిగడ్డి, ఎండుగడ్డి తగు మోతాదులో అందిస్తూ లవణ మిశ్రమాలు అందించినట్లైతే త్వరగా బరువు పెరిగి సరైన సమయంలో ఎదకు వచ్చి కట్టి, తక్కువ వయస్సులోనే దూడను పెడుతుందన్నారు.

**ఈతకు ఈతకు మధ్య వ్యవధి :**

ఇప్పుడు ఉన్న 2సంవత్సరాల వ్యవధిని అత్యల్పంగా ఒక సంవత్సరం వరకు సులువుగా తగ్గించవచ్చునని, మనం సాధారణంగా పశువుల జీవనానికి,మేత మరియు దాణా ఇస్తాం. పాడి పశువు ఒకసారి ఈనిన తరువాత 2నెలలలో తిరిగి కట్టి చూడి మేయాలంటే అపశువు పునరుత్పత్తి కొరకు అదనంగా దాణా ఇవ్వాల్సి ఉంటుందన్నారు. పశువు యొక్క ఈనిన చూడు కట్టిన వివరాలను నమోదు చేయలన్నారు. మూడు నెలలైనా చూడి నిలువకపోతే వెంటనే సరైన చికిత్స చేయించాలన్నారు.

**రోజూ పాల దిగుబడి :** ప్రతి పశువుకు ముక్కలు చేసే గడ్డి పచ్చి గడ్డిని లేదా ఎండు గడ్డిని సమపాళ్లలో మేపుతూ, సమీకృత దాణాను గేదె 2 లీటర్ల పాలకు ఒక కిలో దాణా మరియు అవుకు 2.5 లీటర్ల పాలకు ఒకకిలో దాణాయిస్తూ అదనంగా ఒక కిలో సాధారణ జీవనానికి యిచ్చినట్లైతే ప్రతి పశువు నుంచి దాని పూర్తి సామర్థ్యం మేర పాలను పొందవచ్చునన్నారు.

**సగటు ఈతలు :**

ఒక పశువు నుండి అత్యధికంగా 6 ఈతలలో పాలను, దూడలను పొందుటకు ఈత ఈతకు మధ్య వ్యవధిని పైన తెలిపిన ప్రకారం తగ్గించుకున్నట్లైతే అపశువు యొక ్క జీవితకాలంలో దాని పూర్తి సామర్థ్యమును ఉపయోగించుకొనవచు ్చనన్నారు.

# మహిళల అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి

**దుర్గి, నవంబర్ 29, ప్రభాతవార్త :**



మహిళ అభివృద్ధే రాష్ట్రాభివృద్ధి అని మాచర్ల శానససభ్యులు, ప్రభుత్వవిప్ పల్నాడు జిల్లా అభివృద్ధి చైర్మన్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం దుర్గిలో జరిగిన మాచర్ల నియోజకవర్గ స్థాయి స్వయం సహాయక సంఘాల మహిళా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అనేక సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. కుల, మత, వర్గ, పార్టీలకు అతీతంగా, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మహిళలు ఎదగటానికి అందిస్తున్న కృషి మరువలేనిదన్నారు. జీవనోపాధి కల్పనకు ప్రభుత్వం 78,672 కోట్ల రూపాయలు వెచ్చించిందన్నారు. నాటుసారా తయారీ అరికట్టేందుకు ప్రత్యామ్నాయ జీవనోపాధికి 58 మంది లబ్ధిదారులకు 58లక్షలు రుణ సహాయ చెక్కులను అందచేశారు. 310 మంది లబ్ధిదారులకు స్త్రీ నిధి జీవనోపాధుల రుణాల క్రింద రూ.1.43 లక్షల చెక్కులను అందించారు. 117 మందికి రూ.7,500లు ఖరీదు చేసే కుట్టు మిషన్లను అందించారు. ఈ రుణాలను వాయిదా పద్ధతిలో తీర్చుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్‌ను ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటారు. వెలుగు ఎసి శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడి బాలునాయక్, డియల్‌డిఎ గ్రబునాయక్, ఎంపిపిలు ఏచూరి సునీతాసాయిశంకర్, దాసరి చౌడేశ్వరి, జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, మార్కెట్‌యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, వైసిపి నాయకులు ఉన్నం వెంకటేశ్వర్లు, ఎగటీల బుచ్చిబాబు, కటకం చిన్నవెంకటయ్య, గంగవరపు వెంకటరెడ్డి, ఎంపిటిసి సభ్యులు కటకం గోపాల్, వెంకటేశ్వరరెడ్డి, మండలస్థాయి అధికారులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, వెలుగు, సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# చివలూరులో శ్రీకుమారస్వామికి ప్రత్యేక పూజలు

**కొల్లిపర, నవంబరు 29 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని చివలూరు శ్రీగంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో శ్రీకుమారస్వామి పుట్టినరోజు సందర్భంగా మంగళవారం అత్యంత వైభవంగా పూజలు నిర్వహించారు. పండితులు శివాలయంలో శ్రీగణపతి పూజ, శ్రీరామలింగేశ్వరస్వామికి ఏకరుద్రాభిషేకం, శ్రీసుబ్రమణ్యస్వామికి , శ్రీకుమారస్వామికి క్షీరాభిషేకం నిర్వహించారు. అనంతరం కాగడాహారతి, పుణ్యాహవచనం, అఖండదీపారాధన, మండపారాధన, మహాన్యాస పారాయణ, విశేష అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు జరిపారు. వివిధ అభిషేకాలు నిర్వహించడంతో శివాలయానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.



# ప్రజాసంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

## - ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**కొల్లిపర, నవంబరు 29 ప్రభాతవార్త:**



ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని ప్రజలు దానిని గుర్తు పెట్టుకోవాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని అత్తోట గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ వైసీపీ పాలన పట్ల ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. సంక్షేమాన్ని పొందిన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి జగన్మోహన్డ్డిని ఆశీర్వదిస్తూ మరలా పార్టీని అధికారంలోకి తీసుకు రావటానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగపుణ్యేశ్వరరావు, ఎంపిపి భీమవరపు పద్మావతి, ఎంపిడిఓ శ్రీనివాసులు, తహశీల్దార్ నాంచారయ్య, వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బొల్లిముంత పోతురాజు, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి, వైసీపీ నాయకులు దండా చిన్నా, యర్రు వీరయ్య, యర్రు సూర్యనారాయణ, యర్రు పెద్దాబ్బాయి, కటికి గోపీచంద్ వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం

**సత్తెనపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త :** సుబ్రమణ్యషష్ఠి సందర్భంగా పట్టణంలోని గోశాలలో శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యస్వామి కళ్యాణం మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్ర ్మం సుధాకరశాస్త్రీ అమృత హస్తములతో కళ్యాణ తంతు నిర్వహించారు. ప్రతి సంవత్సరం పట్టణంలో పి.మురళీకృష్ణశాస్త్రీ ఎంతో వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దానిలో భాగంగా మంగళవారం కార్యక్రమం జరిగింది. మొత్తం మూడు రోజుల కార్యక్రమాన్ని గోశాల ఉచితంగా అవకాశం కల్పించిన ఆర్యవైశ్య చలివేంద్ర సంఘం అధ్యక్షులు సింగరి మధుసూదనరావు, గోశాల అధ్యక్షులు మాడ రమేష్‌లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చక స్వాములతో పాటు అనేక మంది దంపతులు పాల్గొన్నారు.



# రాజుపాలెం మండల తెదేపా అధ్యక్షునిగా పెద్దిరాజు

**రాజుపాలెం, నవంబర్ 29 ప్రభాతవార్త :**

రాజుపాలెం టిడిపి మండల అధ్యక్షులుగా బలిజేపల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పెద్దిరాజును మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు అభినందించారు. అనంతరం పెద్దిరాజు మాట్లాడుతూ మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అందరిని కలుపుకొని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానన్నారు. టిడిపిప్రభుత్వంలోనే బిసిలకు సముచిత స్థానం లభిస్తుందని, అందుకు తన నియామకమే ఉదాహరణ అని అన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెనాయుడు, మాజీ ఎమ్మెల్యే వై.వి.ఆంజనేయులు తదితరులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అభినందన కార్యక్రమంలో సులభ వెంకట అప్పారావు, మాజీ సర్పంచ్ దుడ్డు అప్పారావు, తెలుగుయువత నాయకులు షేక్.అల్లాభక్షు, నల్లబోతుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# హమాలీల డిమాండ్లు నెరవేర్చాలని ఒంటి కాలుపై నిరసన

**పెదకూరపాడు, నవంబర్ 29 ప్రభాతవార్త :** హమాలీలు కూలీ రేట్లు పెంచాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో ఒంటి కాలుపై వినూత్న రీతిలో పెదకూరపాడులో సివిల సప్లయ్ గోడౌన్ దగ్గర నిరసన తెలిపినట్లు సిపిఐ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పదించక పోతే రోజుకొక రీతిలో నిరసన తెలపుతామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ప్రసాద్, నాగేశ్వరరావు, సుధాకర్, రాజారావు, పెదకూరపాడు టౌన్ సిపిఐ కార్యదర్శి పరగటి రాజు పాల్గొన్నారు.



# సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**దుర్గి, నవంబర్ 29, ప్రభాతవార్త :**

కేశ ఖండనశాల నాయిబ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎపి నాయిబ్రాహ్మణ కేశఖండనశాల జేఏసి అధ్యక్షులు గుంటుపల్లి రామదాసు అన్నారు. మంగళవారం ఆయన అడిగొప్పల నిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి దేవస్తానాన్ని దర్శించారు. ఆలయానికి వచ్చిన రామదాసును నాయిబ్రాహ్మణులు ఆలయ ఆలయ నిర్వహకులు ఘన స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రామదాసును ఘనంగా సత్కరించారు. కేశనఖండశాల నాయిబ్రాహ్మణులు తమ సమస్యలను రామదాసు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన సమస్యను ఆలయ ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబుతో సంప్రదించి పరిష్కరిస్తానని హామినిచ్చారు. ఆయన వెంట కేశఖండనశాల అధ్యక్షులు మాచర్ల లక్ష్మీనారాయణ, ముటుకూరి నాగరాజు, ఎజిఎల్ నారాయణ, జేఏసి సభ్యులు దూపాటి శ్రీనివాసరావు, ముటుకూరి కోటేశ్వరరావు, మాచర్ల కొండలు, కేశఖండనశాల నాయిబ్రాహ్మణులు ఉన్నారు.



# అదనపు బస్సు సర్వీసు కావాలి

## రోడ్డెక్కిన విద్యార్థులు

**వెల్దుర్తి, నవంబరు 29 ప్రభాతవార్తః** తమకు అదనపు బస్సు సర్వీసు కావాలంటూ మండలంలోని గుండ్లపాడులో విద్యార్థులు ఆందోళనకు దిగారు. మండలంలోని కండ్లకుంట మోడల్ స్కూల్‌లో ఆరు నుంచి పదో తరగతి వరకు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన సుమారు 100 మంది దాకా విద్యనభ్యసిస్తున్నారు. అయితే పాఠశాల సమయానికి ఒక బస్సు సర్వీసు మాత్రమే ఆర్టీసీ అధికారులు తిప్పుతున్నారు. ఈ బస్సు మాచర్ల నుంచి రావాలి. దీంతో మార్గ మధ్యంలో విద్యార్థులతోపాటు ప్రయాణికులు ఎక్కుతున్నారు. దీంతో తాము బస్సు ఎక్కేందుకు కూడా స్థలం ఉండడం లేదని వాపోయారు. తప్పనిపరిస్ ్థితుల్లో వేలాడుతూ పాఠశాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. తమకు వెంటనే అదనపు బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని కోరుతూ ప్లకార్డులు చేతబూని ఆందోళన జరిపారు.



# నాగార్జున కొండకు విద్యార్థులు

**విజయపురిసౌత్, నవంబరు 29 ప్రభాతవార్తః**

ఫారెస్ట్ రేంజ్ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యాన మంగళవారం నేచర్‌క్యాంపులో భాగంగా వెల్దుర్తి మండలం శిరిగిరిపాడులోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు



స్థానిక లాంచీ స్టేషన్ నుంచి నాగసిరి లాంచీలో ఉచితంగా నాగార్జున కొండకు చేరుకున్నారు. వీరికి అధికారులు కొండపై గల మ్యూజియంలోని బుద్ధుని జీవిత విశేషాలకు సంబంధించిన పాతిరాతి విగ్రహం, రాతి పనిముట్లు, శిల్పాలను గూర్చి వివరించారు. అలాగే విద్యార్థులు మాన్యుమెంట్స్పైన శ్రీచేత్యము, మహాస్థూపం, దలైలామా నాటి బోధి వృక్షాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి రేంజ్ ఆఫీసర్ కుసుమకుమారి, విజయనిర్మల, శ్రీనివాసులు, అనిల్‌కుమార్, ఖాసీం, అబ్దుల్లా, రవితేజ, ప్రిన్సిపాల పద్మ, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం జగన్‌కు కలిసిన మంత్రి 'అంబటి', 'నిమ్మకాయల'

**సత్తెనపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మంగళవారం తాడేపల్లిలోని ఆయన కార్యాలయం నందు రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు, వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మంగళగిరి నియోజకవర్గ పరిశీలకులు నిమ్మకాయల రాజనారాయణలు మర్యాదపూ ర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఎం జగన్‌కు పుష్పగుచ్ఛాలు అందజేశారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి మరింతగా కృషి చేయాలని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి సూచించినట్లు వారు తెలియజేశారు.



# నెరవేరనున్న కాశిపాడువాసుల రెండు దశాబ్దాల కల!

## - తారురోడ్డు పనులకు ఎమ్మెల్యే 'నంబూరు' శంకుస్థాపన

**పెదకూరపాడు, నవంబర్ 29 ప్రభాతవార్త :** మండలంలోని కాశిపాడు వాసుల దశాబ్దాల కల సాకారమైంది. సుమారు 23 ఏళ్ళుగా ఎదురు చూస్తున్న తారురోడ్డు పనులు ఎట్టకేలకు మొదలయ్యాయి. ఎప్పుడో 23 ఏళ్ళ క్రితం వేసిన తారురోడ్డు పాడైపోవడంతో ఎంతో మంది అధికారులు, పాలకులు చుట్టూ తిరిగారు. కానీ ఫలితం లేదు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు కాశిపాడు వాసుల కష్టాలు తెలుసుకొని తారురోడ్డు నిర్మాణం కోసం శ్రమించారు. అగ్రికల్చర్ మార్కెట్‌యార్డు నిధులతో తారురోడ్డు మంజూరు చేశారు. పెదకూరపాడు - అమరావతి రోడ్డు నుంచి కాశిపాడు గ్రామం వరకు తారు రోడ్డు నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. వీలైనంత త్వరగా రోడ్డు పనులు ముగించాలని అధికారులను ఆదేశించారు. ఎంతో మంది పాలకుల చుట్టూ తిరిగినా తమను పట్టించుకోలేదని కానీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తమ కష్టాలను గుర్తించి రోడ్డు నిర్మాణానికి సహకరించడంతో కాశిపాడు వాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# పేదలకు, వృద్ధులకు భోజనం ప్యాకెట్లు అందజేత

**సత్తెనపల్లి, నవంబర్ 29 ప్రభాతవార్త :** భరతమాత అన్నప్రసాద వితరణ పథకంలో దాత, దాతృత్వంతో నిరుపేదలకు, వృద్ధులకు, యాచకులకు మంగళవారం భోజన ప్యాకెట్లను దాతల చేతుల మీదుగా పంపిణీ చేశారు. పట్టణంలోని బిజెపిశాఖ ఆధ్వర్యంలో తాడువాయి రాములు భవన్ వద్ద భరతమాత పథకంలో భాగంగా పట్టణానికి చెందిన కీర్తిశేషులు గంతా వీరభద్రయ్య పుణ్య తిథి సందర్భంగా వీరి కుమారుడు చైతన్య కళా స్రవంతి, సహాయ కార్యదర్శి బొంతా శ్రీనివాసరావు - శ్యామల కుమారుడు అనీల్ ఆర్థిక సహాయంతో 40 మంది పేదలకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య కళా స్రవంతి సహాయ కార్యదర్శి కల్లూరి నాగ బ్రహ్మాచారి, నందూరి లక్ష్మీనారాయణ, కట్టా శంకరరావు, గద్దం శివ శంకరరావు, మురారిశెట్టి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# గణపవరంలో డెంగీ కేసు నమోదు

**రాజుపాలెం, నవంబర్ 29 ప్రభాతవార్త :** మండలంలోని గణపవరం గ్రామంలోని ఎస్.టి.కాలనీలో డెంగీ కేసు నమోదైనట్లు డాక్టర్ కె.వి.కృష్ణకుమారి మంగళవారం తెలియజేశారు. గ్రామంలోని చర్లంచర్ల వెంకటరమణ అనే మహిళ గత నాలుగు రోజులుగా జ్వరంతో బాధపడుతుంది. దీంతో ఆమెను చికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్యులు డెంగీ కేసుగా గుర్తించారు. వెంటనే వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో మెడికల్ క్యాంప్ నిర్వహించి ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వే నిర్వహించగా మరో ఇద్దరికి జ్వరం వస్తున్నట్లు గుర్తించామన్నారు. వారికి నిర్వహించిన పరీక్షల్లో సాధారణ జ్వరంగా రిపోర్టు వచ్చిందన్నారు. పంచాయితీ వారి సహకారంతో గ్రామంలో దోమల నివారణకు కాలువలలో ఆయిల్‌బాల్, ఎబ్బేటు పిచికారీ చేశామని, సున్నం, బ్లీచింగ్ చల్లించామని సత్తెనపల్లి సబ్ యూనిట్ మలేరియా అధికారి ప్రభాకరరెడ్డి తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని తాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు జీవనరావు, ఉషారాణి, ఎంఎల్‌ఎచ్‌పిలు అలేఖ్య, శిరీష, ఆరోగ్య కార్యకర్తలు విమల, ధనలక్ష్మి, సుబ్బారెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# అత్తలూరులో తోటబడి కార్యక్రమం

**అమరావతి, నవంబర్ 29 ప్రభాతవార్త :** మండలంలోని అత్తలూరు గ్రామంలో మిర్చి రైతులకు ప్రతి వారం నిర్వహించే తోటబడి కార్యక్రమంలో మంగళవారం మండల ఉద్యానశాఖాధికారి యు.శ్రీనిత్య పాల్గొన్నారు. కార్యక్రమంలో రైతులకు మిరపపంటను ఆశించే నల్లతామర పురుగు యాజమాన్య పద్ధతులను రైతులకు ఆమె తెలియజేశారు. ముఖ్యంగా నల్లతామర ఆశించు పంటలు, వాటికి ఆశ్రయం కల్పించు ఇతర కలుపు మొక్కలు, వాటి జీవన విధానం, నష్టపరిచే విధానం, ఆకులు, పువ్వుల మీద వాటి లక్షణాలను రైతులకు వివరించారు. ముఖ్యంగా యాంత్రిక పద్ధతులలో కలుపు యాజమాన్య పద్ధతితో పాటుగా నీలి, పసుపు రంగు అట్టలను ఎకరానికి 40-50 మొక్క ఎత్తుకు దగ్గరగా ఉండే విధంగా పెట్టుకోవాలని సూచించారు. జీవ నియంత్రణ పద్ధతులలో వేపనూనె 1000 పిపిఎం ఒక మిల్లీ లీటరుకి 1500 పిపిఎం లేదా 3000 పిపిఎం రెండు మిల్లీ లీటర్ల నీటికి జిగురుతో కలిసి పిచికారి చేయాలన్నారు. తామరపురుగు ఉధృతికి తట్టుకోవడానికి పైరుపై కప్పఫైకస్ ఆల్వరేజి 2 మిల్లీ లీటర్లు, ఎంటమోపాటోజనిక్ నెమటోడ్స్ 10 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు.

R.V.R. & J.C. COLLEGE OF ENGINEERING (Autonomous)
Chandramoulipuram, Chowdavaram, Guntur Dt-522019, Approved by AICTE, Permitted by Govt. of A.P.
Affiliated to ANU :: Non-minority institution :: Website: rvrjcce.ac.in; Ph:0863-2288201
Estd: 1985

MCA & MBA SPOT ADMISSIONS

Eligible candidates who wish to join in first year **MCA and MBA** are hereby informed to attend **Spot Admissions** at **10:30 a.m.**, on **05.12.2022** at the college premises with all original certificates and fee. Please visit our College websites rvrjcce.ac.in for details of vacant seats.

Dt: 29.11.2022 Sd/- PRINCIPAL

R.V.R. & J.C. COLLEGE OF ENGINEERING [Autonomous]
Chandramoulipuram, Chowdavaram, Guntur-522019, Approved by AICTE, Permitted by Govt. of AP
Affiliated to ANU :: Non minority institution :: NAAC 'A+' Grade
B.Tech., Courses Accredited by NBA - CSE, INF, EEE, MEC & CHE from 2021-22 to 2023-24.,
CIV & ECE from 2022-23 to 2024-25, Website: rvrjcce.ac.in; Ph:0863-2288201

ADMISSION NOTIFICATION FOR FIRST YEAR MCA & MBA CATEGORY-B SEATS

Applications are invited from eligible candidates for admission into I-Year MCA & MBA under 30% 'B' Category seats (which includes 15% Management Quota + 15% NRI Quota) for the academic year 2022-23 for the following courses.

| Course | MCA | MBA |
|---|---|---|
| Sanctioned intake | 60 | 120 |
| Category 'B' Seats (30%) | 18 | 36 |

Applications can be downloaded from the College website or can be directly obtained from the College Office from **30-11-2022** onwards. Filled in applications along with copies of relevant certificates and non-refundable Registration fees of Rs.1200/- for qualified candidates and Rs.1600/- for not qualified candidates in APICET-2022 in cash or by DD drawn on any nationalized bank in favour of the College, shall be submitted in the College Office in person between 10.00 am to 3.00 pm or by post, so as to reach on or before **02-12-2022**. The eligibility and admission will be as per Government rules. Tuition Fee etc., shall be paid as per the Govt. Orders. Merit / selected list will be displayed on the College website and Notice Board. For more details, visit college website.

Chowdavaram
29-11-2022

Sd/-
SECRETARY & CORRESPONDENT

# కాంగ్రెస్ సభలోకి దూసుకొచ్చిన ఎద్దు

# బిజెపి కుట్రేనని విమర్శలు

**అహ్మదాబాద్, నవంబరు 29:** గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ గడువు సమీపిస్తోంది. డిసెంబర్ 1వ తేదీన తొలి విడత, 5వతేదీన మలి విడత పోలింగ్ జరగనుంది. 8వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఇప్పటికే పోలింగ్‌ను ముగించుకున్న హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో కలిసి



ఓట్లను లెక్కిస్తారు. ఈ రెండు రాష్ట్రాల్లో ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉంది. ఈ దఫా ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనేది 8వ తేదీన తేలిపోతుంది. తొలి విడత పోలింగ్‌కు ఈ సయాంత్రంతో గడువు ముగియబోతోంది. దీంతో అన్ని పార్టీలు తమ ప్రచార ఉధృతిని పెంచాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సొంత రాష్ట్రం కావడం వలకల అందరి దృష్టీ ఈ ఎన్నికలపైనే నిలిచింది. ఫలితాలు ఎలా ఉంటాయనేది ఉత్కంఠభరితంగా మారింది. బిజెపిని అడ్డుకోవడానికి కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ సర్వశక్తులు అడ్డుతున్నాయి. ఈ రాష్ట్రంలో బిజెపిని ఓడించగలిగితే దాని సానుకూల ప్రభావం 2024 నాటి సార్వత్రిక ఎన్నికలపై పడుతుందని భావిస్తోన్నాయి. గుజరాత్‌లో మొత్తం 182 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వాటన్నింటికీ రెండు దశల్లో పోలింగ్ నిర్వహించడానికి కేంద్ర ఎన్నికల సంఘం ఇదివరకే నోటిఫికేషన్ జారీచేసిన విషయం విదితమే. డిసెంబర్ 1వ తేదీన 89 సీట్లు, 5వ తేదీన మిగిలిన 93 స్థానాలకు పోలింగ్‌ను షెడ్యూల్ చేసింది. మొత్తం 4,90,89,765 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. తమ అభ్యర్థులను ఎన్నుకోనున్నారు. ప్రచారం జోరుగా సాగుతోన్న నేపథ్యంలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. మోహసానాలో కాంగ్రెస్ ప్రచార సభ కొనసాగుతున్న సమయంలో ఓ ఎద్దు ఉన్నట్టుండి సభలో దూసుకొచ్చింది.

రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ వేదిక మీద ప్రసంగిస్తోన్న సమయంలో అనూహ్యంగా ఎద్దు కలకలం రేపింది. పరుగెత్తుకుంటూ వచ్చిన ఎద్దును చూసి, సభకు హాజరైన వారు గందరగోళానికి గురయ్యారు. తమ వైపు ఎక్కవ వస్తుందోనని భయపడ్డారు. దీనికి సంబంధించిన విడియోలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తోన్నాయి. వేదిక ఎదురుగా కాసేపు నిల్చున్న తర్వాత ప్రజల మధ్యకు దూసుకెళ్లింది. దీనితో వారు కుర్చీలను ఎత్తిపట్టుకుని దారి ఇచ్చారు. దీన్ని బిజెపి కుట్రగా అభివర్ణించారు అశోక్ గెహ్లాట్. కాంగ్రెస్ పార్టీ సభలు, సమావేశాలు ఎక్కడ జరిగినా దాన్ని భగ్నం చేయడానికి బిజెపి నాయకులు అవులు, ఎద్దులను ఉద్దేశపూర్వకంగానే ఎదులుతుంటారని విమర్శించారు.

# మోడీజీ మీకేమైనా రావణుడిలా వందతలలున్నాయా?

## ప్రధానిపై ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే





**గాంధీనగర్, నవంబరు 29:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న క్రమంలో రాజకీయ పార్టీలు ప్రచార జోరు కొనసాగిస్తున్నాయి. ఈ క్రమంలో ప్రధానమంత్రిని రావణుడితో పోలుస్తూ తీవ్ర విమర్శలు చేశారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే. ఎన్నికల ప్రచారం భాగంగా అహ్మదాబాద్‌లోని బెహ్రామ్‌పుర్‌లో నిర్వహించిన ర్యాలీలో ఈ మేరకు వ్యాఖ్యానించారు. దీంతో ఆయనపై బిజెపి వర్గాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. మేము మీ ముఖాన్ని కార్పొరేషన్ ఎన్నికలు, ఎమ్మెల్యే ఎన్నికలు, ఎంపి ఎన్నికలు సహా ప్రతిచోటా చూస్తున్నాం. మీకేమైనా రావణుడిలా వంద తలల ఉన్నాయా? మున్సిపాలిటీ, కార్పొరేషన్, ఎమ్మెల్యే సహా ఏ ఎన్నికల్లోనైనా మోడీజీ పేరుతో ఓట్లు అడుగుతుండటం గమనించాను. మోడీ మున్సిపాలిటీల్లోకి వెళ్లి పని చేస్తారా? మీకు అవసరమైనప్పుడు మోడీ వచ్చి సాయం చేస్తారా? అని ప్రశ్నించారు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే. ఖర్గే వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు బిజెపి ఐటి సెల్ చీఫ్ అమిత్ మాలవియా. ఆయన వ్యాఖ్యలు ప్రధాని మోడీని అవమానించటమేనన్నారు. గుజరాత్ ఎన్నికల వేడిని తట్టుకోలేక కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే మాటలు అదుపుతప్పుతున్నాయి. దాంతోనే ప్రధాని మోడీని రావణుడితో పోల్చారు.
గుజరాత్‌ను, ఆ రాష్ట్ర బిడ్డను కాంగ్రెస్ అవమానిస్తూనే ఉంది అని ఆయన విమర్శించారు. మరోవైపు బిజెపి అధికార ప్రతినిధి సంబిత్ పాత్ర సైతం ఖర్గేపై మండిపడ్డారు. పిఎం మోడీని రావణుడితో పోల్చడంతో యావత్ దేశం దిగ్భ్రాంతికి లోనైందన్నారు. ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ తీరును సూచిస్తున్నాయని విమర్శించారు.

## భారత్‌తో కొత్త వాణిజ్య ఒప్పందం: రిషి సునాక్

**లండన్, నవంబరు 29:** భారత్‌తో వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి తమ దేశం కట్టుబడి ఉందని యుకే ప్రధాని రిషి సునాక్ తెలిపారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంతో సన్నిహిత సంబంధాలను పెంచుకోవాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని తమ నిర్ణయం ఉండనున్నట్లు పేర్కొన్నారు. ఆయన లండన్‌లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ తన విదేశాంగ విధానాన్ని వివరించారు. స్వేచ్ఛ, పారదర్శకతల్లో బ్రిటన్ విధానాలకు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. తాను రాజకీయాల్లోకి రాక ముందు ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు పెట్టానని సునాక్ వివరించారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో పెట్టుబడులు పెట్టడం తప్పనిసరన్నారు. 2050 చివరి నాటికి ఈ ప్రాంతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థల్లో సగం విలువ కలిగి ఉంటుందని, అదే ఐరోపా-ఉత్తర అమెరికా కలిపి కేవలం నాలుగో వంతు మాత్రమేనని సునాక్ చెప్పారు. అందుకే యుకే ట్రాన్స్ పసిఫిక్ ఒప్పందం, సిపిటిపిపిల్లో చేరిందని, భారత్, ఇండోనేషియాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను చేసుకొనే అంశాన్ని పరిశీలిస్తోందన్నారు. మా తాతలు భారత్ నుంచి తూర్పు ఆఫ్రికా మీదుగా ఇక్కడకు వచ్చి స్థిరపడ్డారు. ఇటీవల కాలంలో హాంకాంగ్, అఫ్గానిస్థాన్, ఉక్రెయిన్‌ల నుంచి పలువురికి దేశంలో స్థానం కల్పించాం. ప్రజాస్వామ్య విలువలకు రక్షణగా మన దేశంలో నిలబడుతుంది అని పేర్కొన్నారు. చైనాతో యుకే సంబంధాలపై రిషి సునాక్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ దేశంతో సంబంధాల విషయంలో స్వర్ణయుగం ముగిసిందని అభివర్ణించారు. అలాగని ప్రచ్ఛన్న యుద్ధ శైలిలో ఉండకూడదని, ఆధునిక ప్రపంచంలో చైనా పాత్రను తక్కువ చేయలేమని పేర్కొన్నారు. చైనా ఆందోళనకు వ్యతిరేకంగా అణచివేత వైఖరిని ఎంచుకొందన్నారు.



## లిఫ్ట్ ఇస్తే కళ్లలో కారం కొట్టి కారుతో పరార్!

### ఢిల్లీలోని నోయిడాలో విచిత్రం

**న్యూఢిల్లీ, నవంబరు29:** ఢిల్లీలో నలుగురు దుండగులు బరి తెగించారు. లిఫ్ట్ ఇచ్చిన వ్యక్తి కారునే కొట్టేశారు. అతడి కళ్లలో కారం కొట్టి, బలవంతంగా కారు ఎత్తుకుపోయారు. ఈ ఘటన నోయిడాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే నోయిడాలోని సెక్టార్93లో ఉండే ఓ వ్యక్తి ఢిల్లీలో పని చేస్తున్నాడు. కారులో వెళుతుండగా మధ్యలో నలుగురు వ్యక్తులు ఆపి లిఫ్ట్ అడిగారు. తాము కూడా ఢిల్లీకే వెళుతున్నామని చెప్పారు. ఛార్జీలు ఇవ్వాలన్న ఒప్పందం మేరకు వారిరి ఆ వ్యక్తి కారులోకి ఎక్కించుకున్నాడు. అయితే కొద్ది దూరం వెళ్లేసరికి ఆ నలుగురు కారు యజమాని కళ్లలో కారం కొట్టేసి కారును గురుగ్రామ్, హర్యానా వైపు మళ్లించారు. మధ్యలో కారు యజమానిని బలవంతంగా కిందకు తోసి కారును ఎత్తుకు పోయినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై నోయిడా సెక్టార్ 20 పోలీస్‌స్టేషన్‌లలో సెప్టెంబరు 23న జీరో ఎఫ్ఐఆర్ నమోదయింది. ఫేజ్ 2 పోలీస్‌స్టేషన్ పరిధిలో నిందితులు ఉన్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసు కున్నట్లు నోయిడా పోలీస్ ఖాన్ తెలిపారు.



## భారత్ ఎదుగుదల టెక్నాలజీతో ముడి పడి ఉంది: జై శంకర్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** భారత ఎదుగుదల దేశీయంగా టెక్నాలజీ అభివృద్ధితో ముడిపడి ఉందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి డాక్టర్ ఎస్.జైశంకర్ అన్నారు. విదేశీ వ్యవహారాల శాఖ, కార్నెగి ఇండియా సంయుక్తంగా ఢిల్లీఓ నిర్వహిస్తోన్న 'ది గ్లోబల్ టెక్నాలజీ' సదస్సులో ఆయన మాట్లాడుతూ, మన శక్తిని బట్టే సామర్థ్యాలను నిర్ణయించే విభిన్నమైన ప్రపంచంలో మనం ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత ప్రపంచంలో డేటా ప్రాముఖ్యాన్ని వెల్లడిస్తూ బ్రిటన్ గణిత శాస్త్రవేత్త క్లైవ్ హంబీ వ్యాఖ్యలను జైశంకర్ ఉటంకించారు. 18వ శతాబ్దంలో చమురు పోషించిన పాత్రను 21వ శతాబ్దంలో డేటా పోషిస్తోందని పేర్కొన్నారు. డేటా అత్యంత విలువైన వనరుగా జైశంకర్ అభివర్ణించారు. దానిని సరైన విధంగా వెలికితీయాలన్నారు. టెక్నాలజీ, గ్లోబలైజేషన్ ఆర్థిక విషయాలన్నది వాస్తవం. కానీ అవి రాజనీతిశాస్త్ర అంశాలు కూడా గత రెండేళ్లుగా మన డేటా ఎక్కడ ఉంటోందన్న అంశంపై భారత్ దృష్టిపెట్టింది అని వెల్లడించారు. టెక్నాలజీకి సంబంధించిన భౌగోళిక రాజకీయాంశాల్లో భారత్‌కు టెక్నాలజీ ఎవరు ఇస్తున్నారు, ఎవరు భాగస్వాములవు తున్నారు, మన మార్కెట్ ఎక్కడ ఉంది అనే అంశాలు నిర్ణయిస్తాయని పేర్కొన్నారు. ఈ సదస్సు మూడు రోజుల పాటు జరగనుంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 215, ఒక్కరు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,72,068

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్29:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 215 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,72,068కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,36,471 మంది కోలుకోగా 4982మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,615కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,35,707కి చేరగా,79,86,861 మంది వరకు కోలుకున్నారు.1,48,406మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,26,118కి చేరింది.అందులో 67,52,899 మంది కోలుకున్నారు.71,492మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,162కి చేరింది.అందులో 40,29,259మంది కోలుకున్నారు.40,303మంది మరణించారు.

## చైనాలో మళ్లీ క్వారంటైన్ సెంటర్లు

**చైనా, నవంబరు 29:** కరోనా కేసులు మళ్లీ పెరుగుతుండడం, రోజు వారీ కేసులు 40వేలకుపైగా అటూ ఇటూగా నమోదవుతుండడంతో చైనా ప్రభుత్వం అప్రమత్తమైంది. పలు నగరాలలో క్వారెంటైన్ గదులు, ప్రత్యేక ఆసుపత్రుల నిర్మాణం చేపట్టింది. మేక్ షిఫ్ట్ పద్ధతిలో నిర్మిస్తున్న ఈ కట్టడాలను కరోనా బాధితులను క్వారెంటైన్‌లో ఉంచేందుకు ఉపయోగించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. సుమారు 1.30 లక్షలకుపైగా జనాభా ఉన్న గ్వాంగ్జూ సిటీ శివార్లలో ప్రత్యేక ఆసుపత్రులను ప్రభుత్వం నిర్మిస్తోంది. దీనికి సంబంధించిన ఫొటోలు, విడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. గ్వాంగ్జూ సిటీలో నిర్మిస్తున్న తాత్కాలిక ఆసుపత్రులు, క్వారెంటైన్ సెంటర్లలో 2.5 లక్షల మంది వైరస్ బాధితులకు ఆశ్రయం కల్పించవచ్చని ప్రభుత్వ అధికారులు వివరించారు. ఇటీవల సిటీలో కరోనా బారిన పడుతున్న వాళ్ల సంఖ్య పెరుగుతోందని, కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని తెలిపారు. ప్రస్తుతం రోజువారీ కేసులు ఈ సిటీలోనే 7వేల దాకా నమోదువుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చైనా రాజధాని బీజింగ్‌తో పాటు ఇతర మెగా సిటీల్లోనూ వైరస్ వ్యాప్తి ప్రమాదకరంగా పెరుగుతోందని సమాచారం. వైరస్ వ్యాప్తిని అడ్డుకోవడానికి అమలుచేస్తున్న జీరో కొవిడ్ పాలసీతోనూ ఉపయోగం లేకపోయిందని తెలుస్తోంది. పైగా జీరో కొవిడ్ పాలసీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున జనం రోడ్లపైకి వస్తున్నారు. దీని వల్ల కేసులు మరింత పెరుగుతున్నాయని, బాధితులలో లక్షణాలు కనిపించట్లేదని అధికారులు చెబుతున్నారు.



## కులాల కుమ్ములాటలో గాధ్వి ఎదురీత

# ఖంబాలియా స్థానంలో ముక్కోణపుపోటీ

**ఖంబాలియా(గుజరాత్), నవంబరు 29:** గుజరాత్ అసెంబ్లీఎన్నికల్లో ఇపుడు అందరి ఫోకస్ ఆప్ సిఎం అభ్యర్థిపైనే పడింది. ఇసుగాన్ గాద్విపోటీచేస్తున్న ఖంబాలియా స్థానంలో త్రిముఖ పోటీ నెలకొంది. ప్రస్తుత సిట్టింగ్ అభ్యర్థి ఎమ్మెల్యే విక్రమ్ మాదమ్, బిజెపి ములుభాయ్ బేరాతో ఆయన గట్టిపోటీ ఎదుర్కొంటున్నారు. ప్రముఖ గుజరాతీ యాంకర్‌గాపేరుపొందిన గాద్వి ఆప్‌లోచేరకముందు నిరుద్యోగులు, ఉపాధికల్పన, గ్రామీణ సమస్యలపైనే ఎక్కువ కృషిచేసారు. సామాజిక సమీకరణాలపరంగా కూడా ఆయనకు గట్టిపోటీ ఎదురవుతోంది. మాదమ్ రాజకీయాలోట్ల సీనియర్ మాజీ లోక్‌సభ ఎంపి కూడా. అలాగే బేరా కూడా రాష్ట్ర మాజీ మంత్రిగాపనిచేసారు. వీరు ఆహిర్ కులానికి చెందినవారు. నియోజకవర్గంలోముస్లిం ఓట్లు కూడా గణనీయంగా ఉన్న ప్రాంతంలో ఆహిర్ ఓటర్లు కూడా ఎక్కువసంఖ్యలోనే ఉన్నారు. ఇక్క అభ్యర్థి విజయంపై కులప్రభావం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఆప్ అభ్యర్థి గాద్వి కులస్తులు ఇక్కడ తక్కువగానే ఉన్నారు. అందువల్లనే ఆయనకు కొంత సవాల్ అనే చెప్పాలి. ముస్లిం ఓటర్లు సహజంగానే కాంగ్రెస్‌వైపు ఎక్కువమందిపనిచేస్తారు. అయితే గాద్వి తానొకర రైతు బిడ్డనని, ప్రతి ఒక్కరి సంక్షేమంకోసం పనిచేస్తానని, కేవలం కులస్తులకోసం పనిచేయనని అందరి సంక్షేమం తనకు ముఖ్యమని పేర్కొన్నారు. ఆప్ నేత ఢిల్లీ సిఎం అరవింద్‌కేజ్రీవాల్ మాట్లాడుతూ రికార్డుస్థాయిలో గాద్విగెలుస్తారని భరోసా ఇచ్చారు.కాంగ్రెస్, బిజెపిలు మాత్రం పోటీ మా రెండుపార్టీలమధ్యనే ఉంటుందని, ఆప్ మూడోస్థానంలో ఉంటుందని జోస్యం చెప్తున్నారు. అయితే ఆప్ సభ్యులుమాత్రం మాపార్టీ ప్రవేశంతో రెండుపార్టీలు వణికిపోతున్నాయని చెపుతున్నారు. బిజెపి ఈ స2ఈటును 2007, 2012ల్లోకూడా గెలిచింది. 2014లో జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ఆ తర్వాత 2017లో కూడా కాంగ్రెస్ పార్టీయే గెలిచింది. కంభాలియా దేవభూమి ద్వారక జిల్లాపరిధిలో ఉంటుంది. సౌరాష్ట్రప్రాంతంలోనికే వస్తుంది. రెండోదశ ఎన్నికల్లో ఈ సీటు పోలింగ్ జరుగుతుంది. ఓట్లలెక్కింపు డిసెంబరు 8వ తేదీ జరుగుతుంది.



## యూరప్‌లో 33 టన్నుల కొకైన్ పట్టివేత

## 6 దేశాల్లో 49 మంది అరెస్ట్

**దిహేగ్, నవంబర్ 29:** అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై ఐరోపా పోలీసులు ఉక్కుపాదం మోపారు. యూరప్ దేశాల్లో మూడింట ఒకవంతు కొకైన్ వ్యాపారం నిర్వహించే ఓ భారీ మాదకద్రవ్యాల నెట్‌వర్క్‌ను ఛేదించారు. దీనికి సంబంధించి దుబాయ్‌తోపాటు వివిధ దేశాల్లో 49మందిని అరెస్ట్ చేశామని యూరోపోల్ వెల్లడించింది. ఆపరేషన్ డిజర్ట్ లైట్ పేరుతో నవంబర్ 8 నుంచి 19వరకు చేపట్టిన ఈ ఆపరేషన్‌లో దాదాపు 33 టన్నుల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపింది. ప్రపంచ మార్కెట్‌లో దీని విలువ వేలకోట్ల రూపాయల్లో ఉంటుందని అంచనా.. యూరప్‌లో కొన్ని డ్రగ్స్ ముఠాలు కలిసి ఓ నెట్‌వర్క్‌గా ఏర్పడ్డాయి. ఈ ముఠాల కనుసన్నల్లో యూరప్‌లోకి పెద్దమొత్తంలో కొకైన్ దిగుమతి అవుతోంది. ఈ ఆపరేషన్‌లో దుబాయ్‌లో నెదర్లాండ్స్, స్పెయిన్,ఫ్రాన్స్‌కు చెందిన ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. మరోవైపు స్పెయిన్‌లో 13మంది, ఫ్రాన్స్‌లో ఆరుగురు, బెల్జియంలో 10మంది, నెదర్లాండ్స్‌లో 14మందిని స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. వీరి నుంచి సుమారు 33 టన్నుల డ్రగ్స్ జప్తు చేసినట్లు యూరోపోల్ పేర్కొంది. నెదర్లాండ్స్‌కు చెందిన ఓ అనుమానితుడిది ఈ నెట్‌వర్క్‌లో కీలకపాత్రగా భావిస్తున్నామని యూరోపోల్ తెలిపింది. ఆ నిందితుడు 2020,2021ల్లో వేల కిలోల కొకైన్‌ను తమ దేశంలోకి అక్రమంగా రవాణా చేశాడని నెదర్లాండ్స్ అధికారులు తెలిపారు. డ్రగ్స్ అక్రమ రవాణా కోసం ఈ ముఠాలు తీవ్ర నేరాలకు పాల్పడ్డాయని వారు తెలిపారు. దక్షిణ అమెరికా నుంచి బెల్జియంలోని యాంట్‌వెర్ప్, నెదర్లాండ్స్‌లోని రోటర్‌డ్యామ్ ఓడరేవుల ద్వారా వ్యాపారం సాగుతోందని పేర్కొన్నారు.



## శివసేన పార్టీ చీలిక వర్గాల వివాదంపై వచ్చే నెల 12న వాదనలు వింటాం: ఇసిఐ

**ముంబై, నవంబరు 29:** మహారాష్ట్రలోని రెండు శివసేన పార్టీకి చెందిన చీలిక వర్గాల వివాదంపై వాదనలు వినడానికి వచ్చే నెల 12వ తేదీని నిర్ణయించినట్లు కేంద్ర ఎన్నికల సంఘం మంగళవారం పేర్కొన్నది. శివసేన పార్టీలోని రెండు చీలక వర్గాల వారు పార్టీ పేరు, ఎన్నికల చిహ్నామైన విల్లు, బాణం గుర్తు తమదంటే తమదని వాదులాడుకుంటున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఈ మేరకు నిర్ణయం తీసుకున్నది. అయితే శివసేన పార్టీకి చెందిన రెండు వర్గాల వారిని నవంబరు 23వ తేదీకల్లా వారి వారి వాదనలకు బలపరిచే వివరాలు, డాక్యులమెంట్లను సమర్పించాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘం గత నెల 8న, ఈ నెల 12న మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. ఈ రెండు చీలిక వర్గాలకు కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి అవకాశం ఇస్తూ వచ్చే నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఇంకేమైన డాక్యుమెంట్లు ఉంటే సమర్పించడానికి అనుమతి ఇచ్చింది.



## ఉజ్జయినికి బయలుదేరిన రాహుల్ జోడోయాత్ర

**సాన్వేర్(ఎంపి), నవంబరు 29:** రెండురోజుల విరామంతర్వాత భారత్‌జోడో యాత్రను ఎఐసిసి నాయకుడు రాహుల్‌గాంధీ ఇండోర్‌జిల్లాలోని సాన్వేర్ పట్టణం నుంచి ఉజ్జయినికి ప్రారంభించారు. రాహుల్‌తోపాటు ఇతర కాంగ్రెస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్‌సింగ్; మాజీ ఎంపి ప్రేంచంద్ గుడ్డు, మాజీ రాష్ట్ర మంత్రి కమలేశ్వర్‌పటేల్‌లు కూడా రాహుల్ వెంట జోడోయాత్రలో పాల్గొన్నారు. ఉదయం ఆరు గంటలకే సాన్వేర్ పట్టణంనుంచి పాద యాత్రను ప్రారంభించారు. రాష్ట్ర కాంగ్రెస్ మహిళా ప్రతినిదులు నూరిఖాన్, అర్చనా జైస్వాల్‌లు కూడా గాంధీతో జతకలిసారు. పాద యాత్రలో ఆయనతో పార్టీపరమైన చర్చలు జరిపారు. ఉదయం పది గంటలకు అల్పాహారం కోసం నినోరా గ్రామంలో కొద్దిసేపు ఆగింది. నినోరా సమీపంలోని జైన్ ఆధ్మాతిక ప్రాంగణాన్ని సందర్శిస్తారు. అనంతరం ఉజ్జయినిలోని మహాకాళేశ్వర్ దేవాలయాన్ని సందర్శిస్తారు. సాయంత్రం ఉజ్జయినిలో బహిరంగసభలో పాల్గొంటారు. మాల్వానిమార్ ప్రాంతంలో మొత్తం 380 కిలోమీటర్లు జోడోయాత్ర కొనసాగుతుంది. మధ్యప్రదేశ్‌లోనే మొత్తం 12 రోజులు కొనసాగుతుంది. అనంతరం వచ్చేనెల 4న రాజస్థాన్‌లోకి ప్రవేశిస్తుంది.

మహారాష్ట్ర నుంచి ఈనెల 23వ తేదీ గాంధీ కొనసాగిస్తున్న జోడోయాత్ర బుర్హాంపూర్ జిల్లాలోకి ప్రవేశించింది.

## చైనాలో ఫుట్‌బాల్ మ్యాచ్ ప్రసారాల పైనా ఆంక్షలు!

**బీజింగ్, నవంబర్ 29:** చైనాలో కరోనా కేసుల నియంత్రణ కోసం ఆ దేశ ప్రభుత్వం ఆంక్షల్ని మరింత కఠినం చేస్తోంది. ఖతార్ వేదికగా జరుగుతున్న ఫుట్‌బాల్ మ్యాచ్‌ల ప్రసారాలపైనా ఆంక్షలు విధించింది. అందులో భాగంగా మాస్క్ ధరించని ప్రేక్షకుల ముఖాలను ప్రసారాల్లో దగ్గరగా చూపించొద్దని చైనాలోని బ్రాడ్‌కాస్టింగ్ సంస్థలను ఆదేశించింది. ఆదివారం జరిగిన జపాన్..కోస్టారికా మ్యాచ్‌కు సంబంధించి మాస్క్ లేకుండా గ్యాలరీలో కేరింతలు కొడుతున్న ప్రేక్షకుల వీడియోలను చూపించకుండా..ఆటగాళ్ళ, స్టేడియంలోని అధికారుల దృశ్యాలను మాత్రమే సిసిటివి స్పోర్ట్స్ ప్రసారం చేసింది. చైనా సోషల్ మీడియా యాప్‌లలో ప్రత్యక్ష ప్రసారమైన మ్యాచ్‌కీ..టివి ఛానళ్లలో ప్రసారమైన మ్యాచ్‌కీ మధ్య వ్యత్యాసం ఉండటాన్ని పలువురు యూజర్లు సోషల్ మీడియాలో పోల్చి చూపారు. ఇటీవల చైనాలో కరోనా కేసులు పెరుగుతుండటంతో ఆ దేశ ప్రభుత్వం తమ జీరో కొవిడ్ విధానంలో భాగంగా కఠిన ఆంక్షల్ని అమలు చేస్తోంది. లాక్‌డౌన్, క్వారంటైన్ నిబంధనల్ని తిరిగి అమలులోకి తెచ్చింది.



## ప్రపంచంలో 64.67 కోట్ల వైరస్ కేసులు 66.38 లక్షలమంది మృతులు

**జెనీవా, నవంబరు 29:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ విస్తరిస్తూనే ఉంది. అగ్రరాజ్యాలకంటే చిన్న దేశాల్లోనే ఈ వైరస్ వ్యాప్తి కలవరం కలిగిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా మంగళవారం నాటికి మొత్తం 64.67 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.38 లక్షలమందిచనిపోయారు. మరో 36,370 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 62.51కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.49 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 23.79 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.60 లక్షలమందిచనిపోయారు. మరో 7607 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.23 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.53 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.91 కోట్లమందికి కరోనాసోకి 15.64 లక్షలమందిచనిపోయారు. మరో 8065 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.45 కోట్లకు పైగా నమోదుకాగా మరో 29.54 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 19.89 కోట్లమందికివైరస్ సోకి వారిలో 14.97 లక్షలమంది చనిపోయారు. మరో 9545 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 71.22 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో 6.50 కోట్ల మందికి కరోనాసోకి వారిలో 13.35 లక్షలమందిచనిపోయారు. 10,167 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.31 కోట్లకుపైగా నమోదు కాగా వారిలో 5.69 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులురన్నారు.

## కాల్పుల విరమణను ఉల్లంఘించిన పాక్ తాలిబన్ టిటిపి

**ఇస్లామాబాద్,నవంబర్ 29 :** పాకిస్థాన్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న కాల్పుల విరమణ ఒప్పందాన్ని విరమిస్తున్నట్లు నిషేధిత తెహ్రీక్ ఎ తాలిబన్ పాకిస్థాన్(టిటిపి) ప్రకటించింది. దేశ వ్యాప్తంగా (పాకిస్థాన్‌లో) దాడులకు పాల్పడా లంటూ తమ ఫైటర్లను ఆ సంస్థ ఆదేశించింది. పాకిస్థాన్ సైన్యం తమ దేశంలోని ముజాహిదీన్లకు వ్యతిరేకంగా చర్యలు చేపట్టినందున టిటిపి ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొంది. సాయుధ పోరాటం ద్వారా పాక్‌లో అధికారంలోకి రావాలని టిటిపి ప్రయత్నిస్తోంది. వరుస దాడులతో పాక్ ప్రభుత్వానికి కునుకులేకుండా చేస్తోంది. ఈ ఏడాది జూన్‌లో పాక్ ప్రభుత్వంతో టిటిపి కాల్పుల విరమణ ఒప్పందం చేసుకుంది. అయితే, ఒప్పందాన్ని ఉల్లంఘించారంటూ ఇరుపక్షాలు పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే టిటిపి ప్రకటన రావడం గమనార్హం. టిటిపి అనేది పలు ఇస్లామిక్ సాయుధ మిలిటెంట్ సంస్థల కూటమి. దీనిని పాకిస్థాన్ తాలిబన్ సంస్థగా అభివర్ణిస్తారు. పాక్ సైన్యానికి వ్యతిరేకంగా 2007లో బైతుల్లా మెహసూద్ దీనిని స్థాపించాడు. అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్లది, టిటిపిది ఒకటే భావజాలం. టిటిపికి అల్‌ఖైదాతోనూ సంబంధాలున్నాయి. టిటిపి ఉగ్రవాదులు అఫ్ఘాన్ సరిహద్దుల్లో ఆశ్రయం పొందుతూ పాక్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఈ సంస్థ పాక్‌లో పదుల సంఖ్యలో హింసాత్మక ఘటనలకు పాల్పడి వందలమందిని బలితీసుకుంది. ముఖ్యంగా పాక్ సైనిక శిబిరాలు, చెక్‌పోస్టులపై టిటిపి మెరుపు దాడులు చేసి పెద్దసంఖ్యలో సైనికులను హతమార్చింది.

# స్టేట్ బ్యాంక్ సిబ్బంది చేతివాటం
## కస్టమర్ ఖాతా నుండి రూ.42 లక్షలు విత్‌డ్రా

**తాడేపల్లిగూడెం,నవంబర్29,ప్రభాతవార్త:** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్.బి.ఐ) బ్రాంచిలో ఇద్దరు ఉద్యోగులు చేతివాటం ప్రదర్శించి ఒక ఖాతాదారుడు ఖాతా నుంచి రూ.42 లక్షలు అక్రమంగా కాజేశారు. దీనికి సంబంధించి ఇద్దరు బ్యాంకు ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. తాడేపల్లిగూడెం




అ రెస్టయిన బ్యాంకు ఉద్యోగులు

టౌన్ పోలీస్ సర్కిల్ స్టేషన్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో భీమవరం డిఎస్పీ బండారు శ్రీనాథ్ ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. తాడేపల్లిగూడెం పట్టణం సుబ్బారావుపేటకు చెందిన యెలిశెట్టి నరసింహారావుకు అతని చెల్లితో కలిపి ఎస్.బి.ఐ. మెయిన్ బ్రాంచిలో బ్యాంకు ఖాతా ఉంది. ఈ ఖాతాలో సుమారు రూ.43 లక్షలు వరకు నగదు ఉండేది. అయితే ఖాతాదారుడు ధ్యానం చేసుకునేందుకు గాను పుట్టపర్తి సాయిబాబా సన్నిధికి వెళ్లారు. ఈ ఏడాది (2022) ఫిబ్రవరిలో తిరిగి వచ్చి బ్యాంకుకు వెళ్లి ఖాతాలో చూసుకోగా రూ.43 లక్షలకు గాను రూ.42 లక్షలు లేకపోవడాన్ని గుర్తించారు. దీంతో ఈ విషయాన్ని పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. ఆ ఖాతాకు ఎటువంటి ఫోన్ నెంబరు లింకు గాని, ఎ.టి.ఎం. గాని లేదని గుర్తించారు. ఇది గమనించిన బ్యాంకు ఉద్యోగులు రాయచోటి జిల్లా గాలివీడు ఎస్.బి.ఐ. బ్రాంచిలో పరిచయం ఉన్న అప్పలరాజు, పవన్‌కుమార్ అనే అసిస్టెంట్ మేనేజర్ పూసపాటి వెంకట నవీన్‌కుమార్ అనే క్లర్క్ సహాయంతో ఆ ఖాతాకు దుండగులు చెప్పిన ఫోన్ నంబర్ ను అనధికారికంగా, బ్యాంకు నియమావళిని ఉల్లంఘించి ఖాతాకు లింక్ చేశారు. అనంతరం ఆ ఫోన్ నెంబర్ సహాయంతో 27-యుపిఐ ట్రాన్సాక్షన్ ద్వారా నగదును వివిధ రాష్ట్రాలలో దుండగులు పరిచయస్తులైన వారి ఖాతాలకు బదిలీ చేసి నగదును కాజేసినట్లు పోలీసులు దర్యాప్తులో తేలింది. బ్యాంకు ఉద్యోగులు ప్రమేయంతోనే ఈ నగదు కాజేసినట్లు గుర్తించారు. ఈ విషయాన్ని బ్యాంకు యాజమాన్యానికి తెలియజేసి ఆర్‌బిఐ నియమ,నిబంధనల మేరకు ఫిర్యాదుదారుడికి ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని బ్యాంకు యాజమాన్యంతో పోలీసులు సంప్రదింపులు జరిపారు.

దీంతో కాజేసిన రూ.42 లక్షలు మొత్తాన్ని తిరిగి చెల్లించారు. ఈ కేసులు నిందితులు కోసం పోలీసులు హర్యానా, ఢిల్లీ, అస్సాం రాష్ట్రాలలో విచారించి వారి వివరాలను సేకరించారు. ఈ కేసులు ప్రధాన నిందితులైన బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్, క్లర్క్ లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకుని నిందితులను అరెస్టు చేసిన తాడేపల్లిగూడెం పట్టణ సి.ఐ. నాగరాజును, ఎస్ఐలు గరగ జ్యోతి ప్రసాద్, బోనగిరి రాజు లను, సిబ్బందిని డిఎస్పీ బండారు శ్రీనాథ్ అభినందించారు.

# నిన్న రాకెట్.. నేడు లాంచ్‌ప్యాడ్
## అంతరిక్ష రంగంలో మరో మైలురాయి



**శ్రీహరికోట (తడ), నవంబర్ 29 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రైవేటు రంగానికి పెద్దపీట వేస్తోందనడానికి మరో గుఘన'కార్యం మొదలైంది. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ స్టార్టప్ వారు మన శ్రీహరికోట నుంచి విక్రమ్-ఎస్ పేరుతో తొలి ప్రైవేటు రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారు. ప్రస్తుతం చెన్నైకి చెందిన స్టార్టప్ అగ్నికుల్ వారు ఏకంగా షార్‌లో తమ సొంత లాంచ్‌ప్యాడ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఈ చిన్న లాంచ్‌ప్యాడ్ నుంచి డిసెంబర్‌లో అగ్నికుల్‌కు చెందిన రాకెట్ నింగికి ఎగరనుంది. ప్రైవేటు అంతరిక్ష పరిశోధనా రంగ అంకుర సంస్థలలో అగ్నికుల్ కాస్మోస్ కూడా ముఖ్యమైనది. షార్ నుంచి అగ్నిబాణ్ పేరుతో సొంతంగా ప్రయోగ వేదికను వీరు నిర్మించుకున్నారు. దీనితో పాటు మినీ మిషన్ కంట్రోల్ సెంటర్ కూడా ఈ సంస్థ ఆధ్వర్యాన ఏర్పాటైంది. ఇటీవల ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ వీటిని ప్రారంభించి అగ్నికుల్ ప్రతినిధులతో మాట్లాడారు. దేశంలో మొట్టమొదటి రాకెట్‌ను తెలంగాణకు చెందిన స్కైరూట్ తయారు చేయగా, మొట్టమొదటి లాంచ్‌ప్యాడ్‌ను తమిళనాడుకు చెందిన అగ్నికుల్ నిర్మించుకుంది. భారతదేశం మొట్టమొదటిసారి ఒక ప్రైవేటు వారి లాంచ్‌ప్యాడ్ నుంచి అంతరిక్షంలోకి రాకెట్లను పంపడం డిసెంబర్‌లో మొదలుకానుంది. మొన్నటి స్కైరూట్ వారి రాకెట్ శ్రీహరికోటలోని సౌండింగ్ రాకెట్ కాంప్లెక్స్ నుంచి అంతరిక్షంలోకి దూసుకెళ్లింది. ఇప్పుడు అగ్నికుల్ వారి రాకెట్ వారి సొంత లాంచ్ ప్యాడ్ నుంచి ఎగరనుంది. అయితే ఈ రెండు రాకెట్ల ప్రయోగాల సమయంలో ఇస్రోకు చెందిన రాడార్లు, టెలిమెట్రి, టెలికమాండ్ వంటి సాంకేతిక సహాయం అందిస్తున్నాయి. అగ్నికుల్ వ్యవస్థాపకుడు శ్రీనాథ్ రవిచంద్రన్ ఆధ్వర్యాన ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అగ్నికుల్ రాకెట్ అగ్నిబాణ్ 100 కిలోల బరువు ఉన్న ఉపకరణాలను 700 కిలోమీటర్ల ఎత్తుకు తీసుకెళ్లాలని ప్రయత్నిస్తోంది. 2017లో శ్రీనాథ్ రవిచంద్రన్, ఎస్‌విఎం మొయిన్, ప్రొఫెసర్ ఎస్ఆర్ చక్రవర్తి, అగ్నికుల్ కాస్మోస్ ప్రైవేట్ లిమిటెడ్ అంకుర సంస్థను స్థాపించారు. ఇన్‌స్పేస్‌తో డిసెంబర్ 2020లో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఇస్రో ఆధ్వర్యాన సొంత రాకెట్లు, సొంత లాంచ్‌ప్యాడ్‌ను అగ్నికుల్ నిర్మించుకుంది.



సీమ జిల్లాలో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్న రైల్వే జిఎం ఎకె జైన్

# సీమ జిల్లాలో రైల్వే జిఎం విస్తృత తనిఖీలు
## పలు చోట్ల ప్రశంసలు - మరికొన్ని చోట్ల అక్షింతలు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 29 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తన వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం గుంతకల్లు రైల్వే సుడిగాలి పర్యటన చేశారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాల్లో విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ పర్యటనలో పలు చోట్ల ప్రశంసలు, మరికొన్ని చోట్ల అక్షింతలతో మొత్తం మీద జీఎం పర్యటన మిశ్రమంగా కొనసాగింది. నిర్ణీత కార్యక్రమం ప్రకారం ఆయా విభాగాల జోనల్ ప్రిన్సిపల్ ఉన్నతాధికారులైన శ్రీనివాసరెడ్డి, పిడి మిశ్రా, అమిత్‌గోయెల్, ధనుంజయులు, జి.జాన్‌ప్రసాద్, నీరజ్ అగర్వాల్, ఎ.వెంకట్‌రెడ్డి, ద్వివేది, రవీంద్రనాథ్‌రెడ్డి, డా.డి.రామారావు, రాజీవ్ కిషోర్, సిన్హా, రాజారాం, అమరేంద్ర, గుంతకల్లు డిఆర్‌ఎం కె.వెంకటరమణారెడ్డిలతో కలిసి గుత్తిలో కొత్తగా నిర్మించిన బైపాస్ రైల్వే లైన్ రైళ్ల రాకపోకల వివరాలను, రైలు మార్గం సామర్థ్యాన్ని, ఎల్‌సి గేట్ సెంటర్ 179ను, ట్రాక్షన్ సబ్ స్టేషన్‌లను తనిఖీలు నిర్వహించారు. జూటూరు-కోమళీల మధ్య పెన్నార్ వంతెనను, తాడిపత్రి రైల్వే కాలనిని, కొండాపురం వాటరింగ్ పాయింట్లను, కొండాపురం-ముద్దనూరు-ఎర్రగుంట్లల మధ్య 39.46 కిలోమీటర్లను వేగనిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఎర్రగుంట్ల యార్డులో గూడ్స్ రైళ్ల నిర్వహనను, కొత్తగా నిర్మించిన రన్నింగ్ రూమ్, ఆర్‌పిఎఫ్ బ్యారెక్స్, పార్కును ప్రారంభించారు. కడపలో రైల్వే స్టేషన్, ఆరోగ్య కేంద్రంలో తనిఖీలు చేశారు. కడప-పుల్లంపేట-అనంతరాజుపేట మధ్య 24 కిలోమీటర్ల మేర వేగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. కోడూరు రైల్వే స్టేషన్, యార్డు, రేణిగుంటలో సి అండ్ డబ్ల్యూ డిపో, క్రూ బుకింగ్ లాబీ, రన్నింగ్ రూంలలో తనిఖీలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో గుంతకల్లు రైల్వే డివిజన్‌కు చెందిన ఆయా విభాగాల సంబంధిత ఉన్నతాధికారులు బాలాజీ కిరణ్, ప్రశాంత్‌కుమార్, తులసీరాం, జయశంకర్ చౌహాన్, కుందా ప్రదీప్‌బాబు, సుదర్శనరెడ్డి, గంగరాజు, పుష్పరాజ్, మురళీ కృష్ణ, శివప్రసాద్ ప్రొటోకాల్ అధికారి మురళీధర, ఆయా విభాగాల సంబంధిత అధికారులు సీనియర్ సబార్డినేట్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ నుంచి శబరిమలకి ప్రత్యేక రైళ్లు
### 4 విశాఖ, 5 కొల్లం నుంచి ప్రారంభం

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 29 ప్రభాతవార్త** కరళ రాష్ట్రం శబరిమలైలో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దర్శనానికి వెళ్లే భక్తుల సౌకర్యార్థం రైల్వే శాఖ, విశాఖపట్నం నుంచి రాష్ట్రం మీదుగా కొల్లం విశాఖపట్నంల మధ్య ప్రత్యేక వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి కొల్లాం వెళ్లే నెంబర్ 08567 ప్రత్యేక ఎక్స్ ప్రెస్ రైలు డిసెంబర్ 04, 11, 18, 25, జనవరి 01, 08, 15 తేదీల్లో ప్రతి సోమవారం మధ్యాహ్నం 12 :55 గంటలకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొల్లం నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08568 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు కొల్లం నుంచి డిసెంబర్ 05, 12, 19, 26 జనవరి 02, 09, 16 తేదీల్లో ప్రతి సోమవారం రాత్రి 8:45 గంటలకు కొల్లాం నుంచి బయల్దేరి, విశాఖపట్నంకు మంగళవారం రాత్రి 11:50 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గం మధ్యలో దువ్వాడ, సామర్ల కోట, రాజమండ్రి, తాడేపల్లి గూడెం, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి జోలారుపేట, సేలం ఈరోడ్, తిరుప్పూర్, కోయంబత్తూరు, పాల్ఘాట్, త్రిశూర్, అలువ, ఎర్నాకులం, కొట్టాయం, చెంగనసేరి తిరువళ్ళ, చెంగనూరు, మవెలికెర, కన్యాకుల, సస్థకోట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

## ప్రధానమంత్రి యశస్వి స్కాలర్‌షిప్‌లకు ఎంపికైన శ్రీచైతన్య విద్యార్థులు



చైతన్యరామ్, భీమాల సిరిల్

**హైదరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** జాతీయ స్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) ద్వారా కేంద్ర సామా జిక న్యాయం, సాధికారత మం త్రిత్వశాఖ వారు దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి యంగ్ అచీవర్స్ స్కాలర్‌షిప్ అవార్డ్ స్కీమ్ ఫర్ వైబ్రెంట్ ఇండియా(పీఎం య శస్వి) ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి శ్రీచైతన్య స్కూల్ సఖినేటిపల్లి బ్రాంచ్ నుంచి భీమాల సిరిల్(ఈడబ్ల్యూఎస్ కేటగిరి) మరియు శ్రీచైతన్య స్కూల్ రాజ మండ్రి ఐపీఎల్ బ్రాంచ్ నుంచి ఎ చైతన్యరామ్(ఓబీసీ కేటగిరి) స్టేట్ ఫస్ట్ ర్యాంక్‌లు సాధించి స్కాలర్‌షిప్‌కు ఎంపికయ్యారు. వీరి ద్దరికి ఒక్కొక్కరికి సంవత్స రానికి రూ. 1,25,000 స్కాలర్‌షిప్‌ను కేంద్ర ప్రభుత్వం అందిస్తుంది. స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యా ర్థులకు శ్రీచైతన్య స్కూల్ డైరక్టర్ సీమ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య స్కూల్ డైరక్టర్ సీమ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, రీసెర్చ్ ఓరియంటెడ్ టీచింగ్ మెథడాలజీ, పటిష్టమైన అకడ మిక్ ప్రోగ్రామ్స్, మైక్రో లెవల్ టీచింగ్ సిస్టమ్, అంకిత భావంకారణమన్నారు.



## వైఎస్సార్సీ రాయలసీమకు ద్రోహం చేస్తోంది: సీమ టిడిపి నేతలు

**రేణిగుంట, నవంబరు 29 ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం రాయలసీమకు ద్రోహం చేస్తుందని రాయలసీమ టీడీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాయలసీమ అభివృద్ధి హక్కుల రక్షణ కోసం రేణిగుంట పాత చెక్‌పోస్టు సమీపంలోని ఓ ప్రైవేటు హోటళ్ళలో మంగళవారం సీమ జిల్లాల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. సమావేశంలో నేతలు వైకాపా ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డిపై ఘాటుగా విమర్శలు చేశారు. ప్రభుత్వం రాయలసీమకు ఏం చేసిందంటూ ప్రశ్నించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం రాయలసీమ అభివృద్ధి కోసం 10,740 కోట్లు ఖర్చు పెట్టిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 2,700 కోట్లు మాత్రమే ఖర్చుచేసిందన్నారు. హైదరాబాద్‌లో ఉన్న కృష్ణా, రివర్ బోర్డు ప్రధాన కార్యాలయంను రాయలసీమ వాసుల గొంతు నొక్కి కర్నూల్‌కు బదులు విశాఖపట్నంలో పెట్టడం వైకాపా ప్రభుత్వానికి రాయలసీమపై ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. సమావేశంలో టీడీపీ రాష్ట్ర, సీమ, జిల్లాల ప్రధాన నేతలు కాల్వ శ్రీనివాసులు, కోట సూర్య ప్రకాష్‌రెడ్డి, అమర్నాథ్‌రెడ్డి, పయ్యావుల కేశవ్, కిషోర్‌కుమార్‌రెడ్డి, సోమిశెట్టి వెంకటేశ్వరులు, బీసీ జనార్ధన్‌రెడ్డి, పనబాక లక్ష్మి, బొజ్జల సుధీర్‌రెడ్డి, సుగుణమ్మ, నరసింహయాదవ్, దోమలపాటి రమేష్, రెడ్డివారి గురువారెడ్డి, సూరా సుధాకర్‌రెడ్డి, హేమలత, ఎన్‌బీ సుధాకర్‌రెడ్డి, సప్తగిరి ప్రసాద్, శ్రీధర్‌వర్మ, స్థానిక నేతలు ముని చంద్రారెడ్డి, మహబూబ్ బాషా, చెర్లోపల్లి సుబ్రహ్మణ్యంరెడ్డి, కొరియర్ రవి, అడ్వకేట్ ఉదయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో సెమీక్రిస్మస్ వేడుకల గోడపత్రికలు ఆవిష్కరణ

**జగ్గయ్యపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ పరిధిలోని హైవే ఫుడ్‌ప్లాజా వద్ద మంగళవారం ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణమాదిగ సెమీక్రిస్మస్ వేడుకల గోడపత్రికలను ఆవిష్కరించారు. వత్సవాయి మండలంలోని మక్కపేట, గోపినేని పాలెం, మంగొల్లు గ్రామాల్లో నిర్వహిస్తున్న సెమీక్రిస్మస్ వేడుకలను విజయవంతం చెయ్యాలని ఈసందర్భంగా విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు ఫాస్టర్ జోసెఫ్, వత్సవాయి మండల గౌరవాధ్యక్షులు ఫాస్టర్ యేసుదయ, మేకల ఆనంద్‌కుమార్, క్రైస్తవ మైనార్టీ నాయకులు ఎం సురేష్, నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ సెక్రటరీ యండ్రాతి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





## డిసెంబర్ 2నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి..
### జిల్లాల్లో చంద్రబాబు పర్యటన

**మంగళగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రివర్స్ పాలన,ప్రజలు ఎదుర్కొం టున్న బాధలు,సమస్యలు,విధ ్వంసాలపై తెలుగుదేశం పార్టీ ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి? పేరిట కార్యక్రమం తలపెట్టింది.గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు జరిగే ఈ కార్యక్రమాన్ని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బుధవారం ఏలూరు జిల్లాలోని దెందులూరు నియోజకవర్గంలో ప్రారంభిస్తారు.వివిధ వర్గాల ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలు తెలుసు కోవడం,ప్రజలతో చర్చించడం,ప్రజల తరుపున ప్రభుత్వాన్ని నిలదీసే అంశాలతో కార్యక్రమం సాగనుంది.ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు మూడు రోజుల పాటు మూడు జిల్లాల్లో రోడ్‌షోలు, సభల్లో పాల్గొననునా ్నరు.మొదటి రోజు దెందులూరు, చింతలపూడి, రెండోరోజు పోల వరం, కొవ్వూరు, మూడో రోజు నిడదవోలు, తాడేపల్లిగూడెం నియోజకవర్గాల్లో చంద్రబాబు పర్యటించనున్నారు. డిసెంబర్ 2నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ శ్రేణులు,అసెంబ్లీ,పార్లమెంట్ ఇన్‌చార్జీలు,నాయకులు ఈ కార్యక్రమాన్ని తమ తమ నియోజకవర్గాల్లో మొదలు పెడతారని నారా చంద్రబాబు పిలుపునిచ్చారు.

## సుప్రీం కోర్టు తీర్పు శ్రీభాగ్ ఒడంబడికకి స్ఫూర్తి - అనంతలో భారీ ప్రదర్శన

**అనంతపురం, నవంబర్ 29 ప్రభాతవార్త బ్యూరో** మూడు రాజధానుల విషయంలో సుప్రీం కోర్టు వ్యాఖ్యలు శ్రీభాగ్ ఒప్పంద స్ఫూర్తిని కలగజేసిందని, ఇప్పటికైనా ఈ ప్రభుత్వం, రాజకీయ పార్టీలు, సుప్రీం కోర్టు వ్యాఖ్యలను దృష్టిలో పెట్టుకుని మూడు ప్రాంతాలను ఏక కాలంలో అభివృద్ధి చేయాలని కోరుతూ, శ్రీభాగ్ ఒప్పంద భాగస్వాములైన అనంతపురం వాసులు కీర్తిశేషులు కల్లూరు సుబ్బారావు విగ్రహం నుంచి, పప్పూరు రామాచార్యుల విగ్రహం వరకు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుపై తీవ్రమైన వ్యాఖ్యలు చేయడం, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుపై ఇది వరకే మాజీ హైకోర్టు న్యాయమూర్తులైన చంద్ర, శాసన వ్యవస్థలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీవ్రమైన జోక్యంచేసుకుందని, ఇది న్యాయవ్యవస్థకు మంచిది కాదని, న్యాయవ్యవస్థ తన పరిధులు దాటినట్లేననిచెప్పడం, ఆనాడే కలకలం రేపిందాన్నరు. అయినా ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. సుప్రీం కోర్టు న్నిటి రోజు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తమ పరిధిని దాటి, రాజధానిని నిర్మించడానికి కాల పరిమితులు విధించే అధికారం ఎవరిచ్చారని, మీరేమన్నా ప్లానర్సా..? ఇంజినీర్లా..? అని ప్రశ్నించడాన్ని బట్టి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో తీర ఉప చెప్పిన ఆ నాటి జడ్జిలు ఆత్మవలోకము చేసుకోవాలని, ఇప్పటికైనా ఈ రాష్ట్రంలో అన్ని రాజకీయ పక్షాలు ఏకకాలంలో మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఆలోచనకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ, కార్యదర్శి హనుమన్న, సభ్యులు వెంకటసుబ్బయ్య, కెపి.కుమార్, అశ్వర్థనారాయణ, శ్రీదేవి, రాజేశ్వరి, అనిల్‌కుమార్ గౌడ్, భాస్కర్, గంగప్ప, రెడ్డప్ప, రమేష్, నబిరసూల్ తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు కల్లూరు సుబ్బారావు విగ్రహానికి మానవ హక్కుల భాషా పూలమాలలు వేసి ప్రదర్శనను ప్రారంభించారు. పప్పూరు రామాచార్యులు విగ్రహానికి వెంకట సుబ్బయ్య, పూలమాలలు వేసి ప్రదర్శన కార్యక్రమాన్ని ముగించడం జరిగింది.





## సర్పంచులపై బుసకొడుతున్న వైఎస్సార్సీ పతనం తప్పదు: లోకేష్

**మంగళగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త :** పంచాయితీల విధులు,నిధులు మింగేసిన సర్కారు తీరుపై శాంతియుతంగా సర్పంచులు నిరసన తెలిపే కార్యక్రమాన్ని పోలీసు బలగాలతో భగ్నం చేయడం జగన్‌రెడ్డి సర్కారు నియంతృత్వ తీరుకి అద్దం పడుతోందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆగ్రహం వ్యక ్తంచేశారు.తిరుపతిలో ప్రారంభించిన "గ్రామాల అభివృద్ధికై సర ్పంచుల సమర శంఖారావం" కార్యక్రమానికి హాజరు కాకుండా చాలామంది సర్పంచులను ఎక్కడకక్కడే నిర ్బందించారని మరికొందర్ని అరెస్టు చేశారని,తిరుపతిలో పంచాయతీరాజ్ చాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబి రాజేంద్రప్రసాద్,ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీ ఇతర నేతలను అరెస్టు చేయడాన్ని లోకేష్ ఖండించారు.ఏపి సర్కారు ఖజానాకి మళ్లించిన రూ.8660కోట్ల ఆర్థిక సంఘం నిధులు తిరిగి సర్పంచుల పిఎఫ్ఎంఎస్ ఖాతాల్లో జమచేయాలని,గ్రామ సచివాలయాలను సర్పంచుల ఆధ్వర్యంలోనికి తీసుకురావాలని,సర్పంచులు ఏంపిటీసీలకు రూ.15వేలు,ఎంపిపీలు-జెడ్పిటీసీలకు రూ.30000లు గౌరవవేతనం ఇవ్వాలని,నరేగా నిధులు కూడా గతంలో మాదిరి సర ్పంచులకు ఇవ్వాలని,పాత పద్దతిలోనే పంచాయతీలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలనే న్యాయమైన డిమాండ్లు సాధనకి తలపెట్టిన సర్పంచుల శంఖారావాన్ని ఉక్కుపాదంతో అణిచివేసిన సర్కారు పతనం తప్పదని హెచ్చరించారు.నిధులు,హక్కుల కోసం పార్టీలకు అతీతంగా సర ్పంచ్‌ల సంఘం,పంచాయతీ చాంబర్ చేస్తున్న న్యాయమైన పోరాటానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని పేర్కొన్నారు.



## శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 29, ప్రభాతవార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో మార్గశిర మాసం సుబ్రహ్మణ్య షష్టి సందర్భంగా మంగళవారం ఆలయ స్థానాచార్యులు శ్రీ విష్ణుభట్ల శివప్రసాద శర్మ ఆధ్వర్యంలో శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామివార్ల కళ్యాణ్యం వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యముల నడుమ నిర్వహించడమైనది. అలాగే నిత్య పూజాధికాలైన రుద్రహోమం, కుంకుమ పూజ, శ్రీచక్ర నవావరణార్చన, సహస్ర దీపాలంకరణ తదితర పూజాధికాలు శాస్త్రోక్తంగా నిర్వహించారని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంభ తెలిపారు. అత్యధిక సంఖ్యలో భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.



## గ్రామంలో కెమికల్ కాలుష్యం - ఆందోళనలో ప్రజానీకం

**జగ్గయ్యపేట, నవంబర్ 29, ప్రభాతవార్త :** కెమికల్ కర్మాగారాల కారణంగా, నిబంధనలు పాటించకుండా వాయు, జల కాలుష్యాలకు కారణమవుతున్న కర్మాగారాలపై యుద్ధప్రాతిపదికన అవసరమైన చర్యలు తీసుకుంటారా ? లేక గ్రామాన్ని ఖాళీచేసి వెళ్ళమంటారా అంటూ గ్రామీణ ప్రజానీకం ఆవేదన వ్యక్తంచేస్తోంది. మంగళవారం పదుల సంఖ్యలో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట నివాశితులు సిఎం, పిఎస్, జిల్లా కలెక్టర్ డిల్లీరావు, తదితర సంబంధిత ఉన్నతాధికారులతోపాటుకు విజ్ఞప్తిచేశారు. షేర్‌మహ్మద్‌పేట గ్రామ పంచాయితీ పరిధిలో రామచంద్రునిపేట గ్రామానికి పోవు మార్గంలో గ్రామానికి 1.5 కి.మీటర్ల దూరంలో, గ్రామ హైస్కూలుకు అర కిలోమీటర్ సమీపంలోగల గ్రీన్‌టెక్ ఎన్విరోసొల్యూషన్స్ కంపెనీ వలన కాలుష్యాన్ని భరించలేక పోతున్నామని ప్రజలు వినతిపత్రంలో పేర్కొన్నారు. పనికి రాని వ్యర్థ పదార్థాలను తీసుకువచ్చి వాటిని బాగామండించి రసాయాలు తయారుచేస్తున్నారని, ఈప్రక్రియలో విషవాయువులు వెలువడుతున్నాయని వివరించారు. వ్యర్థాలను భూమిలోకి వదులు తుండటం వలన భూగర్భ జలాలు రంగు, వాసన మారిపోయి కనీసం మొక్కలకు పోసేందుకు కూడా ఉపయోగపడని విధంగా బోరుపంపుల నుండి కెమికల్‌తో కూడిన నీరు వస్తుందని వివరించారు. ఇటీవల విషవాయువుల కారణంగా హైస్కూలు బాలలు కళ్ళు తిరిగి పడిపోవటం, వాంతలు చేసుకోవటంతో తీవ్ర అస్వస్థతకు లోనై ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందాల్సి వచ్చిందని గుర్తుచేశారు. తాము ఎన్నిసార్లు ఫిర్యాదుచేసినా మా ఆరోగ్యం గురించి పట్టించుకునేవారు లేకపోయారని, సరైన అనుమతులు కూడా లేకుండా కర్మాగారం నడుపుతున్నారని ఆరోపించారు.



# వీధి వ్యాపారులకు సమగ్ర విధానం అమలు

## -జిఎంసి కమిషనర్ కీర్తి చేకూరి

**గుంటూరు నగరపాలక సంస్థ, నవంబర్ 29, ప్రభాతవార్త :** నగరంలోని వీధి వ్యాపారులను గుర్తించి వారికి సమగ్రవిధానం అమలుచేస్తూ వెండింగ్ పాలసీ అమలుకు చర్యలు తీసుకుంటున్నామని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.మంగళవారం కమీషనర్ చాంబర్‌లో పట్టణ ప్రణాళిక అధికారులు,మెప్మా సిబ్బంది,ట్రాఫిక్ పోలీసులు,వెండింగ్ కమిటీ సభ్యులతో గుంటూరు నగర వెండింగ్ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ వీధి వ్యాపారులకు ఎటువంటి సమస్యలు లేకుండా సమగ్ర విధానం తీసుకురానున్నామని తెలిపారు.ఇప్పటివరు నగరంలో సుమారు 4800మంది వీధి



వ్యాపారులను గుర్తించడం జరిగిందని,వీరు కాకుండా నగరంలో ఇంకా ఎవరైనా వీధి వ్యాపారులు ఉంటే కమిటీ సభ్యులు తదుపరి సమావేశంలో వివరాలు అందించాలని తెలిపారు.గుర్తించిన వీధి వ్యాపారులకు గుర్తింపు కార్డులు,వెండింగ్ సర్టిఫికేట్స్ అందించడం,వెండింగ్ జోన్లు ఏర్పాటుచేసి ఆయా జోన్లలో వీధి వ్యాపారులకు మార్కింగ్ ఇస్తామన్నారు.నగరపాలక సంస్థ పరిధిలో వీధి వ్యాపారులు ఎదుర్కొనే సమస్యలపై ఆయా సంఘాల ప్రతినిధులు లేదా వెండింగ్ కమిటీ ప్రతినిధులు తమ దృష్టికి తీసుకురావచ్చన్నారు.అనంతరం పాలసిలో బైలా, గ్రీన్,రెడ్,అంబర్ వెండింగ జోన్ల వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిటీ సభ్యులకు వివరించారు.సమావేశంలో డిప్యూటీ కమీషనర్ బి.శ్రీనివాసరావు,సిటి ప్లానర్ మూర్తి,డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య,ఏసిపిలు కాలేషా,బాబురావు,అజయ్‌కుమార్,ట్రాఫిక్ పోలీసు అధికారులు,వెండింగ్ కమిటీ సభ్యులు,సిఎంఎంలు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు విలువపై విజే కళాశాలలో అవగాహన

**మంగళగిరి, నవంబర్ 29, ప్రభాతవార్త :** ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు ఎంతో కీలకమని,18ఏళ్ళు నిండిన యువతీ యువకులందరూ విధిగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ జివి రాంప్రసాద్ సూచించారు.మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి ఆత్మకూరు గణపతినగర్ విజే డిగ్రీ కళాశాలలో మంగళవారం ఓటుహక్కు నమోదుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి విజే కళాశాల కరస్పాండెంట్ ప్రగధ రాజశేఖర్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఓటు ఎంతో విలువైందని,ఒక్క ఓటు తేడాతో ముఖ్యమంత్రి అభ్యర్థులే ఓడిన సందర్భాలు ఉన్నాయని



గుర్తుచేశారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతిఒక్కరూ ఓటు విలువ తెలుసుకోవాలన్నారు.18ఏళ్ళు నిండినవారు విధిగా ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఓటర్ కార్డులో తప్పులుంటే సవరణ చేయించుకోవాలని ఓటుకార్డుకు ఆధార్‌కార్డును అనుసంధానం చేసుకోవాలని ఆయన తెలిపారు.200మంది విద్యార్థులకు ఓటు నమోదు కార్యక్రమం విజే కళాశాలలో ఈనెల 30న జరుగుతుందని తహసీల్దార్ తెలిపారు.ఆత్మకూరు పంచాయతీ సెక్రటరీ సీతామహాలక్ష్మి,విఆర్వో సుష్మ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సీనియర్ నేత దండమూడి మనోజ్ మృతి



**తాడేపల్లి, నవంబర్ 29, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,చిర్రావూరు గ్రామ మాజీ సర ్పంచ్,తాడేపల్లి బాలాజీ గ్యాస్ కంపెనీ ఓనర్ దండమూడి మనోజ్‌కుమార్ మంగళవారం మధ్యాహ్నం 2గంటల సమయంలో మృతిచెందారు.మనోజ్‌కుమార్ గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు.ఆయన మృతికి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లు సంతాపం ప్రకటించారు.అలాగే పలువురు స్థానిక టిడిపి నేతలు జంగాల సాంబశివరావు,దానబోయిన సుందరరావు యాదవ్,ఆరుద్ర భూలక్ష్మి,షేక్ రియాజ్,తదితరులు మనోజ్ మృతదేహానికి నివాళులర్పించారు

# కాజాలో అన్నదానం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 29, ప్రభాతవార్త :** మంగళగిరి మండలం ఖాజా గ్రామంలో సూపర్‌స్టార్ కృష్ణ పెద్దకర్మ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని కృష్ణ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కృష్ణ నటించిన సినిమాలు రాజకీయాల గురించి సూపర్‌స్టార్ కృష ్ణ సాధించిన విజయాల గురించి సభలో



మాట్లాడారు.నల్లిబోయిన సాంబశివరావు ఓపెన్ ఎయిర్ థియోటర్‌లో ఆయన కుమారుడు డాక్టర్ కాళహస్తి ఆధ్వర్యంలో కృష్ణ నటించిన మూడు సూపర్‌హిట్ సినిమాలైన అగ్నిపర్వతం,అల్లూరి సీతారామరాజు,మోసగాళ్ళకు మోసగాడు సినిమాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కాళహస్తి నల్లిబోయిన,చెన్ను కాటంరాజు,తాడిబోయిన నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమల్లేశ్వరస్వామివారి హుండీల లెక్కింపు


**పెదకాకాని,నవబంర్29,ప్రభాతవార్త:** పెదకాకానిలోని శ్రీమల్లేశ్వరస్వామివారి దేవస్ధానములో మంగళవారం హుండీలు లెక్కింపు జరిగినది.దేవాలయములో ఉన్న అన్ని హుండీలను దేవస్ధానసహాయ కమీషనర్ యన్.శ్రీనివాసరెడ్డి మరియు పొన్నూరు దేవస్థానము సహాయకమీషనర్ ఆర్. రమణమ్మ పర్యవేక్షణలో కానుకుల హుండీలు తెరిచి లెక్కించుట జరిగినది. 45రోజులకు గానుహుండీల ద్వారా రూ.53,46,895 .లునగదు, బంగారము 59 గ్రాములు,వెండి-601గ్రా ములు,



10అమెరికన్ డాలర్లు మరియు ఇతర విదేశీ కరెన్సీ వచ్చినట్లు సహాయకమీషనర్ శ్రీనివాసురెడ్డితెలిపారు.కార్తీకమాసములో రూ.1,86,94,442 లు అదాయము వచ్చినదాని.ప్రత్యేక దర్శనం ద్వారా రూ.16,02,090.లు వచ్చాయిని అన్నారు.

# తిరువూరులో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ ఏర్పాట్లు చేయాలి

**ఎ కొండూరు, నవంబరు 29, ప్రభాత"వార్త" :** ఎన్‌టిఆర్ జిల్లాలో వెనుక బడ్డి గిరిజన మెట్ట ఎస్సీ తిరువూరు నియోజకవర్గ కేంద్రంలో విజయవాడ కేశినేని ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించాలని ట్రస్ట్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకుడు కేశినేని శివనాథ్ (చిన్ని)ని పట్టణ టిడిపి శ్రేణులు 20 కార్లలో విజయవాడ బయలుదేరి వెళ్లి మంగళవారం శివనాథ్ (చిన్ని) కలుసుకుని విజ్ఞప్తి చేశారు. తిరువూరు వెనుకబడ్డ ఎస్సీ నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బిసి ముస్లీం మైనార్టీ వర్గాలకు చెందిన పేద ప్రజలకు, వివిద రకాల రోగాలు, రుగ్మతలకు ఉచిత మెడికల్ క్యాంప్‌లు నిర్వహించడం ద్వారా ట్రస్ట్ ద్వారా వైద్య సేవలు తిరువూరులో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పేదలకు అండగా ఉంటామని ట్రస్ట్ చైర్మన్ శివనాథ్ (చిన్ని) హామి ఇచ్చారని టిడిపి శ్రేణులు తెలిపారు.



# రక్తదానం పట్ల యువత అవగాహన పెంపొందిచుకోవాలి

## --ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

**గుంటూరు, నవంబర్ 29, ప్రభాతవార్త :** ప్రతి విద్యార ్థి రక్తదాత కావాలనే నినాదంతో విద్యార్థిదశనుండే రక్తదానం పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి అన్నారు,మంగళవారం గుంటూరు ఏసి లా కళాశాల్లో జిజిహెచ్ బ్లడ్ బ్యాం క్,ఏసి లా



కళాశాల సంయుక్తాధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని లేళ్ళ అప్పిరెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో యువత విద్యార్థి దశనుండే రక్తదానంపై అవగాహన కలిగి రక్తదానం అలవాటు చేసుకోవాలని అన్నారు.

ఏసి లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గురవయ్య,కుగ్లర్ ఫిజియోథెరఫీ కాలేజ్ కరస్పాండెంట్ క్రరా హనోక్ బెంజిమన్ ఏసి కళాశాల ప్రిని ్సపాల్ డాక్టర్ కొమ్మాలపాటి మోజెస్,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక ్టర్ ప్రభావతి,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్,ఏసి లా కళాశాల విద్యార్థులు,సిబ్బంది పాల్గొన్నారు.దాదాపు 60మందికి పైగా విద్యార్థులు రక్తదానం అందించి తమ సేవా నిరతిని చాటుకున్నారు.

# 'ఫిజియోథెరపీ విద్యను విస్తృత పరచాలి'

**గుంటూరు, నవంబర్ 29, ప్రభాతవార్త :** ఫిజియోథెరఫీ విద్యను మరింత విస ్తృత పరచాలని ఎమ్మెల్సీ లేళ్ళ అపి ్పరెడ్డి అన్నారు.మంగళవారం కుగ్లర్ పిజియోథెరపీ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ మోస్ట్ రెవరెండ్ డాక్టర్ క్రరా హనోక్ బెంజిమన్ నేతృత్వంలో విద్యారు ్థలకు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్సీ లేళ్ళ అపి ్పరెడ్డి పాల్గొని విద్యార్థులకు



యూనిపామ్‌లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిజియోథెరపీ కాలేజీలో విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ చేయడం చాలా సంతోషదాయకమన్నారు. విద్యార్థులకు యూనిఫామ్ ఏర్పాటు చేసిన కాలేజి కరస్పాండెంట్ క్రరా హనోక్ బెంజిమన్ ను అపి ్పరెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఫిజియోథెరఫీ కాలేజి ప్రిన్సిపాల్ వైవి రావు,వైస్ ప్రిన్సిపాల్ ఎస్ ప్రశాంతి,ఆంధ్ర క్రైస్తవ కళాశాల ప్రిన్సిపాల్ కొమ్మాలపాటి మోజెస్,ఆంధ్ర క్రైస్తవ లా కళాశాల ప్రిన్సిపాల్ గురవయ్య,ఫిజియోథెరపీ కాలేజి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 1న అవగాహన...లో ఘంటసాల శతజయంతి వేడుక

**గుంటూరు కల్చరల్, నవంబర్ 29, ప్రభాతవార్త :** శతాబ్ది గాయకుడిగా ప్రసిద్ధి చెందిన అమరగాయకులు ఘంటసాల శతజయంతి వేడుకలను అవగాహన సంస్థ డిసెంబర్1వ తేది సాయంత్రం 6గంటలకు అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో నిర్వహించనుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ఈ వేడుకలను ఆలిండియా ఘంటసాల చైతన్యవేదిక రెండు తెలుగురాష్ట్రాల్లో విస్తృతస్థాయిలో జరుపుతున్న వేడుకలను నిర్వహిస్తుంది.ఘంటసాల స్వరం తెలుగువారి ఒక వరమని ఆమహాగాయకుని పాటలు రేపటి తరాలకు అందించడం పెద్దతరం సామాజిక బాధ్యత అంటూ అవగాహన సంస్థ జయంతి వేడుకలను నిర్వహిస్తుంది.మంచిపాటలు పాడేవారు,వినాలనుకునే వారు అందరూ ఈ జయంతి కార్యక్రమానికి హాజరు కావాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

# వైభవంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కల్యాణం

**గుంటూరు కల్చరల్, నవంబర్ 29, ప్రభాతవార్త :** వైభవంగా శ్రీవల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణే ్వరస్వామి కళ్యాణ మహోత్సవం స్థానిక మారుతీనగర్‌లోని శ్రీకంచి కామకోటి పీఠ శ్రీమారుతీ దేవాలయ ప్రాంగణంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి షష్ఠి సందర్భంగా ఈ రోజు శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణే ్యశ్వర స్వామి వారికి అభిషేకములు నిర్వహించి వైభవంగా



సామూహికంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవము అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో జరిగింది.60మంది దంపతులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది.పాలకమండలి సభ్యులు కొర్రపాటి రామారావు దంపతులు,కార్యవర్గ సభ్యులు పాల్ ్గన్న ఈ కార్యక్రమాన్ని కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

# 'దంత సమస్యలపట్ల నిర్లక్ష్యం తగదు'

**గుంటూరు కల్చరల్, నవంబర్ 29, ప్రభాతవార్త :** మన శరీరంలోని అన్ని భాగాలవలే దంతాలు కూడా చాలా ప్రాధాన్యం కలిగి ఉంటాయని వాటిని నిర్లక్ష్యం చేయవద్దని దంత సమస ్యలు,చికిత్స పై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అవగాహన సంస్థ ఆధ్వర్యంలో వరుసగా రెండోరోజు జరిగిన ఆరోగ్యసభలో ప్రముఖ దంతవైద్యులు డాక్టర్



సంపత్‌కుమార్ అన్నారు. ఆరోగ్య సభకు హాజరైన వారి సందేహాలను డాక్టర్ సంపత్ నివృత్తి చేశారు.అనంతరం సంస్థ సభ్యులు డాక్టర్ సంపత్‌కుమార్‌ను ఘనంగా సత్కరించారు. నరసింహారావు, కృష్ణారెడ్డి,మల్లేశ్వరరావు,వెంకటరావు తదితరులు ప్రసంగించారు.

# మహాప్రస్థానం అభివృద్ధికి కొల్లా శ్యామ్‌గంగాధర్ రూ.1,01,116 విరాళం

**గుంటూరు కల్చరల్, నవంబర్ 29, ప్రభాతవార్త :** స్థానిక స్థంబాలగరువు మహాప్రస్థాన కార్యాలయ ప్రాంగణంలో కొల్లా శ్యామ్ గంగాధర్ తల్లిదండ్రులు కొల్లా అప్పయ్యచౌదరి,లక్ష్మీతిరుపతమ్మల జ్ఞాపకార్థం మహాప్రస్థాన అభివృద్ధికోసం రూ.1,01, 116/-విరాళాన్ని చెక్‌రూపంలో మహాప్రస్థాన సేవాసమితి సహాయ కార్యదర్శి వల్లూరి తాండవకృష్ణకు అందించారు.ఈ సందర్భంగా కొల్లా



శ్యాంగంగాధర్ మాట్లాడుతూ మహాప్రసా ్థన ప్రాంగణాన్ని ఒక బృందావనంలాగా ఆహ్లాదకర వాతావరణాన్ని కలి ్పంచడానికి కృషిచేస్తున్న కార్యవర్గానికి అభినందనలు తెలిపారు.తాండవ కృష్ణ మాట్లాడుతూ ప్రజలకుఅ అందుబాటులో నార్మల్ చార్జీలతో నిరంతరం సేవలందించడానికి,కొత్త నిర్మాణాలకు,వసతుల కొరకు దాతలు ముందుకొచ్చి ఆర్థికంగా,హార్థికంగా సహకరించాలని కోరుతూ విరాళం అందించిన కొల్లా శ్యామ్ గంగాధర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# 'సీఫుడ్ ఎనలేని పౌష్టికాహారం'

**గుంటూరు, నవంబర్ 29, ప్రభాతవార్త :** భారతదేశపు అతిపెద్ద తాజామాంసాలు,సీఫుడ్ బ్రాండ్,దేశంలోని మొట్టమొదటి డి2సీ యూనికార్ ్న లిషియస్ తన వినియోగదారులకు ఉత్తమమైన సేవలు అందించేదమే కాకుండా సీ ఫుడ్ ఎనలేని పౌష్టికాహారం అని ప్రతినిధులు తెలిపారు.తన ప్రచారం లిషియస్ కె నఖ్రే ఆప్కే కబ్ బనేంగే? ను గుర్తింపు ఉన్న సూపర్‌స్టార్ జూనియర్ ఎన్టీఆర్‌తో విస్తరించిందని పేర్కొన్నారు.

# 'పర్యావరణ పరిరక్షణ ముఖ్యం'

**గుంటూరు, నవంబర్ 29, ప్రభాతవార్త :** టయోటా కిర్లోస్కర్ మోటార్ (టీకెఎం) ఇన్నోవా హైక్రాస్ అనే ఒక సెల్ ్ఫ చార్జింగ్ గల శక్తివంతమైన హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్ ని నూరుశాతం పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా ప్రవేశపెడుతన్నామని సంస్థ అధినేత విక్రమ్ తెలిపారు.ఈ ఫీచర్ ప్యాక్ వాహనం ప్రయాణించేటప్పుడు భద్రత,సౌకర్యాన్ని కోరుకునేవారి కోసం తయారు చేశామన్నారు.టయోటా కిర్లోస్కర్ మోటర్ వైస్ చైర్మన్ విక్రమ్ కిర్లోస్కర్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు అవసరమైన వాహనాల ఉత్పత్తి ఎంతైనా అవసరమని ఆయన అన్నారు.భారతదేశంలో టయోటా 2సంవత్సరాలను జరుపుకోవడం మాకు చాలా సంతోషంగా ఉందన్నారు.

# ముఖ పక్షవాతానికి గురైన రోగికి సర్జరీ విజయవంతం

## --ప్రపంచంలో కేవలం 12కేసులు మాత్రమే నమోదు

**గుంటూరు మెడికల్, నవంబర్ 29, ప్రభాతవార్త :** ముఖం సగభాగం పక్షవాతానికి గురై,కన్నుమూత పడక వినికిడి లోపంతో తీవ్ర ఇబ్బందులేదుర్కొన్న రోగికి వైద్యులు అరుదైన శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించినట్లు కాటూరి మెడికల్ కాలేజ్,హాస్పటల్ డీన్ డాక్టర్ కె.ఎస్.వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం ఆస్పత్రిలో జరిగిన విలేకరుల సమావేశంలో సర్జరీ వివరాలను మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చల్లా మోహనరావు వెల్లడించారు. వినుకొండ ప్రాంతానికి చెందిన 37ఏండ్ల కోటేశ్వరరావుకు గత రెండు నెలలుగా ముఖ



భాగానికి పక్షవాతం సోకి పలు ఆస్పత్రుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది.ఈ క్రమంలో కాటూరి హాస్పటల్ వైదు ్యల్ని సంప్రదించగా వారు వైద్య పరీక్షలు నిర్వహించి మెదడు నుండి ముఖానికి సంకేతాలు పంపే క్రేనియల్ నర్ ్వలో కణితి ఏర్పడినట్లు నిర్ధారించారు.వైద్య పరిభాషలో ఫేషియల్ నర్ ్వ స్వాన్నోమా అరుదైన వ్యాధిగా గుర్తించారు.ఈనెల 16న ఈఎన్టీ,న్యూరో సర్జరీ,మత్తు వైద్యుల బృందం అత్యాధునిక వైద్య పరికరాలను వినియోగించి ఆరు గంటల పాటు సర్జరీ నిర్వహించి కణితిని విజయవంతంగా తొలగించారు.ఎంతో ఖర్చుతో కూడుకున్న క్లిష్టమైన సర్జరీని ఆరోగ్యశ్రీ పథకంలో సర్జరీని ఉచితంగా నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు.రోగి పూర్తిగా కోలుకోవడంతో డిశ్చార్జి చేయనున్నట్లు వైద్యులు చెప్పారు.ప్రపంచ వ్యాప ్తంగా ఈ తరహా కేసులు ఇప్పటివరకు 12మాత్రమే నమోదైనట్లు తెలిసింది.సర్జరీ నిర్వహించిన వైద్యబృందంలో ఈఎన్‌టీ ప్రొఫెసర్ డాక్టర్ నారాయణరావు,న్యూరో సర్జన్ డాక్టర్ రాకేష్,డాక్టర్ షర్మిల,మత్తు వైద్య విభాగాధిపతి డాక్టర్ లేళ్ళ నాగేశ్వరరావు,డాక్టర్ అజయ్,డాక్టర్ శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

# ప్రొఫెసర్ పాల్‌కుమార్‌కు డి.లిట్ పురస్కారం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబర్ 29, ప్రభాతవార్త :** విశ్వవిద్యాలయ వ్యాయామ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పిపిఎస్ పాల్‌కుమార్‌కు ప్రతిష్టాత్మక డి.లిట్ అవార్డు లభించింది.ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్ ్నలో ఉన్న సెయింట్ మదర్ థెరిసా ్స విశ్వవిద్యాలయం ఈ అవార్డును ప్రకటించారు.ఈనెల 20వ తేదిన కౌలాలంపూర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆ యూనివర్సిటీ వైస్ చాన ్సలర్ ప్రొఫెసర్ ఆర్.విజయ సరస్వతి చేతుల మీదుగా అవార్డును



పాల్‌కుమార్ అందుకున్నారు.వ్యాయామవిద్య,క్రీడా శాస్త్ర విభాగం కేటగిరిలో అవార్డును పొందడం ఆనందంగా ఉందని ఈ అవార్డు నాబాధ్యతలను పెంచిందన్నారు.ఈ సందర్భంగా ఏఎన్‌యు విసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్,రెక్టార్ వరప్రసాద్ మూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ,అధ్యాపకులు,ఉద్యోగులు పాల్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

# కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు ముగింపు సభ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబర్ 29, ప్రభాతవార్త :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో గత రెండు రోజుల నుంచి జరుగుతున్న ఏపిఎస్‌సిహెచ్‌ఈ - బిసిడిఈ - ట్రైనింగ్ ఆఫ్ ట్రైనర్స్ (టిఓటి) కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్టు ముగింపు సభ వేణుగోపాల్‌రెడ్డి సెమినార్ హాల్లో జరిగింది.ముగింపు సభకు ముఖ్యఅతిధిగా విచే ్చసిన రెక్టార్ ప్రొఫెసర్ వరప్రసాద్ మూర్తి మాట్లాడుతూ సమాజ సేవ విద్యార్థుల వల్లనే మెరుగ్గా జరుగుతుందని,విద్యార్థులు తలచుకుంటే దేశం ప్రగతి పథంలోనికి వెళ్ళటం



ఖాయమని అన్నారు.బిసిడిఈ స్టేట్ సెక్రటరీ,సీఈవో ప్రొఫెసర్ ఎమ్మెల్ ్స దేవకుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమ నిర్వహణకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అందించిన సహకారం మరువలేనిదని తెలిపారు.రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కరుణ,బీసీ డిఈ కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ సునీతలు మాట్లాడుతూ ఇటువంటి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్స్ విద్యారు ్థల ద్వారా జరగటం శుభదాయకమని అన్నారు.ఇక్కడ శిక్షణ తీసుకున్నటువంటి అధ్యాపకులు వారి విశ్వవిదా ్యలయాల్లో విద్యార్థుల సహాకారంతో ఈ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ని దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్ళాలని ఆకాంక్షించారు.కార ్యక్రమంలో బిసిడిఈ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ కె.విజయకిషోర్,విశ్వవిద్యాలయ ర్యాంకుల ఆర్డినేటర్ భవనం నాగకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఫార్మసీ కళాశాలలో జాతీయ ఫార్మసీ వారోత్సవాల ముగింపు

**గుంటూరు విద్య, నవంబర్ 29, ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డులోని హిందూ ఫార మ్సీ కళాశాలలో జాతీయ ఫార్మసీ వారోత్స వాల ముగింపు వేడుకలు ఘనంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం తెలియజేశారు. సమావేశానికి కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి ముఖ్యఅతిధిగా వచ్చిన ఏపి స్టేట్ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రార్ ఎన్.రామ్మూర్తికి స్వాగతం పలికారు. కళాశాలలో ఫార్మసీ ఆఫ్‌ది వరల్డ్



ఇండియా అనే థీమ్‌పై నవంబర్ 21నుంచి 26వరకు నిర్వహించిన కార్యక్రమాలను గురించి విద్యార్థులకు తెలియజేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిధి రామ్మూర్తి మాట్లాడుతూ ఫార్మసీ నిపుణులు తాము ఎంచుకున్న రంగంలో సమాజసేవ చేసి ఫార మ్సీ వృత్తికి మంచి గౌరవరం పొందే విధంగా తమ విధులను నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి డాక్టర్ ఎస్.మధుసూదన్‌రావు,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవికుమార్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విఏఏ, విహెచ్‌ఎల పనితీరుపై విమర్శలు

**వట్టిచెరుకూరు, నవంబర్ 29, ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా రైతుభరోసా కేంద్రాల్లో విధులు నిర్వహించే విఏఏ,విహెచ్ఏ ల పనితీరు అధ్వానంగా తయారైంది.ఆర్‌బికెల సిబ్బంది పనితీరుతో,సమాచార లోపంతో విసిగిపోతున్న రైతన్నలు,రైతులు సాగుచేసే పొలాలకు చేయాల్సిన పంట నమోదు,ఈకేవైసీ ఆర్‌బికెల సిబ్బంది పనితీరు లోపంతో ప్రభుత్వానికి సమాచారం ఇవ్వడంలో తీవ్ర జాప్యం జరిగి జిల్లాలోనే చివరి నుండి 3వస్థానంలో ఉందంటే నమ్మశక్యం కాదు.అధికారుల నుంచి ఎన్ని ఒత్తిడిలు వచ్చినా వీరి పనితీరులో మారు ్ప రావడం లేదు.పంట నమోదు చేసుకున్న రైతులకు ఆర్‌బికేల నుంచి ఫిజికల్ ఎక్‌నాలెడ్జిమెంట్ సర్టిఫికెట్లు అందజేయడానికి గతవారం నుండి కసరత్తు మొదలై దాదాపు అన్ని మండలాల్లో 40శాతం వరకు అభివృద్ధి కనబడుతుంటే,ఇప్పటికీ మండల వ్యాప్తంగా 5 నుంచి 8శాతం మాత్రమే నమోదవ్వడం పై అధికారుల బాధ్యతారాహిత్యం ప్రత్యక్షంగా కనబడుతోంది.

# 'శేషన్ వంటి బాధ్యతయుత అధికారి నేడు దేశానికి కావాలి'


**గుంటూరు కల్చరల్, నవంబర్ 29, ప్రభాతవార్త :** టిఎన్ శేషన్ లాంటి బాధ్యతాయుత ఉన్నతాధికారి నేడు దేశానికి కావాలని సుప్రీంకోర్టు ధర్మాసనం ఎందుకు అభిప్రాయపడిందో ప్రతిపౌరుడు పరిశీలించాల్సిన అవసరం తలెత్తిందని అవగాహన సంస్థ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మేధావులు విజ్ఞప్తి చేశారు.సంస్థ కార్యాలయంలో కేంద్రమాజీ ఎన్నికల కమీషనర్ టి.ఎన్.శేషన్ సేవలను గుర్తుచేసుకుందాం అంటూ కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ టిఎన్ శేషన్ 1990డిసెంబర్ నుండి 1996డిసెంబర్ దాకా దేశ 10వ సిఈసీగా పనిచేసిన శేషన్ భారత ఎన్నికల నిర్వహణ వ్యవస్థలోని లోసుగుల ఆధారంగా రాజకీయ పార్టీలు చేస్తున్న అవినీతి,అక్రమ చర్యలకు అడ్డుకట్ట వేశారన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం పేరిట విచ్చలవిడిగా డబ్బులతో ఓటర్లను కొనేయడానికి మద్యాన్ని విచ్చలవిడిగా అభ్యర్థులు ఏరులై పారించడాన్ని చట్టవిరుద్ధ అవినీతి చర్యలుగా భావించి కొరఢా ఝుళిపించిన శేషన్‌ను దేశప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు.సమావేశంలో విశ్రాంత అధికారి ఎల్.మురళీకృష్ణ,వెంకటరత ్నం తదితరులు ప్రసంగించారు.

# అండర్-19 వెయిట్ లిఫ్టింగ్ జట్ల ఎంపిక

**గుంటూరు కల్చరల్, నవంబర్ 29, ప్రభాతవార్త :** గుంటూరు జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో వెయిట్ లిఫ్టింగ్ జట్ల ఎంపిక జరిగింది.కార్యక్రమాన్ని చేబ్రోలు గవర ్నమెంట్ జూనియర్ కాలేజి పిడి వై.పెద్దబ్బాయి నిర్వహించారు.జట్ల ఎంపికకు డిఎస్ఓ మహేష్,కోచ్ స్టాలిన్,జి.నరసింహారావు లు పాల్గొన్నారు.జట్టు వివరాలు బి.ఆదిత్య,బి.తరన్ ఆదిత్య,జగదీశ్వరరెడ్డి,నిర్మలా జూనియర్ కాలేజి మంగళగిరి విద్యార్థులు ఎంపికైయ్యారు.

# బాంబు పేలుడుతో ఇంగ్లండ్ జట్టుకు భద్రత పెంపు






పాకిస్థాన్‌లో క్రికెట్ ఆడేందుకు ఏదేశం కూడా సిద్ధపడలేదు. ఇపు డిపుడే పాక్‌లో క్రికెట్ ఆడేందుకు ప్రపంచదేశాలు ముందుకొస్తున్నాయి. ఇంగ్లండ్ పాక్ టెస్టు సిరీస్ ప్రారంభానికి ముందు తెహ్రీక్ ఎ తాలిబన్ పాకిస్తాన్ సంస్థబాంబు పేల్చింది. గతజూన్‌లోప్రభుత్వం కుదుర్చుకున్న కాల్పులవిరమణ ఒప్పందం రద్దుచేసుకుంటున్నట్లుప్రకటించింది. దేశమంతటా దాడులుచేయాలని టిటిపి తన సభ్యులకు ఆదేశాలుజారీచేసింది. ఇంగ్లండ్‌జట్టు చేరుకున్న మరుసటి రోజే పాక్ తాలిబన్లు ఈ ప్రకటన చేయడం పిసిబిని కలవరపరుస్తోంది. పాకిస్థాన్ వ్యాప్తంగా ఇస్లాంను కరినంగా అమలుచేయడమే లక్ష్యమని టిపిపి 2007లో ఆవిర్భవించింది.

**కరాచి:** సుదీర్ఘవిరామంతర్వాత పాకిస్థాన్‌లో ఇంగ్లండ్‌జట్టు టెస్టు క్రికెట్‌కు వచ్చింది. 2005లో పాక్‌గడ్డమీద టెస్టుసిరీస్ ఆడిన ఇంగ్లీష్ జట్టు మూడు టెస్టుల సిరీస్‌లో పాకిస్థాన్‌తో తలపడింది. రెండునెలలక్రితమే ఇంగ్లండ్‌జట్టు పాకిస్థాన్‌లో ఏడు టి20ల సిరీస్ ఆడింది. గత ఏడాదే ఇంగ్లండ్ జట్టు పాక్‌లో పర్యటించాలి. కానీ న్యూజిలాండ్ జట్టుభద్రతా కారణాలతో తొలి వన్డేకుముందే చివరినిమిషంలో తమ పర్యటనను రద్దుచేసుకోవడంతో ఇంగ్లండ్ కూడా రద్దుచేసుకుంది. ఇప్పటికే పాకిస్థాన్‌లో భద్రత అంతంతమాత్రంగానే ఉంది. పంజాబ్‌ప్రావిన్స్‌లోని వజీరాబాద్‌లో మాజీ ప్రధాని ఇమ్రాన్‌పై కాల్పులు జరపడం ప్రపంచ వ్యాప్తంగా సంచలనం కలిగిన సంగతి తెలిసిందే. 2008లో లాహోర్‌లోని గడాఫీ స్టేడియం సమీపంలో శ్రీలంక ఆటగాళ్లు వెళుతున్న బస్సు పై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన తర్వాత వచ్చేనెల 1వ తేదీ రావల్పిండి వేదికగా టెస్టు ప్రారంభం అవుతుంది. తాలిబన్లు కాల్పులవిరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించాలని చేసిన ప్రకటనతో ఇంగ్లండ్‌క్రికెటర్ల భద్రతను పాక్‌ప్రభుత్వం మరింత పటిష్టంచేసింది. ఇక జట్టుపరంగా పాక్‌లో బాబర్‌ఆజమ్, వమ్మద్‌రిజ్వాన్, సర్ఫరాజ్ అహ్మద్, అబ్దుల్లా షఫీక్, అబ్రార్ అహ్మద్, అజహర్‌అలీ, ఫహీమ్ అష్రాఫ్, హరీస్ రవూఫ్, ఇమామ్ ఉల్‌హక్, మహ్మద్ అలీ, మహ్మద్‌నవాజ్; మహ్మద్ వసీం జూనియర్, నసీమ్‌షా, నౌమన్ ఆలీ, సల్మాన్ ఆలీ ఆఘా, సౌద్ షకీల్ షాన్‌మసూద్, జహీద్ ముమ్మూద్‌లుంటారు. ఇక ఇంగ్లండ్ జట్టులో బెన్‌స్టోక్స్, జేమ్స్ ఆండర్సన్, హ్యారీబ్రూక్, జాక్‌క్రాలీ, బెన్‌డకెట్, బెన్‌ఫోక్స్, విల్‌జాక్స్, కీటన్ జెన్నింగ్స్, జాక్‌లీచ్, లియామ్ లివింగ్‌స్టోన్, జెమీ ఓవర్టన్, ఓలిపోప్, ఓలిరాబిన్‌సన్, జోరూట్ మార్క్‌వుడ్‌లుంటారు.

# ఫిఫా స్టేడియంలోకి దూసుకొచ్చిన నిరసనకారుడు



**దోహా:** ఇరాన్‌లో హిజబ్ వ్యతిరేకంగా మహిళల హక్కులకోసం జరుగుతున్న పోరాటం ఇప్పుడు ప్రపంచకప్‌టోర్నీకి తాకింది. సోమవారం పోర్చుగల్, ఉరుగ్వేమధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఒక వ్యక్తి మైదానంలోకి దూసుకొచ్చి ఇరాన్ ఆందోళనలు సహా పలు అంశాలపై నిరసన తెలిపాడు. మ్యాచ్‌రెండో అర్ధభాగంలో ఓవ్యక్తి మైదానంలోకి దూసుకొచ్చాడు. ఇరాన్ మహిళలను గౌరవించండి అని రాసి ఉన్న టీషర్ట్‌ధరించి రెయిన్‌బో రంగులజెండాపట్టుకుని దాదాపు 30 సెకన్లపాటు మైదానంలో పరుగెత్తాడు. ఆతడి టీషర్ట్ ముందుభాగంపై సేవ్ ఉక్రెయిన్ అని కూడా రాసి ఉంది. వెంటనే అప్రమత్తం అయిన భద్రతా సిబ్బంది వెంబడించి మైదానం వెలుపలికి తీసుకొచ్చారు. ప్రపంచకప్పుచుట్టూ ఏంజరుగుతుందో మాకు తెలుసు. ఇలాంటి ఘటనలు మామూలే. ఆ నిరసనకారుడి ఉద్దేశ్యాన్ని మేం అర్థంచేసుకున్నాం. మనందరం ఇరాన్, ఇరాన్‌మహిళలకు మద్దతుగా ఉన్నాం. ఇలాంటివి మరోసారి జరగవని ఆశిస్తున్నాం అని పోర్చుగల్ ఆటగాడు రూబెన్ అన్నాడు. మైదానంలో నిరసన చేపట్టిన వ్యక్తిని ఇటలీకి చెందిన మారియో ఫెర్రీగా గుర్తించారు. గతప్రపంచకప్‌టోర్నీల్లోకూడా ఆతడు అలాగే నిరసనలు చేసాడన్నారు. స్వలింగ సంపర్కం ఖతార్‌లో చట్టవిరుద్ధం. వారి హక్కులకోసం ఇలా రెయిన్‌బో జెండాతో ఈప్రపంచకప్‌లో నిరసనలు చేపట్టడం నిర్వాహకులకు తలనొప్పిగా మారింది.



# క్రికెట్ నాకెంతో ఇచ్చింది.. కొంతైనా తిరిగివ్వాలికదా!

## పాక్ వరద బాధితులకు బెన్‌స్టోక్స్ మ్యాచ్‌ఫీజు విరాళం

**లండన్:** ఇంగ్లండ్‌క్రికెట్‌జట్టు కెప్టెన్ బెన్‌స్టోక్స్ తన మంచి మనసును చాటుకున్నాడు. పాక్‌లో టెస్టుసిరీస్‌కు వచ్చిన ఈ బ్యాట్స్‌మాన్ తన మ్యాచ్‌ఫీజు మొత్తం పాక్ వరదబాధితులకు విరాళంగా ప్రకటించాడు. మూడు టెస్టుల సిరీస్‌లోభాగంగా తాను తీసుకోబోయే మ్యాచ్‌ఫీ మొత్తం వరదబాధితులకు ఇస్తున్నట్లు ట్వీట్‌చేసాడు. ఆట నాకు చాలా ఇచ్చింది. తిరిగి ఇవ్వాలికదా అంటూ తన మంచి తనం హుందా తనాన్ని చాటుకున్నాడు. 17 ఏళ్లతర్వాత పాక్‌లో ఓటెస్టుసిరీస్ ఆడేందుకు స్టోక్స్ నాయకత్వంలోని ఇంగ్లండ్‌జట్టు ఆగడ్డమీద అడుగుపెట్టింది. ఈసిరీస్‌కోసం మొదటిసారి పాకిస్థాన్‌కు రావడం గొప్పగా ఉంది. ఆటపై బాధ్యతతోపాటు అదనపు బాధ్యతకూడా ఉంది. తోటి ఆటగాళ్లు, మాకు ఆతిథ్యం ఇస్తున్న ఆటగాళ్ల బాధ్యతలను పంచుకోవడం మనల్ని మరింతప్రత్యేకంగా మారుస్తుందని బెన్‌స్టోక్స్ తనపోస్టులో వెల్లడించాడు. ఈ టెస్టుసీరిస్‌నుంచి నామ్యాచ్‌ఫీజుమొత్తం పాక్ వరదబాధితులకు విరాళంగా ఇస్తానని స్టోక్స్ ట్వీట్‌చేసాడు. మొదటి టెస్టు రావల్పిండిలో ఒకటవ తేదీ, రెండోటెస్టు ముల్తాన్‌లో డిసెంబరు తొమ్మిదినుంచి 13వరకూ మూడో టెస్ట్ కరాచిలో డిసెంబరు 17నుంచి 21వ తేదీవరకూ జరగనున్న సంగతి తెలిసిందే.

# బిసిసిఐ సెలక్టర్లకోసం 50 దరఖాస్తులు



**న్యూఢిల్లీ:** చేతన్‌శర్మ నేతృత్వంలోని సెలక్షన్‌కమిటీని బిసిసిఐ రద్దుచేసిన సంగతి తెలిసిందే. కొత్త సెలక్టర్లకోసం దరఖాస్తులను ఆహ్వానించగా 50 మందికిపైగా దరఖాస్తుచేసారు. వీరిని సిఎసి ఇంటర్వ్యూచేసి ఎంపికచేయనున్నది. దరఖాస్తు గడువు సోమవారం సాయంత్రం ఆరు గంటలతోముగిసింది. ఐదుపోస్టులకోసం 50మందికిపైగా దరఖాస్తు చేసారు. మాజీ లెఫ్ట్ ఆర్మ్‌స్పిన్నర్ మనిందర్‌సింగ్; మాజీ ఓపెనర్ శివ్‌సుందర్‌దాస్, వినోద్ కాంబ్లిలున్నారు. ఇక మాజీపేసర్ అజిత్ అగార్కర్ సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అయ్యే ఛాన్స్ ఉంది. అయితే అగార్కర్ దరఖాస్తుచేసిందీ లేనిదీ తెలియలేదు. ముంబయి జోన్‌నుంచి కాంబ్లితోపాటు సీనియర్‌ముంబయి జట్టు ప్రస్తుత ఛైర్మన్ సలీల్ అంకోలా, మాజీ వికెట్‌కీపర్ సమీర్‌లు దరఖాస్తుచేసారు. 50 మందిలో మనిందర్‌సింగ్ 35 టెస్టులు, 59 వన్డేలు,ఎస్‌ఎస్‌దాస్ 21 టెస్టులు, నాలుగు వన్డేలు ఆడినట్లు అందరికీ తెలిసిందే. వినోద్‌కాంబ్లి 17 టెస్టులు, 104 వన్డేలు ఆడాడు. మనిందర్‌సింగ్ 2021లోనూ దరఖాస్తుచేయగా ముఖాముఖిపోటీలో అర్హత సాధించలేదు. మదన్‌లాల్ నాయకత్వంలోని క్రికెట్ సలహా కమిటీ చేతన్‌శర్మకు మొగ్గుచూపించింది. చేతన్, మనిందర్ ఒకేకాలంలో క్రికెట్ ఆడారు. ఈసారి సెలక్టర్‌పదవికోసం దరఖాస్తుచేసానని మనిందర్‌జెప్పాడు. దక్షిణజోన్‌నుంచి హైదరాబాద్ మాజీ స్పిన్నర్ కున్వాల్‌జీత్‌సింగ్ దరఖాస్తుచేసారు.

# ఒకేరోజు ముగ్గురు శ్రీలంక క్రికెటర్ల పెళ్లిళ్లు

**కొలంబో:** ముగ్గురు శ్రీలంక క్రికెటర్లు ఒకేరోజుపెళ్లిళ్లు చేసుకున్నారు.అదికూడా ఆఫ్ఘనిస్థాన్‌తో సిరీస్‌మధ్యలో కావడం విశేషం. ప్రస్తుతం శ్రీలంక జట్టు ఆఫ్ఘన్‌తో మూడు వన్డేల సిరీస్ ఆడుతుండగా రెండో వన్డే ముగిసాక మూడురోజుల రెస్ట్ లభించింది. ఈ బ్రేక్‌లో శ్రీలంక క్రికెటర్లు కసున్ రజిత, పతుమ్‌నిస్సక, చరిత్ అసలంకలు పెళ్లిళ్లు చేసుకున్నారు. ఈ ముగ్గురికి శ్రీలంక క్రికెట్‌బోర్డు ట్విట్టర్‌ద్వారా అభినందనలు తెలిపింది. పెళ్లి తంతు ముగిసిన తర్వాత శ్రీలంక జట్టు గ్రాండ్‌గా వేడుకలునిర్వహించింది. ఆటగాళ్లు హిందీ పాటలకు డ్యాన్స్‌చేస్తూ సరదాగా గడిపారు.పార్టీకి సంబంధించిన ఫోటోలు విడియోలను శ్రీలంకక్రికెటర్ లాహిరు మధుశంక షేర్‌చేసాడు. బాలీవుడ్ చార్ట్‌బస్టర్ దేశీ గర్ల్ పెళ్లికొడుకు రజితతోపాటు రమేష్ మెండిస్, ప్రవీణ్‌జయవిక్రమ, దిల్షాన్ ముదషంక,లసిత్ ఎంబల్దేనియా స్టెప్పులేస్తుండటాన్ని విడియోతీసారు. ఈస్టెప్పులు నెట్టింట్ వైరల్ అయ్యాయి. శ్రీలంక అఫ్ఘనిస్థాన్‌మధ్య చివరివన్డే బుధవారం క్యాండీలో జరగనుంది. తొలిమ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్ విజయం సాధించగా రెండోమ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. దీనితో ఆఫ్ఘన్ జట్టు 1:0 ఆధిక్యంలో ఉంది. చివరిమ్యాచ్‌లో శ్రీలంక గెలిస్తేనే సిరీస్ సమం అవుతుంది. తొలి వన్డేలో శ్రీలంక ఓడినప్పటికీ నిస్సంక 85 పరుగులతో ఒంటరిపోరాటంచేసాడు. అయిన4ఆ ఆతిత్యజట్టు 60 పరుగులతేడాతో ఓటమి పాలయింది.



# టి20 జట్టు ప్రక్షాళనపై బిసిసిఐ కసరత్తు




**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్‌లోనే ఇంటిదారిపట్టడంపై సీరియస్‌గా ఉన్న బిసిసిఐ టి20 జట్టులో పూర్తి ప్రక్షాళనకు నిర్ణయించింది. సీనియర్లను పూర్తిగ ఆపక్కన పెట్టి వచ్చే టి20 ప్రపంచకప్‌నాటికి కుర్రాళ్లతో పోరుకు సిద్ధంకావాలనినిర్ణయించింది. సీనియర్ల భవిష్యత్తుపై హెడ్‌కోచ్ రాహుల్‌ద్రవిడ్ మౌనంగా ఉన్నప్పటికీ టి20లనుంచి సీనియర్లను తప్పించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని తెలుస్తోంది. టి20ల్లో జట్టు పగ్గాలను హార్థిక్ పాండ్యకు అప్పగిస్తారని అంచనా వేస్తున్నారు. జట్టులోని సీనియర్లు టెస్టులు, వన్డేలపై ఫోకస్‌పెడతున్నారు. క్రికెటర్లు ఎవరినీ రిటైర్‌కావాలని కోరకపోయినా నెమ్మదిగా దశలవారీగా సీనియర్ ఆటగాళ్లను టి20లనుంచి పక్కనపెట్టిఫ్రెష్ టీమ్‌ను 2024 టీ20 ప్రపంచకప్‌కి రెడీచేయాలని బిసిసిఐ నిర్ణయించింది. రిటైర్మెంట్ అనేది క్రికెటర్ల వ్యక్తిగతమని 2023లో పెద్దగా టి20 సిరీస్‌లేవీ లేవని, సీనియర్లు చాలామంది వన్డేలు టెస్టుమ్యాచ్‌ల్లోఫోకస్‌పెడతారని బిసిసిఐ అధికారి చెప్పారు. రిటైర్‌కావొద్దనుకుంటే రిటైర్మెంట్‌ప్రకటించాల్సిన పనిలేదని, వచ్చే ఏడాది చాలామంది సీనియర్లు టి20లు ఆడబోరని ఆయన అన్నారు. 2023లో వన్డేవరల్డ్‌కప్‌తో ఫోకస్‌మొత్తం 50వ ఓవర్ల ఫార్మాట్‌పై ఉంది. ఈ టోర్నీకి ఆతిథ్యం ఇస్తున్న భారత్‌ఫేవరేట్‌గా బరిలోకి దిగుతుంది. టి20ల్లోలాగే ఇప్పటికీ వన్డేల్లోనూ టీమిండియాకు కచ్చితమైన ప్లేయింగ్ ఎలెవన్ లేకపోవడం సమస్యగా మారనున్నది. 30 ఏళ్లుపైబడిన ఆటగాళ్లను టి20లనుంచి తప్పిస్తారని గతంలోకూడా ప్రచారంజరిగింది. అదేజరిగితే రోహిత్‌శర్మ, విరాట్‌కోహ్లీతోపాటు సూర్యకుమార్‌యాదవ్‌సైతం టి20లకు దూరం కావాలి. బంగ్లాదేశ్‌తో సిరీస్‌ముగిసిన తర్వాత టి20 కెప్టెన్సీనుంచి రోహిత్ వైదొలిగే ఛాన్స్‌లేకపోలేదు.

# బిలియనీర్స్‌లో కొత్తగా 9 మంది!

**న్యూఢిల్లీ, నవంబరు 29:** ప్రపంచవ్యాప్తంగా పరిస్థితులు అసాధారణంగా ఉన్నప్పటికీ కుబేరుల సంపద మాత్రం పెరుగుతూనే ఉంది. ఫోర్బ్స్ 100 మంది సంపన్నుల ఉమ్మడి విలువ 25 బిలియన్ డాలర్లు పెరిగి మొత్తం 800 బిలియన్ డాలర్లకు చేరకుంది. రూపాయి బలహీనపడుతున్న తరుణంలో కొంత ప్రతికూల వాతావరణం ఉంది. తొలిపది మంది సంపన్నుల జాబితాలో గౌతమ్ అదానీ రూ.1,211,460.11 కోట్ల సంపదతో మొదటి స్థానంలో నిలిచారు. 2022లో తొలిసారిగా భారతదేశంలో ధనవంతుల జాబితాలో మొదటి స్థానంలో నిలిచారు. ఆ తర్వాతి స్థానంలో ఉన్న రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేష్ అంబానీ విలువ రూ.7,10,732.26 కోట్లుగా ఉంది. 2013 తర్వాత తొలిసారిగా ఆయన రెండవ స్థానానికి దిగజారారు. ఇక మూడవ స్థానంలో డీమార్ట్ రిటైల్ చైన్ అధిపతి రాధాకిషన్ ధమానీ రూ.2,22,908.66 కోట్ల సంపదతో నిలిచారు. ప్రస్తుతం డీమార్ట్ కంపెనీ దేశవ్యాప్తంగా 271 రిటైల్ స్టోర్లను కలిగి ఉంది. ప్రపంచంలోనే అతిపెద్ద వ్యాక్సిన్ తయారీదారు సిరమ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ సైరప్ పూనావాలా ఆస్తుల విలువ రూ.1,73,642.62 కోట్లుగా ఉంది. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ ఛైర్మన్ శివ్ నాడార్ నాలుగో స్థానంలో రూ.1,72,834.97 కోట్ల సంపదను కలిగి ఉన్నారు. ఒపి జిందాల్ గ్రూప్ ఛైర్మపర్సన్ మాత్రమే మహిళా బిలియనీర్ సావిత్రి జిందాల్ మొత్తం ఆస్తుల విలువ రూ.1,32,452.97 కోట్లుగా ఉంది. టాప్ పది మందిలో ఉన్న సన్‌ఫార్మాస్యూటికల్‌స వ్యవస్థాపకుడు దిలీప్ షాంఘ్వీ నికర విలువ 1,25,184.21 కోట్లుగా ఉంది. ఇక ఎనిమిదో స్థానంలో ఉన్న హిందూజాబ్రదర్స్ ఆస్తుల విలువ రూ.1,22,761.29 కోట్లుగా ఉంది. తొమ్మిదో స్థానంలో టెక్స్‌టైల్స్ నుంచి సిమెంట్ వరకు అనేక వ్యాపారాలను కలిగి ఉన్న కుమార మంగళం బిర్లా ఆస్తుల నికర విలువ ఫోర్బ్స్ ప్రకారం రూ.1,21,146.01కోట్లుగా ఉంది. చివరగా బజాజ్ కుటుంబం రూ.1,17,915.45కోట్ల ఆస్తులతో పదవస్థానంలో నిలిచింది. 2022 ఫోర్బ్స్ జాబితాలో కొత్తగా తొమ్మిదిమంది చోటు సంపాదించుకున్నారు. ఫల్గుణి నాయర్ జాబితాలో 44వ స్థానంలో ఉండగా, ఎథ్నిక్ గార్మెంట్ మేకర్ రవి మోడీ 50వ స్థానంలో నిలవగా, మెట్రోబ్రాండ్‌లను లిస్ట్ చేసిన షూ మేకర్ రఫీక్ మాలిక్ 89వ స్థానంలో ఉన్నారు.




# పెట్రోడీజిల్ ధరలు ఇలా..

**ముంబై, నవంబరు 29:** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధర స్వల్పంగా తగ్గింది. బ్రెంట్ ఫ్యూచర్స్ ట్రేడింగ్‌లో బ్యారెల్ ఒక్కొంటికి 84.05 డాలర్లు పలికింది. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్‌లో ఈ దర 77.24 డాలర్ల వద్ద ట్రేడింగ్ నమోదైంది. క్రితం ముగింపుతో పోలిస్తే రెండు చోట్ల రెండు నుంచి మూడు డాలర్ల మేర పెరుగుదల కనిపించింది. ఇదివరకటితో పోలిస్తే ఈ ధర చాలా తక్కువే. ఈ పరిస్థితుల మధ్య ఆయిల్ కంపెనీలు పెట్రోల్ డీజిల్ ధరలు జారీచేశాయి. ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.96.72, డీజిల్ ధర రూ.89.62, ముంబైలో లీటరు పెట్రోల్ ధర రూ.111.35 నుంచి 106.35కు దిగివచ్చింది. డీజిల్ ధర రూ.97.27 నుంచి 94.28కి తగ్గింది. కోల్‌కతాలో లీటరు పెట్రోల్ ధర రూ.106.03, డీజిల్ ధర రూ.92.76, చెన్నైలో లీటరు పెట్రోల్ ధర రూ.102.63, డీజిల్ ధర రూ.94.24, బెంగళూరులో లీటరు పెట్రోల్ ధర రూ.101.24, డీజిల్ ధర రూ.87.89, లక్నోలో లీటరు పెట్రోల్ ధర రూ.96.57, డీజిల్ ధర రూ.89.76, విశాఖపట్నంలో పెట్రోల్ ధర రూ.110.48, డీజిల్ ధర రూ.98.38లుగా రికార్డయింది. అహ్మదాబాద్‌లో పెట్రోల్ ధర రూ.96.63, డీజిల్ ధర రూ.92.38లుగా రికార్డయింది. హైదరాబాద్‌లో పెట్రోల్ రూ.109.66 డీజిల్ ధర రూ.97.82, పాట్నాలో పెట్రోల్ ధర రూ.107.24, డీజిల్ ధర రూ.94.04, తిరువనంతపురంలో పెట్రోల్ 107.87, డీజిల్ ధర రూ.96.67గా నమోదైంది.



# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, నవంబరు 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా ఆరో సెషన్‌లోనూ లాభపడ్డాయి. మంగళవారం ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు ఇంట్రాడేలో సరికొత్త జీవనకాల గరిష్టాన్ని నమోదు చేశాయి. సెన్సెక్స్ 62,887.40 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరి చివరికి 177.84 పాయింట్లు పెరిగింది. నిఫ్టీ కూడా 55.30 పాయింట్లు పెరిగి 18,618.05 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.81.67 వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, సన్‌ఫార్మా, నెస్లే ఇండియా, డాక్టర్ రెడ్డీస్, టాటా స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్ కంపెనీ, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, ఐటిసి వంటి షేర్లు లాభపడ్డాయి. ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫిన్ సర్వ్, మారుతి సుజుకి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, ఏసియన్ పెయింట్స్, కోటక్ మహీంద్రా బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టపోయాయి. చమురు ధరలు దిగిరావడం, రూపాయి విలువ స్థిరంగా నమోదవడం వంటివి మార్కెట్లకు దోహదం చేశాయి. మరోవైపు మంగళవారం ఐసిఐసిఐ బ్యాంకు, హిందుస్థాన్ యూనిలీవర్, ఐటిసి వంటి దిగ్గజషేర్లు రాణించడం కూడా మార్కెట్లకు అండగా నిలిచింది. గత రెండు రోజుల్లో జెకె టైర్ స్టాక్ ధర 18శాతానికిపైగా లాభపడింది. గత ఐదు నెలల్లో ఈ స్టాక్ విలువ రెండింతలు కావడం విశేషం. ఇంట్రాడేలో ఈ షేరు 3.5శాతం పెరిగి రూ.204 వద్ద ఇంట్రాడే గరిష్టానికి చేరింది. చివరకు 0.90 శాతం పెరిగి రూ.195.30 వద్ద నిలిచింది. భవిష్యత్తు వృద్ధి ఆందోళనల నేపథ్యంలో లారస్ ల్యాబ్ షేర్లకు మంగళవారం అమ్మకాల సెగ తగిలింది. దీంతో షేరు ధర 9.29 శాతం క్షీణించి రూ.408.50 వద్ద నిలిచింది. ఐడిబిఐ బ్యాంకు ప్రైవేట్ రంగ బ్యాంకుగానే కొనసాగుతుందని ఆర్థికశాఖ పునరుద్ఘాటించిన నేపథ్యంలో సంస్థ షేరు గత నాలుగు రోజుల్లో 15శాతం పెరిగింది. ఇంట్రాడేలో 55.60 రూపాయల వద్దకు చేరి యేడాది గరిష్టాన్ని అధిగమించింది.




# హెచ్‌సిఎల్ టెక్‌కు స్విస్ సంస్థ భారీ ఆర్డర్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** స్విట్జర్లాండ్ కంపెనీ ఎస్ఆర్ టెక్నిక్స్ నుంచి కొన్నేళ్లపాటు అమల్లో ఉండే కాంట్రాక్ట్‌ను కుదుర్చుకున్నట్లు దేశీయ ఐటి దిగ్గజం హెచ్‌సిఎల్ టెక్నాలజీ తాజాగా పేర్కొంది. ఆర్డర్‌లో భాగంగా టెక్నిక్స్ కార్యకలాపాలను డిజిటల్ రూపేణా మార్పు చేసేందుకు అనుగుణమైన సర్వీసులు అందించనున్నట్లు తెలియచేసింది. వైమానిక నిర్వహణ, రిపేర్, ఓవర్‌హాల్ సర్వీసులందించే టెక్నిక్స్ కొన్ని భాగస్వామ్య సంస్థలతో కలిసి పనిచేస్తోంది. యూరప్, అమెరికా, ఆసియా, మధ్యప్రాచ్యంలో బిజినెస్ డెవలప్‌మెంట్ కార్యాలయాలను కలిగి ఉంది. ప్రపంచవ్యాప్తంగా 500 కస్టమర్లకు విమానాల ఇంజిన్లు, ఎయిర్‌ఫ్రేమ్, విడిభాగాలు, సాంకేతిక మద్దతుతో పాటు అవసరమైన సేవలు సమకూరుస్తోంది. కాగా హెచ్‌సిఎల్ టెక్నాలజీ డీల్ విలువను వెల్లడించలేదు.




# వాణిజ్యం


# యుకెలో వారానికి నాలుగు రోజులే పని

**లండన్, నవంబరు 20:** మల్టీ నేషనల్ కంపెనీలలో వారానికి ఐదు రోజుల పనిదినాలు అమలు కావడం తెలిసిందే. కానీ యునైటెడ్ కింగ్‌డమ్‌లోని వంద కంపెనీలు దీనిని మరింత కుదించాయి. వారానికి నాలుగు రోజులు పని చేస్తే చాలని తమ ఉద్యోగులకు ఆఫర్ ఇచ్చాయి. అది కూడా జీతంలో ఎలాంటి కోత పెట్టకుండా, పని గంటలను సర్దుబాటు చేయకుండా, నాలుగంటే నాలుగు రోజులు మాత్రమే పనిచేయాలని సూచించాయి. ఈ కొత్త విధానాన్ని కంపెనీలో శాశ్వత ప్రాతిపదికన అమలు చేయాలని నిర్ణయించాయి. దీని వల్ల ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని, కంపెనీ ఉత్పాదకతలో మార్పులేదని వెల్లడించాయి. నాలుగు రోజుల పని విధానాన్ని అమలు చేస్తున్న వంద కంపెనీల్లో రెండు ప్రముఖ కంపెనీలు కూడా ఉన్నాయని 'ది గార్డియన్' ఓ కథనాన్ని ప్రచురించింది. అవి ఆటమ్ బ్యాంకు, గ్లోబల్ మార్కెటింగ్ కంపెనీ అవిన్. ఒక్కో కంపెనీలో సుమారు 450 మందికిపైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ కొత్త పాలసీని అమలు చేశాక కంపెనీ పనితీరు ఎలా ఉందనేది అవిన్ సిఇఒ ఆడమ్ రాస్ వెల్లడించారు. ఉద్యోగుల పనివేళలను నిజాయితీగానే తగ్గించినట్లు రాస్ చెప్పారు. ఐదు రోజుల పని గంటలను కుదించి నాలుగు రోజులను సర్దుబాటు చేయలేదని వివరించారు. ఈ కొత్త పాలసీని అమలు చేశాక కంపెనీ ఉత్పాదకత కొంచెం కూడా తగ్గలేదని తెలిపారు. తమ ఉద్యోగులు సంతోషంగా, ఆరోగ్యంగా ఉన్నారని, నిపుణులైన ఉద్యోగులు సంస్థలోనే కొనసాగుతున్నారని చెప్పుకొచ్చారు. ఉద్యోగుల వలసలను ఇది అడ్డుకుంటుందని వివరించారు. కాగా యూనివర్సిటీ ఆఫ్ కేంబ్రిడ్జి, ఆక్స్ ఫర్డ్, బోస్టన్ యూనివర్సిటీలకు చెందిన పరిశోధకులు సుమారు 3,300 మంది ఉద్యోగులు ఉన్న 70 కంపెనీలలో ఈ కొత్త విధానాన్ని అమలు చేస్తూ, ఫలితాలను పరిశీలిస్తున్నారు.



# దేశవ్యాప్తంగా జియో సేవలకు బ్రేక్

**న్యూఢిల్లీ, నవంబరు 29:** దేశవ్యాప్తంగా రిలయన్స్ జియో నెట్‌వర్క్‌లో సాంకేతిక సమస్యలు ఎదురయ్యాయి. కొంత మంది యూజర్లు సోమవారం నుంచే ఈ అనుభవాలు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో తమ ఇబ్బందులను సోషల్ మీడియా వేదికలపై ఇతరులతో పంచుకుంటున్నారు. కాల్స్, ఎస్ఎంఎస్‌లు చేసుకునేందుకు నెట్‌వర్క్ పనిచేయడం లేదు. అలాగే ఇంటర్నెట్ బ్రౌజింగ్‌లోనూ సమస్యలు ఉన్నట్లు యూజర్లు మొత్తుకుంటున్నారు. వోల్టే సింబల్ మంగళవారం ఉదయి నుంచి కనిపించడం లేదు. దీంతో కాల్స్ చేసుకోలేని పరిస్థితి ఉంది. సాధారణంగా కాల్స్‌కే సమస్యలు ఎదురవుతున్నప్పుడు 5జి సేవలను అందించేందుకు మీరు ఎలా ప్లాన్ చేస్తున్నారు? అంటూ ఓ యూజర్ ప్రశ్నించాడు. కొందరు యూజర్లకు ఇంటర్నెట్ బ్రౌజింగ్‌లోనూ సమస్యలు ఉన్నట్లు చెబుతున్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు జియో నెట్‌వర్క్‌లో సమస్యలు ఎదురైనట్లు తెలుస్తోంది. మొబైల్ నెట్‌వర్క్‌లో సమస్యలను ట్రాక్ చేసే డౌన్ డిటెక్టర్ పోర్టల్ చెబుతున్న దాని ప్రకారం, 37 శాతం మంది యూజర్లు తమకు సిగ్నల్ రావడం లేదంటున్నారు. 37శాతం మంది కాల్స్, ఎస్ఎంఎస్‌లు చేసుకోలేక పోతున్నట్లు, 26శాతం మంది యూజర్లు మొబైల్ ఇంటర్నెట్‌లోనూ సమస్యలు ఉన్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా ఢిల్లీ, అహ్మదాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు, కోల్‌కతా పట్టణాల నుంచి యూజర్లు ఈ సమస్యలను ఎత్తి చూపుతున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14